RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ | 21 సెప్టెంబర్ 2025 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:95

## తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు



తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలని సీఎం ఆకాంక్షించారు. తెలంగాణ సాముహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనం అని అన్నారు.

ఎంగిలిపూల నుంచి సద్దుల వరకూ తొమ్మిది రోజులు బతుకమ్మ ఆట పాటలతో అందరూ వైభవంగా ఈ పండుగను జరుపుకోవాలన్నారు.

రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని గౌరమ్మను సీఎం ప్రార్థించారు.

ప్రకృతిని ఆరాధిస్తూ.. పువ్వులను దేవతా స్వరూపంగా భావించి పూజించే ఏకైక పండుగ మన బతుకమ్మ పండుగ మాత్రమే. ప్రకృతిని, పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ ప్రపంచ సంస్కృతి, సంప్రదాయాల్లోనే అత్యంత విశిష్టమైనది.

తెలంగాణ సంస్కృతికి చిహ్నం, అస్తిత్వానికి ప్రతిరూపం మన బతుకమ్మ.

ఆటపాటలతో, ఆనందోత్సాహాల మధ్య తెలంగాణ ఆడబిడ్డలందరూ బతుకమ్మ పండుగ జరుపుకోవాలని కోరుతూ ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు.

తరతరాలుగా మహిళా సామూహిక శక్తికి, ఐక్యతకు దర్పణమైన బతుకమ్మ పండుగ.

ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ సందర్భంగా పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ఆడబిడ్డలు, పిల్లాపాపలతో ప్రత్యేక సందడి నెలకొంటుంది.

తెలంగాణ సామూహిక జీవనానికి, ఐకమత్యానికి, సంఘటిత శక్తికి ప్రతీక మన బతుకమ్మ పండుగ.

రాష్ట్ర ప్రజల జీవితాల్లో ప్రకృతిమాత బతుకమ్మ వెలుగులు నింపాలి.



భట్టి విక్రమార్క..,ఉప ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్రం.

## చిప్ నుంచి షిప్స్ వరకు అన్నీ దేశంలోనే తయారు కావాలి: ప్రధాని మోదీ



గుజరాత్?,, సెప్టెంబర్ 20భారత్?కు ప్రధాన శత్రువు ఇతర దేశాలపై ఆధారపడటమేనని ప్రధాని నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. దేశంలోని అన్ని సమస్యలకు ఒకే ఒక ఔషధం ఉందని, అదే ఆత్మనిర్భర్ భారత్ అని తెలిపారు. చిప్ నుంచి షిప్స్ వరకు అన్నీ దేశంలోనే తయారు కావాలని ఆకాంక్షించారు. లైసెన్స్ రాజ్ వంటి ఆంక్షలు విధించడం ద్వారా కాంగ్రెస్ భారతీయుల వారసత్వ ప్రతిభను అణచివేసిందని విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా వస్తువులను రవాణా చేయడానికి భారత్ విదేశీ సంస్థలకు ఏటా రూ. 6 లక్షల కోట్లు చెల్లిస్తోందని వెల్లడించారు. ఇది దాదాపు భారత దేశ రక్షణ బడ్జెట్?కు సమానమని చెప్పారు.

(సెమీ కండక్టర్) చిప్?లు లేదా నౌకలను భారత్?లోనే తయారు చేయాలని పేర్కొన్నారు. పెద్ద నౌకలను మౌలిక సదుపాయాలుగా గుర్తించడం ద్వారా భారత సముద్ర రంగాన్ని బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. ప్రపంచ సముద్ర శక్తి కేంద్రంగా భారత్ ఎదగడానికి దేశంలోని ఓడరేవులు వెన్నెముకగా నిలిచాయని కొనియాడారు. గుజరాత్ లోని భావ్ నగర్ లో పర్యటించారు. ఈ క్రమంలో రూ.34,200 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు.విదేశాలపై ఆధారపడడాన్ని భారత్ తగ్గించుకోవాలి'

"నిజంగా చెప్పాలంటే ప్రపంచంలో భారత్ కు పెద్ద శత్రువులెవరూ లేరు. దేశానికి ఏకైక శత్రువు ఇతర దేశాలపై ఆధారపడటమే. ఇతర దేశాలపై ఆధారపడడాన్ని భారత్ తగ్గించాలి. మనం ఇతరులపై ఎంత ఎక్కువగా ఆధారపడతామో, వైఫల్య రేటు అంత ఎక్కువగా ఉంటుంది. మనం ఇతరులపై ఆధారపడితే ఆత్మగౌరవం దెబ్బతింటుంది. 140 కోట్ల ప్రజల భవిష్యత్తును ఇతరులకు అప్పగించలేం. రాబోయే తరాల భవిష్యత్తును ఫణంగా పెట్టలేం. చిప్స్ నుంచి ఓడల వరకు మనం ప్రతిదీ తయారు చేయాలి. శాంతి, స్థిరత్వం, సంపద కోసం ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశం (భారత్?ను ఉద్దేశించి) స్వావలంబన పొందాలి. దేశ అన్ని సమస్యలకు ఒకే ఒక ఔషధం ఉంది. అదే ఆత్మనిర్భర భారత్" అని తెలిపారు.

కాంగ్రెస్?పై ఘాటు విమర్శలు

అలాగే కాంగ్రెస్ ఆర్థిక విధానాలను సైతం ఎండగట్టారు. హస్తం పార్టీ భారతదేశ సామర్థ్యాన్ని విస్మరించిందని అన్నారు. భారత్ కు ఎటువంటి సామర్థ్యాల కొరత లేదని, కానీ స్వాతంత్ర్యం తర్వాత కాంగ్రెస్ దేశ సామర్థ్యాన్ని తుంగలో తొక్కిందని ఆరోపించారు. "స్వాతంత్ర్యం వచ్చి 6-7 దశాబ్దాలు గడిచినా, భారత్ ఇంకా అనుకున్న విజయాలు సాధించలేదు. దీనికి రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. చాలా కాలం పాటు కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో లైసెన్స్ రాజ్ వంటి ఆంక్షలు విధించింది. దీంతో ప్రపంచ మార్కెట్ నుంచి భారత్ వేరు పడింది. భారతదేశ బలాన్ని బహిర్గతం చేయకుండా కాంగ్రెస్ నిరోధించింది. యూపీఏ హయాంలో రూ. కోట్ల విలువైన కుంభకోణాలు జరిగాయి. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు దేశ యువతకు తీవ్ర హాని కలిగించాయి" అని వ్యాఖ్యానించారు.

ప్రస్తుతం భారత్ 'విశ్వబంధు' స్ఫూర్తితో ముందుకు సాగుతోందన్నారు . రాబోయే తరాలకు స్థిరమైన, సంపన్నమైన భవిష్యత్తును నిర్ధారించడానికి భారత్ ఇతర దేశాలపై ఆధారపడడాన్ని తగ్గించాలని అభిప్రాయపడ్డారు. ఇంధన రంగంలో స్వావలంబనగా మారే మార్గంలో భారత్ అడుగుపెట్టిందన్నారు. "విదేశాల నుంచి భారీ మొత్తంలో భారత్ ముడి చమురు, గ్యాస్ ను దిగుమతి చేసుకుంటోంది. అందుకు బదులుగా ఏటా రూ.లక్షల కోట్లను ఇతర దేశాలకు చెల్లిస్తోంది. మన డబ్బు విదేశాలలో ఉద్యోగాలను సృష్టిస్తోంది. అక్కడి ప్రజల ఆదాయం పెరుగుతుంది. ఈ పరిస్థితిని మార్చడం అవసరం. అందుకే భారత్ తన ఇంధన అవసరాలకు స్వావలంబన చెందే మార్గాన్ని ప్రారంభించింది" అని పేర్కొన్నారు.

## MCRHRD లో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ





హాజరైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి శేషాద్రి, లా సెక్రటరీ పాపి రెడ్డి, జస్టిస్ పి. సామ్ కోశి, జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, ఇతర ఉన్నతాధికారులు రాష్ట్రంలో న్యాయవ్యవస్థకు సంబంధించి మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం అంశాలపై చర్చ. కొత్త జిల్లాల్లో అవసరమైన చోట కోర్టు భవనాలు, మౌలిక వసతులను కల్పించడంతో పాటు సిబ్బంది నియామకం చేపట్టాలని ప్రభుత్వానికి సూచించిన హైకోర్టు సీజే.

ఇందుకు సంబంధించి పలు ప్రతిపాదనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చిన హైకోర్టు సీజే.

ప్రాధాన్యత వారీగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు కొత్త జిల్లాలలో కోర్టులకు మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపిన ముఖ్యమంత్రి.






ప్రజాబలం

21 సెప్టెంబర్ 2025 ఆదివారం

# పితృరుణం తీర్చడం పుత్రుల కర్తవ్యం

బాద్రపద మాసములో కృష్ణ పక్షమును మహాలయ పక్షము అంటారు.ఈ పక్షమున అన్ని వర్గముల వారు తమ పెద్దలు మరణించిన తిథిని బట్టి ఆయా తిథులలో తర్పణ శ్రాద్ధకర్మలు చేయుదురు. ఉత్తరాయణము దేవతల కాలము గనుక ఉత్తమ కాలమని, దక్షిణాయణము పితృకాలము, కనుక అశుభ కాలమని మన పూర్వుల విశ్వాసము. ఈ మహాలయ పక్షములో ప్రతి దినమును గాని, ఒకనాడు గాని శ్రాద్ధము చేయవలెను. అట్లు చేసినవారి పితరులు సంవత్సరము వరకును సంతృప్తులగుదురని స్కాంద పురాణము నాగర ఖండమున ఉంది. సూర్యుడు కన్యారాశిలో ప్రవేశించగానే పితరులు తమ పుత్ర, పౌత్రుల దగ్గరకు వస్తారని చెప్ప బడింది. మహాలయ అమావాస్య నాడు వారు తమ సంతతి ద్వారం దగ్గరే నిలబడతారు. ఆ రోజు వారికి శ్రాద్ధ కర్మ నిర్వర్తించక పోతే దీవెనకు బదులుగా శపించి వెళ్ళి పోతారు అని పెద్దలు అంటారు. మహాలయ పక్షం/శుద్ధ పూర్ణిమ పితృ పక్షంలో వరుసగా పదిహేను రోజులు పితృ దేవతలు పూజలకు ఉద్దేశించినవి. పితృ దోషం అంటే ఒక శాపం. గత జన్మలో ఎవరైనా వృద్ధులకు కాని, తల్లి తండ్రులకు కాని కష్టం కలిగించి ఉంటే లేదా వ్యక్తికి తీవ్రమైన అనారోగ్య సమస్యలు కష్టాలు కలుగుతూ ఉంటే దానికి కారణం ఆ వ్యక్తి యొక్క తల్లి దండ్రులు లేదా పూర్వీకుల చేత చేయబడిన దోషాలు కారణ మవుతాయి. పూర్వీకులు చేసిన కొన్ని దోషాల వలన వారి తర్వాతి తరం వారు కష్టాల పాలవడం పితృ దోషాలకు గురికావడం జరుగుతుంది. జాతక చక్రంలో ఇటువంటి దోషాలను గుర్తించ వచ్చు. పితృదోషాల వలన అనేక రకాలైన సమస్యలు కలుగు తాయి. ఉదాహరణకు ముఖ్యమైన పనులు పూర్తి కాక ముందే ఆటంకాలు, వైఫల్యాలు ఎదురు కోవడం, గౌరవ ప్రతిష్ఠలకు భంగం కలగడం. కుటుంబంలో స్త్రీకి చిన్న వయసులో వైధవ్యం ప్రాప్తించడం, కుటుంబం లోని వ్యక్తికి మానసిక స్థితి సమతుల్యత లేకుండా ఉండడం, ముఖ్యంగా సంతానా భాగ్యం లేక పోవడం, పుట్టిన సంతానం జీవించక పోవడం, సంతానం వలన తీవ్ర సమస్యలు వంటివి. ప్రతి మనిషీ తన జీవితంలో పితృఋణం తీర్చాలి. దీనివలన పితరులు తృప్తి చెందుతారు. వారికి ముక్తి లభిస్తుంది. తమ సంతానం పితృ ఋణం తీర్చక పోతే వారికి ముక్తి లభించదు. మహాలయ పక్షం రోజుల్లో వారసులు వదిలే తర్పణాలు పితృ దేవతలకు ఆకలి దప్పులు తీరుస్తాయి. సంతృప్తి చెందిన పితృ దేవతలు ఆశీర్వాదం వంశీకుల ఉన్నతికి కారక మవుతుంది. ఈ పక్షం రోజుల్లో ఇతర శుభ కార్యాలేవి ఆరంభం చేయ కూడదు. మహాలయ అమావాస్య రోజున తర్పణ కార్యక్రమం చేశాక దేవతా పూజలకు శ్రీకారం చుట్టాలి. ఈ పక్షం రోజుల్లో శ్రాద్ధ కర్మ నిర్వర్తించటం చేత పితరులకు తృప్తి కలుగుతుంది. భాద్రపద బహుళ పాడ్యమి నుండి అమావాస్య వరకు ఊర్ధ్వరశ్మి నుండి పితృప్రాణం భూమిపై వ్యాపించి ఉంటుంది. పితరులను ఉద్దేశించి, వారి ఆత్మను తృప్తి పరచటానికి శ్రద్ధతో అర్పించేదే శ్రాద్ధం. ఆత్మ శరీరాన్ని వదిలి వెళ్ళాక దాని సూక్ష్మాతి సూక్ష్మ అంశం అటూ ఇటూ తిరుగుతూ ఉంటుంది. వారి వారి కర్మాను సార ఫలం లభిస్తుంది. పితృ ఋణం నుండి ముక్తి పొందటం చాలా కష్టం. తల్లి దండ్రులు సంతానం కోసం ఎంత తపిస్తారో వెల కట్టడం సాధ్యం కాదు. పితృ గణాల శ్రాద్ధ కర్మ గౌరవ ప్రదంగా చేయటం సంతానం తప్పని సరి విధి. శ్రాద్ధ కాలం ప్రారంభమైందని తెలియగానే పితృదేవతలు తమ తమ వారిని స్మరించుకుంటూ మనోమయ రూపంలో శ్రాద్ధ స్థలం చేరుకుంటారు. నిజానికి, ప్రతి మాసంలోను అమావాస్య, పితరుల పుణ్య తిథిగా భావించ బడినా, మహాలయ అమావాస్యకు విశేష ప్రాముఖ్యత ఉంటుంది. ఆ రోజు సమస్త పితృ దేవతా విసర్జనం జరుగుతుంది. తమ పితరుల పుణ్య తిథి వివరాలు తెలియని వారు, పితృ పక్షంలో ఆ తిథి నాడు కారణ వశాన శ్రాద్ధం పెట్టలేని వారు మహాలయ అమావాస్య నాడు శ్రాద్ధం, దానం, తర్పణం చేస్తారు. ఎవరూ శ్రాద్ధ విముఖులు కాకూడదు. శ్రాద్ధ మహిమను శాస్త్రాలు విస్తృతంగా పేర్కొన్నాయి. శ్రాద్ధం చేయటం వల్ల సంతానం ప్రాప్తిస్తుందని స్కాంద పురాణంలో చెప్ప బడింది. ఆదర పూర్వకంగా శ్రాద్ధ కర్మతో సంతోష పెడితే వారు తమ సంతత వారి ఆయువు, విద్య, ధనం, సంతానం, సమస్తం కలిగి ఉండేట్టు ఆశీర్వదిస్తారు. శ్రాద్ధ కర్మలో నువ్వులు, గూడ మిశ్రిత అన్నం సమర్పించిన దానం అక్షయం అవుతుంది. అన్ని దానాల లోను అన్న దానం ప్రధానమైనది. అన్న దానం ఎప్పుడు చేసినా మంచి ఫలితాన్నే ఇస్తుంది. కాని ఈ మహాలయ పక్షంలో చేసే అన్నదానం వలన అనంత కోటి యజ్ఞ ఫలితం ప్రాప్తిస్తుంది. ఏ రోజు శ్రాద్ధ కర్మ చేస్తే ఎటువంటి ఫలితం లభిస్తుందని వివిధ పురాణాల ఆధారంగా తెలుస్తుంది. ప్రతి సంవత్సరం చేసే శ్రాద్ధం కన్నా అతి ముఖ్యమైన శ్రాద్ధాలు ఈ మహాలయ పక్షం పదిహేను రోజులు చేయలేని వారు ఒక్క మహాలయమైన చేసి తీరాలి. ఆర్థిక ఆభావం వలన విద్యుక్తంగా శ్రాద్ధ కర్మలు చేయలేక పోతే, పితృ పక్షంలో కేవలం శాకంతో శ్రాద్ధం చేయవచ్చు. అది కూడా వీలు కాక పోతే గోవుకు గ్రాసం పెట్టవచ్చు, అదీ చేయలేని వారు ఒక నిర్జన ప్రదేశంలో నిల్చొని అపరాన్న సమయంలో రెండు చేతులు ఆకాశం వైపు పైకి ఎత్తి, పితృ దేవతలకు నమస్కరించ వచ్చు. శ్రాద్ధ కర్మ చేత పితృ దేవతలకు సంతృప్తి కలిగించిన వ్యక్తికి భౌతికంగా సుఖ సంతోషాలు, పరలోకంలో ఉత్తమ గతులు లభిస్తాయని శాస్త్రాల ద్వారా తెలుస్తోంది.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడా లో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## మహిళా ' శక్తి' కి ఎన్ని కోట్లయినా ఖర్చు చేస్తాం
## మహిళలు వడ్డీ వ్యాపారుల దగ్గరకు వెళ్లాల్సిన అవసరం లేదు
## గత పది సంవత్సరాలు మహిళా సంఘాలను పట్టించుకున్న నాథుడు లేదు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొని అత్యంత శక్తివంతులుగా ఇదిగేందుకు ఎన్ని కోట్లయినా ఖర్చు చేసేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. హైదరాబాదు నగరానికి సంబంధించి 63 లక్షల మంది సభ్యులు ఉంటే జిహెచ్ఎంసి పరిధిలో 30 సర్కిల్లో 50,764 సంఘాల్లో 5,09,957 మంది సభ్యులు ఉన్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ సంఖ్యను రాబోయే రోజుల్లో గణనీయంగా పెంచుతాం అన్నారు.

మెప్మా ద్వారా ఈరోజు 41.51 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు మొత్తం చెక్కు రూపంలో అందజేస్తున్నాం, జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో 8,130 మంది మహిళలు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందుతున్నారని డిప్యూటీ సీఎం వివరించారు.

హైదరాబాద్ పట్టణంలో పేద మధ్యతరగతి వర్గానికి చెందిన అనేక కుటుంబాలు భర్తతోపాటు భార్య ఏదో ఒక చిరు వ్యాపారం చేస్తూ కుటుంబానికి అండగా నిలబడుతున్నారని తెలిపారు. మీరు పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారుల దగ్గర పది రూపాయల వడ్డీకి పెట్టుబడులు తెచ్చుకుంటున్నారు వీరు చేసిన వ్యాపారం వడ్డీలు కట్టడానికే సరిపోతుంది అన్నారు. ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ లక్ష్యంగా పెట్టుకొని ముందుకు పోతుందని తెలిపారు. అందులో భాగంగా ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించాలని నిర్ణయిస్తే ప్రతిపక్షాలు, కొద్దిమంది వ్యక్తులు ఇది సాధ్యమేనా అంటూ అవహేళన చేశారని గుర్తు చేశారు. వారందరి అంచనాలు తలకిందులు చేస్తూ మొదటి సంవత్సరమే 21,632 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించాం రికార్డు సృష్టించాం, ఇది మా సంకల్పబలం అన్నారు. రాబోయే రోజుల్లో మహిళా సంఘాల సభ్యులు పెట్టుబడుల కోసం ఏ వడ్డీ వ్యాపారి దగ్గరకు వెళ్లాల్సిన పనిలేదు మీ శ్రమ వృధా కాదు, డ్వాక్రా సంఘాల్లో ఎంతమంది సభ్యులుగా చేరాలనుకుంటే వారందరినీ చేర్చుకుంటాం అన్నారు.

హైదరాబాద్ మహానగరం తోపాటు రాష్ట్రవ్యాప్తంగా గత పది సంవత్సరాలు వడ్డీ లేని రుణాల అంశాన్ని, మహిళా సాధికారతను గాలికి వదిలేశారు అని అన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి ప్రారంభించిందని వివరించారు.

మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో హైదరాబాదులో ఖరీదైన శిల్పారామం మహిళలు వ్యాపారం చేసుకునేందుకు వీలుగా వద్ద వంద దుకాణాలను ప్రజా ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు.

మహిళా సంఘాల ద్వారా బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీకి లీజుకు ఇప్పిస్తుంది, ఇప్పటికే 150 బస్సులు లీజుకు ఇప్పించాం మరో 450 బస్సులు త్వరలోనే లీజుకు కు ఇప్పించే కార్యక్రమం జరుగుతుందన్నారు.

మహిళలను మహాలక్ష్మిలుగా చూడాలన్నదే ప్రభుత్వం ఆలోచన అందుకే వారు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించేందుకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించామని డిప్యూటీ సీఎం తెలిపారు.

పిల్లలను బడికి పంపడం వైద్యం కోసం ఆసుపత్రికి, గుడికి ఇలా ఏ అవసరం కోసం అయినా మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చు అన్నారు.

ఇది ఉచితంగా జరిగే కార్యక్రమం కాదు ఇప్పటివరకు 222.50 కోట్ల ఉచిత ప్రయాణాలు మహిళలు చేశారు వారి పక్షాన అందుకు సంబంధించిన 7,422 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని వివరించారు.

ఉచిత బస్సు ప్రయాణాలతో మహిళలకు ఈ రాష్ట్రంలో 7,000 కోట్ల రూపాయలు ఇప్పటివరకు ఆదా అయ్యాయి అన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఏ కార్పొరేట్ ఆసుపత్రిలోనైనా పది లక్షల వరకు ఉచిత వైద్యం చేయించుకునే సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది అన్నారు.

బహిరంగ మార్కెట్లో కిలో 50 రూపాయలు పలుకుతున్న సన్నబియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా అందజేస్తుందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 96 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ జరుగుతుందన్నారు.

కొత్త రేషన్ కార్డుల కోసం, రేషన్ కార్డుల్లో పేర్ల మార్పు కోసం పది సంవత్సరాలుగా తిరిగి తిరిగి అలసిపోయారు ప్రజా ప్రభుత్వం రాగానే కొత్త కార్డులు మంజూరు చేయడంతో పాటు పేర్ల మార్పులు చేర్పులు చేపట్టింది అన్నారు.

పేద మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం. పేదల పక్షాన రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు నెల నెలా కరెంటు బిల్లులు చెల్లిస్తుందని తెలిపారు.

# అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆలోచన తీరు మోదీకి తప్పు ఎవరికీ అర్థం కాదు



శనివారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆలోచన తీరు ఆయన ప్రియ మిత్రుడు ప్రధాని మోదీకి తప్ప ఎవరికీ అర్థం కాదు.

హెచ్-1బీ వీసాపై ఏటా లక్ష డాలర్ల రుసుం విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై కేంద్రం ఎందుకు మౌనం పాటిస్తోంది...? దీని వెనుకున్న మరమ్మేంటి..?

హెచ్-1బీ వీసాలు పొందే దేశాల్లో మనదే మొదటి స్థానం. ఆ ప్రభావం మనపైనే ఎక్కువగా ఉంటుంది. అయినా... ముందస్తుగా అమెరికాతో సంప్రదింపులు జరిపి సమస్యను పరిష్కరించడంలో కేంద్రం విఫలమయ్యింది.

కనీసం ప్రస్తుతం ఉన్న అమెరికాలో ఉన్న హెచ్-1బీ వీసాదారులకు మినహాయింపులను సాధించడంలోనూ కేంద్రం విఫలమయ్యింది.

భారత్ కు నష్టం చేకూర్చేలా ట్రంప్ ఇప్పటికే 50 శాతం టారిఫ్ విధించారు. ఇప్పుడేమో హెచ్ %-% 1బీ వీసా ఫీజును పెంచారు. అయినా... ప్రధాని మోదీ ఎందుకు స్పందించడం లేదు..?

ప్రధాని, విదేశాంగ మంత్రి ఈ సమస్యను నేరుగా అమెరికాతో చర్చించాలి. ఇప్పటికే ఉన్న %ఎ-1బీ% వీసాదారులకు తాత్కాలిక మినహాయింపు కల్పించడంపై దృష్టి సారించాలి.

భారతీయ ఐటీ నిపుణులకు ప్రత్యేక ఖఏర్పాట్లు చేయాలి. రెమిటెన్స్ పై ఆధారపడే కుటుంబాలు, సంస్థల పట్ల సానుకూల నిర్ణయం తీసుకోవాలి.

ట్రంప్ నిర్ణయం వల్ల అధికంగా ప్రభావం పడే రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి లేఖ రాస్తాం.రాష్ట్రాల హక్కులను హరించడంలో బిజీగా ఉన్న కేంద్రానికి... ఈ విషయంలో మన భారతీయుల గురించి ఆలోచించే తీరిక లేదు.

సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపకుండా... ఇది మన మంచికే అంటూ ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరం.

రాజ్యాంగం ప్రకారం భారతదేశం అంటే రాష్ట్రాల సమూహం. కానీ... కేంద్రానికి మాత్రం బీజేపీ అధికారంలో ఉన్న వాటినే రాష్ట్రాలుగా పరిగణిస్తుంది. ఏ విషయంలోనూ తెలంగాణను రాష్ట్రంగా పరిగణించడం లేదు. ఇది సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం.



# ఐటి స్థాయికి తెలుగు సినిమా..

హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ ఫిలిం హబ్ చేస్తామని ప్రభుత్వం ప్రకటనలి స్తోంది. లక్ష్యం మంచిదే ఆశించదగిందే కానీ కేవలం సినిమాలకు సినిమా వాళ్లకు అవార్డులు ఇవ్వడం, షూటింగులకు అనుమతులు, టికెట్ రేట్స్ పెంచుకోవడానికి ఫిలిం షోల సంఖ్య పెంచుకోవడానికి అనుమతులు ఇవ్వడం ద్వారా మాత్రమే ఫిలిం హబ్ ఏర్పడదు. సినిమాల అనుమతుల కోసం ప్రభుత్వం పక్షాన ఒక వెబ్ సైట్ ఏర్పాటు చేయడంతో హబ్ దానంతట అదే ఏర్పడదు. అసలు సినిమా హబ్ అంటే ఏమిటి, మౌలికంగా దానికి కావలసిన వసతులు సౌకర్యాలు నిర్మాణాలు ఇవన్నీ అనేకం ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వానికి నిజంగానే హైదరాబాద్‌ని ఫిలిం హబ్‌గా చేసే ఆసక్తి వుంటే, దీక్షతో చేయగలిగితే నగరం సాంస్కృతికంగానూ, వ్యాపార పరంగానూ గొప్పగా ఎదుగుతుంది. ఫలితంగా కేవలం సినిమా రంగం ఎదగడమే కాదు ఉపాధి, పర్యాటక, హాస్పిటాలిటీ రంగాలు విపరీతంగా ఎదిగే అవకాశం ఉంది. ఫిలిం హబ్ భౌతిక లేదా ఆర్థిక క్లస్టర్‌గా, ఫిల్మ్ ప్రొడక్షన్, సంబంధిత కార్యకలాపాలకు కేంద్రంగా ఎమర్జ్ అయి హైదరాబాద్ మంచి సినీరంగ వేదికగా మారే అవకాశం ఉంది. తెలంగాణా ఫిలిం సెంటర్‌గా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రూపుదిద్దుకుంటుంది. నిజానికి సమాజంలో సినిమా ఇవ్వాళ కేవలం వినోదం మాత్రమే కాదు. ఒక సాంస్కృతిక ప్రకటన, ఒక పరిశ్రమ, ఒక ఉపాధి మార్గం కూడా. కళాకారులకే కాదు, సాంకేతిక నిపుణులకు సినీ కార్మికులకు గొప్ప గొప్ప అవకాశాల్ని అందించే వేదిక. అలాంటి ప్రభావవంతమైన సినిమా రంగాన్ని సంపూర్ణంగా సమగ్రంగా ఒకచోట కేంద్రీ కరించి అభివృద్ధి చేస్తే ఏర్పడేదే 'సినిమా హబ్' లేదా సినిమా కేంద్రం. అట్ల అని 'సినిమా హబ్' అనేది మామూలు అంశం కాదు అది సినిమాకు సంబధించిన సంపూర్ణ ఇంద్ర ధనస్సు. సినిమా నిర్మాణం, ప్రదర్శన, శిక్షణ, పరిశోధన, వ్యాపార వ్యవహారాలు అన్నీ కలిసి ఒకే చోట ఉండే ఒక సమగ్రమైన కేంద్రం. అది కేవలం సినిమాలు చూసే స్థలం టాకీస్ లాంటిది కాదు, సినిమా తీయడం, నిర్మాణం నేర్చుకోవడం, నిలుపుకోవడం, పంచు కోవడం, మార్కెట్ చేయడం వంటి అన్ని కార్యక్రమాలు జరిగే వేదిక. అన్నీ సమగ్రంగా జరగాల్సిన కేంద్రం. వాస్తవంగా సినిమా హబ్‌ని సినిమా రంగానికి ఒక నాడీ కేంద్రంగా భావించాలి.

అలా సినిమా నాడీ కేంద్రంగా వుండే హబ్‌లో ఉండాల్సిన భౌతిక వసతుల గురించి పరిశీలిస్తే ఆధునిక సాంకేతికతతో కూడిన సినిమా ప్రదర్శనశాలలు (మినీ థియేటర్లు, మల్టీప్లెక్స్‌లు) షూటింగ్ ఫ్లోర్లు, స్టూడియోలు, గ్రీన్ స్క్రీన్లు, ఎడిటింగ్ రూములు, డబ్బింగ్ స్టూడియోలు,%ఎఫ్‌ఐ/గూఅఇఎఫ్‌అశీఅ% ల్యాబ్‌లు కావాలి. అంతేకాకుండా ఆధునిక కెమెరాలు, లైటింగ్, షూటింగ్ సామగ్రి, ఎడిటింగ్, సౌండ్ మిక్సింగ్, కలర్ గ్రేడింగ్ సాఫ్ట్‌వేర్, డిజిటల్ స్టోరేజ్ సదుపాయాలు, వాస్తవిక అనుభవాల కోసం విఆర్/ ఎఆర్ ల్యాబ్‌లు ఇవన్నీ కావాలి. వీటన్నింటినీ ఏర్పాటు చేయడానికి కనీసం పబ్లిక్ ప్రైవేట్ పార్టిసిపేషన్ లోనయినా సాంకేతిక వసతులు ఏర్పాటు కావాలి. ఫలితంగా ప్రపంచ సినిమా సాంకేతిక అవసరాల కోసం హైదరాబాద్ వైపు చూస్తుంది. ఇట్లా భౌతిక వసతులతో పాటు మానవ వనరులు కూడా రూపొందాలి. అంటే శిక్షణ కేంద్రాలు, వర్క్ షాపులు కావాలి. నిజానికి సృజన మానవ అంతరంగంలోంచి ఉప్పెనలా ఎగిసి వస్తుంది. దానికి ప్రత్యేకించి శిక్షణ ఉండదు. అవసరం లేదు కానీ సినిమా సృజన నిర్మాణానికి, నిర్మాణ రీతులకు శిక్షణ ఖచ్చితంగా అవసరం. ఉప్పొంగే కవితా భావనకు శిక్షణ అవసరం లేదు. ఉండదు కూడా, కానీ కవితా రూప నిర్మాణానికి అధ్యయనం, శిక్షణ ఖచ్చితంగా అవసరమ వుతాయి. అట్లే సినిమా లాంటి ఆధునిక కళ సాంకేతికత తోడుగా ఆవిష్కృతమైన సందర్భంలో శిక్షణ అవసరం వుంది. 1950ల్లోనే నెహ్రూ ఆధ్వర్యంలో పూనాలో ఏర్పాటయినట్టుగా ఫిల్మ్ ఇన్స్టిట్యూట్, ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్, బాలల కోసం చిల్డ్రన్ ఫిల్మ్ సొసైటీ, ఫిల్మ్ ఆర్కైవ్స్, అంత ర్జాతీయ చలన చిత్రోత్సవాల నిర్వహణలకు హైదరాబాద్ ఫిలిం హబ్ వేదిక కావాల్సి ఉంటుంది. అట్లా ఫిలిం హబ్ రూపొందే క్రమంలో హైదరాబాద్ ఫిలిమ్ ఇన్‌స్టిట్యూట్ ప్రధాన భూమికని పోషిస్తుంది. ఇంకా ఫిలిం హబ్‌లో భాగంగా సినిమా ఆర్కైవ్ కావాల్సి వుంటుంది. ఇక ప్రభుత్వ ఫిలిం పాలసీని ప్రకటించాలి. ఇన్సెంటివ్స్ విషయానికి వస్తే ట్యాక్స్ క్రెడిట్స్, సబ్సిడీలు, ఇండీ ఫిల్మ్ మేకర్లకు గ్రాంట్స్, ఫిల్మింగ్ కోసం స్ట్రీమ్‌లైన్డ్ సింగిల్-విండో పర్మిషన్‌ల వంటి స్కీమ్‌లను డెవలప్ చేయాలి. ఇంకా ఫిలిం ప్రమోషన్, సస్టైనబిలిటీ కోసం అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్స్ హోస్ట్ చేయాల్సి ఉంటుంది. బ్రాండింగ్, ట్రిప్‌ల ద్వారా గ్లోబల్‌గా మార్కెట్‌ని ప్రమోట్ చేయాలి. ఎకో-ఫ్రెండ్లీ గైడ్‌లైన్‌లను అడాప్ట్ చేయాలి, ఫిల్మ్ టూరిజం పాలసీలను ఇంటిగ్రేట్ చేయాలి. ఇట్లా ఫిలిం హబ్ ఏర్పాటు చేయాలంటే కేవలం గొప్ప గొప్ప ప్రకటనలు కాదు సినిమా పరిజ్ఞానం వున్న వారితో ఒక కమిటీ వేసి హబ్‌కు సంబంధించిన కృషి మొదలు పెట్టాలి. సినిమా హబ్ అనేది ఐటీ పార్క్ లాంటిదే. కానీ దానికి కావాల్సింది సదుపాయాలు, సాంకేతికత, నైపుణ్యం, ఆర్థిక వనరులు, సృజనాత్మక వాతావరణం. ఇలాంటి హబ్‌లు ఏర్పడితే, సినిమా రంగం మరింత సమగ్రంగా, ఆధునికంగా, అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందు తుంది. ప్రభుత్వ నిబద్ధత మీదనే ఫిలిం హబ్ ఆలోచన ఆచరణాత్మకం అవుతుంది. ఊక దంపుడు మాటలతో ఏ పనులూ జరగవు ఫిలిం హబ్‌తో సహా.

## జగన్ చుట్టూ చక్రబంధం

విజయవాడ, సెప్టెంబర్ 20, వైసీపీ చీఫ్ వైఎస్ జగన్ చుట్టూ చక్రబంధం బిగుసుకుంటుందా? అంటే అవుననే అంటున్నారు. అనేక విషయాలు జగన్ కు రానున్న కాలంలో కష్టాలు తప్పేట్లు లేదని సంకేతాలు కనిపిస్తున్నాయి. జగన్ పై కేంద్ర ప్రభుత్వం వైఖరి మారినట్లు కనపడుతుందంటున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి కొంత కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు వేగంగా అడుగులు వేయడం చూస్తుంటే జగన్ కు కష్టాలు చుట్టుముడుతున్నట్లే కనిపిస్తుంది. ఎందుకంటే గత వారం రోజుల నుంచి జరుగుతున్న ఘటనలు ఇందుకు కారణమని వైసీపీలోని చాలా మంది నేతలు భావిస్తున్నారు. జగన్ చుట్టూ చక్రబంధం వేస్తున్నట్లే కనిపిస్తుంని పార్టీకి చెందిన సీనియర్ నేత ఒకరు చేసిన వ్యాఖ్యలను బట్టి అర్థమవుతుంది. చంద్రబాబు నాయుడు పక్కా పొలిటికల్ లీడర్. తాను జగన్ పై ఏదో కేసులు పెట్టి జైలుకు పంపితే అది సానుభూతిగా మారి జగన్ కు వరంగా మారుతుంది. రాజకీయంగా నష్టం జరిగేది టీడీపీకే. అందుకే ఈసారి ఆ బాధ్యతను కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలపైన పెట్టినట్లు కనిపిస్తుంది. దానివల్ల సానుభూతి గ్రాఫ్ చాలా వరకూ తగ్గించే వీలుందన్నది చంద్రబాబు అంచనా. గతంలో తనను 52 రోజుల పాటు జైలులో వేయడంతోనే ఈసారి టీడీపీకి అంత గా ప్రజలు పట్టం కట్టారు. అదే పద్ధతిలో తాను వెళితే.. అదే సానుభూతి జగన్ కు చేరుతుందని అంచనా వేసిన పెద్దాయన ఇప్పటి వరకూ ఎలాంటి కేసుల విషయంలో దూకుడు ప్రదర్శించలేదు. తన పార్టీ నేతలు, కార్యకర్తలు ఈవిషయంలో అసంతృప్తిగా ఉన్నప్పటికీ చంద్రబాబు దూరాలోచనతో దానిని పట్టించుకోనట్లు వదిలేస్తున్నారు. ఇక తాజాగా వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తిరిగి దర్యాప్తు చేయడానికి తాము సిద్ధమని సీబీఐ సుప్రీంకోర్టుకు చెప్పడాన్ని కూడా కొందరు ఉదహరిస్తున్నారు. 2019లో వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగితే అందులో ఎవరి ప్రమేయం ఉందన్నది ఇంత వరకూ తేలలేదు. సీబీఐ ఒక దశలో తాము దర్యాప్తు పూర్తి చేశామని చెప్పేసింది. కానీ చివరకు సీబీఐ తాము విచారణ చేపట్టడానికి సిద్ధమని చెప్పడం బట్టి చూస్తుంటే జగన్ కు కొన్ని చిక్కులు తప్పేలా లేవని అంటున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు నిర్వహించడాన్ని బట్టి చూస్తే కేంద్ర దర్యాప్తు సంస్థలే జగన్ చుట్టు ఉచ్చు బిగుస్తున్నట్లు తెలిసింది. ఇన్నాళ్లూ హస్తినతో మంచి సంబంధ బాంధవ్యాలు మెయిన్ టెయిన్ చేసిన జగన్ కు ఈసారి మాత్రం ఆసరా దొరికే అవకాశం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. మరి ఈ చక్రబంధం నుంచి జగన్ ఎలా తప్పించుకుంటారో చూడాలి.

## బ్లాక్ ను వైట్ గా మనీ లిక్కర్ కేసులో విస్తుపోయే నిజాలు

విజయవాడ, సెప్టెంబర్ 20, ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. స్కామ్‌లో బ్లాక్ మనీని వైట్‌గా మార్చడం, విదేశాలకు తరలించారనే ఆరోపణలు ఉన్నాయి. అక్కడి నుంచి వివిధ సూట్‌కేసు కంపెనీల్లో పెట్టుబడులు పెట్టారనే అనుమానాలు ఉన్నాయి. వాటిని నిగ్గుతేల్చే పనిలో పడింది ఈడీ.

అందుకే ఈ ఉదయం నుంచి దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. ఈ స్కామ్‌లో ప్రమేయం ఉందని ఆరోపణలు ఎదుర్కొంటున్న మనీలాండరింగ్ మధ్యవర్తులపై ఫోకస్ పెట్టింది. అందుకే గురువారం ఉదయం నుంచి హైదరాబాద్, ఢిల్లీ, తమిళనాడు, కర్ణాటకతో సహా దేశవ్యాప్తంగా ఉన్న అనుమానితుల ఇళ్లు ఆఫీసులపై సోదాలు నిర్వహించింది. ఐదైదే పైగా ప్రాంతాల్లో ఏక కాలంలో ఈ సోదాలు కొనసాగుతున్నాయి. ఒక్క హైదరాబాద్‌లోనే దాదాపు 8 ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది. ముందు ఈ స్కామ్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఆ సిట్ చేసిన దర్యాప్తు, నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ జోక్యం చేసుకుంది. ఇందులో మనీలాండరింగ్ ఆరోపణలు ఉండి, భారీగా నిధులు దారి మళ్లించారనే అనుమానాలు వ్యక్తం చేయడంలో కేసును టేకప్ చేసింది. బినామీ సంస్థలు, షెల్ కంపెనీలు హవాలా ప్రక్రియ ద్వారా దాదాపు ?3,500 కోట్లు మళ్లించారనే ఆరోపణలు ఉన్నాయి. అందుకే ఇందులో కీలక పాత్ర ఉన్న వారిపై ఈడీ దృష్టి పెట్టింది. వారే లక్ష్యంగా సోదాలు చేస్తోంది. ఈ స్కామ్‌తో సంబంధం ఉన్న డిస్టిలరీల నుంచి కూడా ఇప్పటికే ఇక వాంగ్మూలాలు తీసుకుంది. జైలులో ఉన్న ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి వాంగ్మూలం కూడా రికార్డు చేసింది. వాటి ఆధారంగానే ప్రస్తుతం ఈ సోదాలు జరుగుతున్నట్టు సమాచారం. 2019-2024 మధ్య ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి సరఫరా ఆర్డర్‌లను పొందడానికి 16 మద్యం కంపెనీలు 1,677 కోట్ల రూపాయల లంచం ఇచ్చాయని ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ కేసు నమోదు చేసింది. దీనికి బదులుగా ఆయా కంపెనీలు 10,835 కోట్ల విలువైన కాంట్రాక్టులు పొందినట్టు పేర్కొంది.

జగన్ ప్రభుత్వ హయాంలో ఒఖాఅఱ 23 వేల కోట్ల రూపాయల విలువైన సరఫరా ఆర్డర్‌లను జారీ చేసిందని, వాటిలో 90% కంటే ఎక్కువ 111 రిజిస్టర్డ్ మద్యం కంపెనీలలో కేవలం 40 కంపెనీలకు మాత్రమే వెళ్ళాయని ూఎ తెలిపింది.3,500 కోట్లకుపైగా లంచాలు బినామీ సంస్థలు, షెల్ కంపెనీలు, హవాలా ఆపరేటర్ల ద్వారా మళ్లించినట్టు అనుమానిస్తోంది. సిట్ దర్యాప్తులో వెలుగు చూసిన అంశాల ఆధారంగానే ఇక మనీలాండరింగ్ నిరోధక చట్టాన్ని ప్రయోగించింది. నిందితులకు, ఆయా సంస్థలు సమన్లు ??జారీ చేసింది. ఇప్పుడు సోదాలు చేస్తోంది.

### నాలుగు మంచి మాటలే... లెక్క

విశాఖపట్టణం, సెప్టెంబర్ 20, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతం కంటే భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే చంద్రబాబుకు తెలిసి వచ్చింది. జాతీయ స్థాయిలో బీజేపీ బలంగా ఉందని భావించిన చంద్రబాబు ఆ పార్టీకి దూరమయ్యే ఆలోచనలు ఇకపై చేయకపోవచ్చు. ఇప్పటికే కూటమిలో నాలుగో సారి ఉండటంతో ఈసారి మాత్రం బీజేపీ నాయకత్వం పై చాల ఎక్కువ ప్రేమను ఒలకబోస్తున్నారేమిటో అన్నది తెలుగుదేశం పార్టీ నేతల నుంచి వినిపిస్తున్న టాక్. ఎందుకంటే.. చంద్రబాబు నాయుడు గతంలో ఎన్నడూ ఇలా ప్రశంసలు కానీ, పొగడ్తలు కానీ చేయలేదు. కాకపోగా.. తనకంటే దేశంలో సీనియర్ రాజకీయ నేత ఎవరున్నారంటూ ప్రశ్నించిన సందర్భాలు.. సమావేశాల్లో అన్న వ్యాఖ్యలు ఇప్పుడు అన్నలు వినపడటం లేదు. గతంలో అనేక సార్లు బీజేపీతో పొత్తు పెట్టుకోవడం, ఆ తర్వాత విడిపోవడం వెంటవెంటనే జరిగేది. కానీ ఈసారి అలా కాదు.. వీలుంటే మోదీ మీద నాలుగు మంచి మాటలు.. పార్టీపై కాసిని ప్రశంసలు కురిపిస్తున్నారు. దానికి ప్రధాన కారణం బీజేపీతో పెట్టుకుంటే తాము 2019 ఎన్నికలలో ఏమయ్యామో అర్థమయిందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. ఒకప్పుడు చంద్రబాబు నాయుడు ఢిల్లీలో చక్రం తిప్పేవారు. నాడు వాజ్ పేయి హయాం నుంచి మొదలు పెడితే చాలా సార్లు ఆయన మాట హస్తినలో వేదంగా మారింది. కానీ ఈసారి కేంద్ర ప్రభుత్వానికి తెలుగుదేశం పార్టీ మద్దతు అవసరమయినా సరే కనీసం హస్తిన లో వేలు పెట్టేందుకు ఆయన ప్రయత్నం చేయడం లేదు. వీలుంటే తమ రాష్ట్రానికి కాసింత సాయం చేయమని అడుగుతున్నారే కానీ, ఎలాంటి బెదిరింపులు.. హెచ్చరికలు ఇప్పుడు చంద్రబాబులో కనిపించడం లేదు. . ఎందుకంటే తాను బీజేపీని వదులుకుంటే వెంటనే జగన్ కు ఆ పార్టీ మరింత దగ్గరవుతుంది. దానివల్ల రాజకీయంగా తాము నష్టపోతామని చంద్రబాబు భావించడం వల్లనేనన్నది రాజకీయ విశ్లేషకులు చెబుతున్న మాటలు. అందుకే మోదీ వద్ద బెదిరింపులు.. హెచ్చరికలు పనిచేయవని, కేవలం బతిమాలి.. మెచ్చుకోలు మాటలు చెప్పి రాష్ట్రానికి అవసరమైన మూటలు తెచ్చుకోవడమే మంచిదని చంద్రబాబు నాయుడుకు నాలుగో సారి కాని అర్థం కాలేదని పార్టీకి చెందిన సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారు.

## విద్యుత్తు శాఖలో ట్రాన్స్‌ఫార్మర్‌లకు రెక్కలు

కాకినాడ, సెప్టెంబర్ 20, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇటీవల కాలంలో విద్యుత్తు శాఖలో ట్రాన్స్‌ఫార్మర్లకు రెక్కలొస్తున్నాయి.. అల్లవరం మండలం టిడ్కో భవన సముదాయంలో ఏకంగా 7 ట్రాన్స్‌ఫార్మర్లు మాయం అయ్యి విచారణ జరుగుతున్న సమయంలోనే మరికొన్ని చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు మిస్ అవ్వడం సంచలనంగా మారింది.అంబేద్కర్ కోనసీమ జిల్లా అనగానే ఇటీవల కాలంలో ఆక్వాసాగు విపరీతంగా పెరిగింది.. ముఖ్యంగా తీరగ్రామాల్లో అయితే ఈ సాగు వైపు అనేక మంది రైతులు మళ్ళుతున్నారు..ఆక్వాసాగుకు ఖచ్చితంగా ఏరియేటర్లు అవసరం కాగా వాటిని తిప్పేందుకు, ఇతర నీటి అవసరాలకు విద్యుత్తు వినియోగం తప్పని సరి అయ్యింది.. దీంతో విద్యుత్తు శాఖ అధికారులకు ఈ పరిస్థితి వరంగా మారిందని పలుపురు ఆరోపిస్తున్నారు. అయితే ఆక్వా చెరువుల నిర్మాణాకు ప్రభుత్వం రాయితీపై విద్యుత్తును అందిస్తుండగా అనధికార ఆక్వాసాగుకు నిభందనలు అడ్డంకిగా మారడంతో దొడ్డిదారిన కనెక్షన్లు పొంది ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. ఈక్రమంలోనే ఆవాస ప్రాంతాల వద్దనున్న ట్రాన్స్‌ఫార్మర్లను సైతం మాయం చేసి గుట్టుచప్పుడు కాకుండా ఆక్వా చెరువుల వద్ద లక్షల రూపాయలు తీసుకుని అద్దగోలుగా ఏర్పాటు చేస్తున్నారని ట్రాన్స్‌ఫార్మర్లు మాయం అయిన కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇటీవల కాలంలో విద్యుత్తు శాఖలో ట్రాన్స్‌ఫార్మర్లకు రెక్కలొచ్చి మాయం అవుతున్నాయని ఎవ్వరిని కదిపినా ఎటకారంగా మాట్లాడుతున్నారు..మరి ఏమయ్యుంటాయి..? అని ప్రశ్నిస్తే కంచే చేను మేస్తోందేమో అని సమాధానం చెబుతున్నారు.. ఇలా విద్యుత్తు శాఖలో మాత్రం అవినీతి అల్లవరం మండలం టిడ్కో భవన సముదాయంలో ఏకంగా 7 ట్రాన్స్‌ఫార్మర్లు మాయం అయ్యి విచారణ జరుగుతున్న క్రమంలోనే అమలాపురం పట్టణానికి ఆనుకుని ఉన్న అబ్బిరెడ్డి కాలనీలో ట్రాన్స్‌కో సబ్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న కాలనీలో 40 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ మాయం అవ్వడం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.సుమారు 6 నెలలు పాటు ఇక్కడ ట్రాన్స్‌ఫార్మర్ మాయం అవ్వగా ఇటీవలే స్థానికంగా ఉన్న జనసేన వార్డు మెంబర్ చందాల సతీష్ కు అనుమానం రావడంతో స్థానిక లైన్‌మేన్ పి.శ్రీనివాసరావును ఆరా తీయగా నీళ్లు నమిలాడని, ఆతరువాత తేరుకుని ఏతు సుగుణ తీసి వేరే చోట వేయమంటే వేశామని చెప్పుకొచ్చారని ఆయన తెలిపాడు. ఇదే తరహాలో పలు చోట్ల గుట్టు చప్పుడు కాకుండా తీసివేసి వేరేచోటుకు తరలించినట్లు ట్రాన్స్ కో సిబ్బందిపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..ఇటీవల కాలంలో ట్రాన్స్‌ఫార్మర్ల కొరత తీవ్రంగా ఉండడంతో ఆవాస ప్రాంతాలనుంచి ఆక్వాచెరువుల వద్దకు గుట్టుచప్పుడు కాకుండా మార్చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వీటిని ఆక్వా అవసరాలకు తాత్కాలికంగా తరలించుకుపోతున్నారని, ఈ చర్యల వల్ల విద్యుత్తుశాఖ అధికారులకు, సిబ్బందికి లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే అల్లవరం మండలం బోడసకుర్రు టిడ్కో భవన సముదాయంలో ఏకంగా ఏడు 5 స్టార్ రేటింగ్ కలిగిన ట్రాన్స్‌ఫార్మర్లను గుట్టు చప్పుడు కాకుండా తరలించుకుపోయి వాటి స్థానంలో కాలం చెల్లిన ట్రాన్స్‌ఫార్మర్లను పెట్టారని, దీనిపై అధికారుల విచారణ ఇప్పటికీ నిగ్గు తేలడం లేదు.సరిగ్గా అబ్బిరెడ్డివారి కాలనీలో 40 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ కూడా పక్కాగా ఆక్వా చెరువుల వద్దకే తరలించుకుపోయారని, ఈ విషయం బట్టబయలవ్వడం వల్లనే కొత్త కథలకు తెరలేపుతున్నారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. అయితే విద్యుత్తుశాఖ అధికారులు మాత్రం వేరే చోట లో వోల్టేజ్ సమస్యలున్న చోట ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశామని చెప్పుకొస్తుండగా అవి ఎక్కడ ఏర్పాటు చేశారో తెలపాలని అడుగుతుంటే మాత్రం నీళ్లు నములుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. త్వరగా విచారణ చేసి ట్రాన్స్‌ఫార్మర్లు తిరిగి ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆంధ్ర వర్సెస్ కర్ణాటక... కంపెనీల వార్...

విజయవాడ, సెప్టెంబర్ 20, ఏపీకి పెట్టుబడులు తెచ్చే పనిలో ఉన్నారు మంత్రి నారా లోకేష్. రెండు రోజుల కిందట ఆయన లండన్ పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బెంగళూరులోని ఓ కంపెనీ సీఈఓ రోడ్ల సమస్యపై చేసిన ట్వీట్ పెద్ద చర్చకు దారితీసింది. ఆ సీఈవో ట్వీట్ పై స్పందించారు మంత్రి నారా లోకేష్, విశాఖకు రమ్మని ఆహ్వానించారు. అయితే దీనిపై తాజాగా స్పందించారు కర్ణాటక డిప్యూటీ సీఎం శివకుమార్. బ్లాక్మెయిల్ అంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలకు లోకేష్ సైతం కౌంటర్ ఇచ్చారు. తాము ప్రజల సమస్యలను పట్టించుకుంటామంటూ ఘాటుగానే రియాక్ట్ అయ్యారు నారా లోకేష్. ప్రస్తుతం ఇదో వైరల్ అంశంగా మారింది. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా.. ఏపీలో కూటమి అధికారంలో ఉంది. పరస్పర రాజకీయ విరుద్ధ ప్రభుత్వాలు అయినా మంచి వాతావరణం నడుస్తూ వచ్చింది. అటువంటిది కర్ణాటక డిప్యూటీ సీఎం వర్సెస్ ఏపీ మంత్రి అన్నట్లు వ్యవహారం మారింది.బెంగళూరులోనిబ్లాక్ బక్ అనే కంపెనీ సీఈవోగా రాజేష్ యా బాజీ ఉన్నారు. ఆయన చేసిన ట్వీట్ ఇప్పుడు దొమ్మరం రేపుతోంది. ఆయన ఇచ్చిన ట్వీట్ పై స్పందించారు మంత్రి నారా లోకేష్, సదరు కంపెనీని విశాఖకు ఆహ్వానించారు. బెంగళూరులో వర్షాలు, రోడ్ల వ్యవహారంపై జాతీయస్థాయిలో చర్చ సాగుతోంది. రాజేష్ యాబాజీ తన ట్వీట్లో ' గతంలో ఇంటి నుంచి ఆఫీస్కు వెళ్లి రావడం సులభంగా ఉండేది. ఇప్పుడు కఠినంగా ఉంది. మా కంపెనీ ఉద్యోగులు ఆఫీస్ కు రావాలంటే గంటన్నర సమయం పడుతోంది. రోడ్లన్నీ గుంతలు, దుమ్ముతో నిండి ఉన్నాయి. గత ఐదేళ్లుగా ఎలాంటి మార్పు లేదు. మేము ఇక్కడి నుంచి వెళ్ళిపోవాలని అనుకుంటున్నాం' అంటూ పోస్ట్ చేశారు. ఈ ట్వీట్ పై మంత్రి నారా లోకేష్ స్పందించారు.' హాయ్ రాజేష్.. నేను మీ కంపెనీని విశాఖకు మార్చుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నాను. దేశంలోనే విశాఖ పరిశుభ్రమైన నగరాల్లో ఒకటి. అక్కడ మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉన్నాయి. మహిళలకు సైతం సురక్షిత నగరంగా గుర్తింపు ఉంది. నాకు డిఎం పంపండి' అంటూ ట్వీట్ చేశారు. ఇప్పుడు అదే తెలుగు రాష్ట్రాల మధ్య వివాదంగా మారింది.అయితే తాజాగా దీనిపై స్పందించారు కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్. ఘాటు వ్యాఖ్యలు చేశారు. కర్ణాటక ప్రభుత్వం ఇటువంటి బెదిరింపులకు, బ్లాక్ మెయిల్స్ కు పట్టించుకోదంటూ కామెంట్ చేశారు. బెంగళూరులో ప్రపంచ స్థాయి సంస్థలు ఉన్నాయని.. ఇప్పటికే తమ ప్రభుత్వం 1100 కోట్ల రూపాయలతో రోడ్డు మరమ్మత్తులు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. బెంగళూరులో గుంతలు పూడ్చడానికి, రోడ్ల మరమ్మత్తులు పూర్తిచేసేందుకు నవంబర్ వరకు డెడ్ లైన్ విధించిన విషయాన్ని ప్రస్తావించారు. అయితే డీకే శివకుమార్ కామెంట్స్ చేసిన తర్వాత మంత్రి నారా లోకేష్ ఆసక్తికర ట్వీట్ చేశారు.' మిగిలిన రాష్ట్రాలకు, ఆంధ్రప్రదేశ్కు ఉన్న తేడా అదే.. మా ప్రజల నిజమైన సమస్యలను బ్లాక్ మెయిల్ గా కొట్టిపారేయలేం.. వాటిని మర్యాదపూర్వకంగా శ్రద్ధ చూపించి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తాం' అన్నారు నారా లోకేష్. బ్లాక్ మెయిల్ అనే పదాన్ని హైలెట్ చేశారు. దీంతో ఇది డీకే శివకుమార్కు కౌంటర్ అని ఎక్కువమంది భావిస్తున్నారు. మొత్తానికైతే రెండు రాష్ట్రాల మధ్య ఇప్పుడు ఈ సరికొత్త వార్ నడుస్తోంది.

## భర్తను హత్య చేసిన భార్య

అన్నమయ్య జిల్లాలోని మదనపల్లెలో దారుణం జరిగింది. భర్తను భార్య దారుణంగా హత్య చేసిన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. రామారావుకాలనీలో ఉండే రామన్న (40) తాగి గొడవ చేస్తున్నాడని భార్య రమణమ్మ, ఆమె తమ్ముడు ఈశ్వర్ రోకలిబండతో కొట్టి చంపారు. రమణమ్మ, ఈశ్వర్లే అనుమానంతో విచారించగా విషయం బయటపడింది. బి.కొత్తకోట వద్ద హంద్రీనీవా కాలువలో పాతిపెట్టిన మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం చేశారు.

## జిఓ నం. 68 ను వెంటనే రద్దు చేయాలి

## తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ బిజెపి మద్దతు

## బిజెపి రాష్ట్ర అద్యక్షులు ఎన్. రామచంద్రారావు డిమాండ్




**ప్రజాబలం ప్రతినిధి**హైదరాబాద్ సెప్టెంబర్ 20 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి %+.ా. చీూ%. 68 ను వెంటనే రద్దు చేయాలని బిజెపి రాష్ట్ర అద్యక్షులు ఎన్. రామచంద్రారావు డిమాండ్ చేసారు. తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ అమావేశం శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయం లో జరిగింది ఈ సమావేశానికి రామచంద్రారావు ముఖ్యాతిధిగా విచ్చేసి ప్రసంగించారు. గత ఎన్నికలకు ముందు, కాంగ్రెస్ పార్టీ ఈ విషయాన్ని అంగీకరించి, దాని మ్యానిఫెస్టోలో స్పష్టమైన హామీని చేర్చిందని కాని కాంగ్రెస్ మరియు %దీ=ూ% పార్టీలు తమకు ఇష్టమైన 3 ఏజెన్సీలకు మాత్రమే ప్రయోజనం చేకూర్చేందుకు దోహదపడ్డాయని విమర్శించారు. %+ఎవీజ% పరిమితుల్లో 208 హోర్డింగ్ ఏజెన్సీలు పనిచేస్తున్నాయి. 2020లో, ప్రజా భద్రత కింద, అప్పటి %దీ=ూ% ప్రభుత్వం %+.ా. చీూ%. 68 ను ప్రవేశపెట్టింది, వాటి కార్యకలాపాలను సమర్థవంతంగా రద్దు చేసి, GHMC ప్రాంతం నుండి చిన్న ఏజెన్సీలను బహిష్కరించింది. ఈ చర్య మూడు ప్రధాన ఏజెన్సీలకు మాత్రమే ప్రయోజనం చేకూర్చడం, ఏకస్వామ్య నిర్మాణాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుందని దుయ్యబట్టారు.చిన్న హోర్డింగ్ ఏజెన్సీలు పనిచేస్తూనే ఉన్న ఇతర మునిసిపల్ కార్పొరేషన్లలో కూడా, ప్రభుత్వం వాటి హోర్డింగ్‌లను తొలగించడానికి జోక్యం చేసుకుంటోంది, తద్వారా వారి జీవనోపాధిని దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జీవో నంబర్ 68ని రద్దు చేయాలని బిజెపి తెలంగాణ రాష్ట్ర కమిటీ గట్టిగా డిమాండ్ చేస్తోంది. ప్రభుత్వం ఈ న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించడంలో విఫలమైతే, బిజెపి ప్రభావిత సంస్థలతో కలిసి నిలబడి నిరసన ఉద్యమాలను తీవ్రతరం చేస్తుందని హెచ్చరించారు.విద్యను పూర్తి చేసిన తర్వాత ఉద్యోగాలు పొందలేకపోయిన నిరుద్యోగ యువత జీవనోపాధి కోసం ఏజెన్సీలను ప్రారంభించారు. జీవో 68 కారణంగా దాదాపు 50,000 కుటుంబాలు తమ ఆదాయాన్ని కోల్పోయి ఇప్పుడు వీధిన పడ్డారననేరు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి జరుగుతున్న అక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం మరియు ప్రభుత్వం అనుకూలంగా ఉన్న ఏజెన్సీలు బాధ్యత వహిస్తాయా?అని రామచంద్ర రావు ప్రశ్నించారు.కావునా , %+.ా%. 68ని వెంటనే రద్దు చేయడం ద్వారా మరియు రాష్ట్రవ్యాప్తంగా చిన్న మరియు పెద్ద హోర్డింగ్ ఏజెన్సీలకు మద్దతు ఇవ్వడం ద్వారా ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రామచంద్ర రావు డిమాండ్ చెసారు.

## ఉద్యోగులకు అన్నా అంటే నేనున్నా అనే పద్మన్న ఉండటం గర్వకారణం:

## తెలంగాణ శాసన మండలి విపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధిసెప్టెంబర్ 20.:** శుక్రవారం మధ్యాహ్నం లక్డికాపూల్ లోని రవీంద్రభారతిలో శ్రీ శాంతిక్రిష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతికశాఖ వారి సౌజన్యంతో విశ్వకళావైభవం 1113వ అంతర్జాతీయ సంస్కృతిక సంబర మహొత్సవంలో భాగంగా పురస్కారాలను ప్రదానంచేశారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ శాసన మండలి విపక్ష నేత, తెలంగాణ శాసనసభ తొలి స్పీకర్ శ్రీ సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యోగుల సంఘం గౌరవ చైర్మన్ శ్రీ పద్మాచారి ఓ చిచ్చరపిడుగు. ఉద్యోగులకు ఎక్కడ సమస్య ఎదురైనా, ఎలాంటి అన్యాయం జరిగినా%ఔ% ఎదుటివారు ఎంతటి శక్తివంతులైనా ఎదురించి ఢీ అంటే ఢీ అని పోరాడి సమస్యను పరిష్కరించే యోధుడు పద్మాచారి గారని సిరికొండ మధుసూదనాచారి ప్రశంసించారు.

తెలంగాణ ఉద్యోగులు అన్నా అని పిలిస్తే ఎలాంటి సమస్యనైనా పరిష్కరించేందుకు నేనున్నా అనే పద్మన్న తెలంగాణ ఉద్యోగుల సంఘానికి గౌరవ అధ్యక్షులుగా ఉండటం ఉద్యోగులకు గర్వకారణమని మధుసూదనాచారి పేర్కొన్నారు.

పద్మన్న, నేను తెలంగాణ ఉద్యమంలో చాలా ఏళ్లుగా కలిసి పోరాటం చేసినం. సమస్యలు పరిష్కరించేటువంటి కేంద్ర స్థానం సచివాలయం. ఆ సెక్రటేరియట్ ఉద్యోగులకు సమస్యలు ఎదురైతే పరిష్కారం చూపెట్టే వ్యక్తి%ఔ% దటీజ్ పద్మాచారి. గౌరవ పద్మాచారి గారికి ఈ పురస్కారానికి ఎంపిక చేయడాన్ని పూర్తిగా అభినందిస్తున్నానని సిరికొండ మధుసూదనాచారి నిర్వాహకులను కొనియాడారు.

అనంతరం ఎ.పద్మాచారి కి,. డా. కె. సుందర తిరుమలచార్యులకు హైదరాబాద్ జిల్లా ఆర్డీఓ ఇ. వెంకటాచార్యులు పురస్కారాలను సిరికొండ మధుసూదనాచారి ప్రదానం చేశారు.

కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీ శాంతి క్రిష్ణ, వ్యాఖ్యాత శ్రీ సయ్యద్ మక్దూం మొహియుద్దీన్, గౌరవ అతిథులుగా సరస్వతి ఉపాసకులు శ్రీ దైవజ్ఞశర్మ, ఏసీపీ కిరణ్ కుమార్, తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, సీనియర్ డెజిగ్నేట్ అడ్వకేట్ శ్రీ విరోజ్ రఘునాథ్, హైకోర్టు ప్రముఖ న్యాయవాది శ్రీ పెండోట శ్రీనివాస్, శ్రీ డా. నాగార్జున, ఐజీ (రిటైర్డ్) శ్రీ గుణశేఖర్ రెడ్డి, శ్రీ పల్లె నాగేశ్వరరావు, శ్రీ నందకిశోర్, సినీ నిర్మాత శ్రీ రమేష్ రాజా సహా తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## డిప్యూటీ కమీషనర్ అధికారులతో కలిసి శ్రవణ్ ఆకస్మిక పాదయాత్ర



హైద్రాబాద్ సెప్టెంబర్ 20.:మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ జి హెచ్ ఎం సి డి. సి సుల్తానా మరియు ఇతర అధికారులతో కలిసి ఆర్. కె నగర్ లో ఆకస్మిక పాదయాత్ర చెప్పట్టడం జరిగింది.

గత కొన్ని రోజులగా గ్రీన్ వేస్ట్ ( చెట్ల కొమ్మలు వగైరా ) ఎత్తివేత సర్రిగ్గా లేదని, కొన్ని ప్రాంతాల్లో శానిటైజషన్ కూడా దెబ్బ తినడానికి మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు.

ఈ మేరకు డిప్యూటీ కమీషనర్ సుల్తానా గారిని పిలిపించి ఆర్. కె నగర్ లో పలు చోట్ల వున్నా పరిస్థితిని చూపించారు.

ఈ సందర్భంగా ప్రశ్నించిన డి. సి కు సమాధానం ఇస్తూ తమకు కేటాయించిన వాహనాలు రావట్లేదని అందుకే ఎత్తలేకపోతున్నామని హార్డికల్చర్ రాజు అన్నారు.

ఎస్ ఎఫ్ ఏ లను పరస్పర మార్పిడి చెయ్యాలని, ఉన్నంతధికారులతో మాట్లాడి వాహనాలు ఏర్పాటు చెయ్యాలని డి. సి కు శ్రవణ్ సూచించారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఎఫ్ ఏ గిరి, చెన్నారెడ్డి, బాబీ, నర్సింహా, నాని, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## నాలా అంచున గృహ నిర్మాణలు... పట్టించుకోని అధికారులు

మేడ్చల్ నాగారం మున్సిపాలిటీ పరిధిలోని విజయపురి కాలనీలోని నాలా ఉధృతంగా ప్రవహించడంతో నాలా మీదనే ఇల్లు కట్టుకొని నివాసం ఉన్నటువంటి కొన్ని కుటుంబాలు భయాందోళనకు గురవుతున్నాయి. నాగారంలోని విజయపురి కాలనీలో ఉన్నటువంటి అతి పెద్ద నాలా నాలాకి ఇరువైపులా గృహ నిర్మాణాలు జరగడంతో ఉధృతంగా ప్రవహిస్తున్న నాలా వల్ల కొన్ని ఇల్లు పాక్షికంగా ధ్వంసం అయ్యాయి మరికొన్ని ఇల్లు ప్రమాదం అంచనా ఉన్నాయి. ఒక ఇల్లు అయితే నాలా మీద మరో రెండు రోజులు వాన పడితే కూలే అవకాశం ఉన్న ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా మళ్లీ అదే ఇల్లుని మరమ్మతులు చేయడం శోచనీయం.రెవెన్యూ అధికారులు మున్సిపల్ అధికారులు జనాలకు ప్రమాదం వాటిల్లకముందే చర్యలు తీసుకోవాలి గానీ ప్రమాదం జరిగిన తర్వాత ఎన్ని చర్యలు తీసుకున్న వ్యర్థమని కానీ ప్రమాదం అంచున ఉన్న ఇళ్లలో జనాలను మాత్రం అప్రమత్తం చేయడంలో రెవెన్యూ మున్సిపల్ అధికారులు మాత్రం విఫలమయ్యారని ప్రజలు వాపోతున్నారు

## కాంగ్రెస్ రాష్ట్రాల నుంచి వెనక్కి వెళ్లిపోతున్న కంపెనీలు

## తెలంగాణ నుంచి ఎల్ అండ్ టీ, కర్ణాటక నుంచి బ్లాక్ బక్

హైదరాబాద్, సెప్టెంబర్ 20, ఒకప్పటి రోజులు కావు ఇవి. ప్రభుత్వాలు ఉద్యోగాలు కల్పించే రోజులు కావు ఇవి. మొత్తంగా చూస్తే ప్రైవేట్ కంపెనీలే చాలావరకు ఉద్యోగాలు ఇస్తున్నాయి. ఉపాధి కల్పిస్తున్నాయి. ఇక ఐటీ విస్ఫోటనం వల్ల చాలా వరకు కార్పొరేట్ కంపెనీలు అన్ని దేశాల యువతకు ఉపాధిని చూపిస్తున్నాయి. ప్రభుత్వాలు ఉద్యోగ కల్పన అనే విషయాన్ని పక్కన పెట్టి కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తున్నాయి. రాయితీలు ఇస్తూ.. భూములను కట్టబెడుతూ.. రకరకాల సౌకర్యాలు కల్పిస్తూ తరిస్తున్నాయి. అమెరికా నుంచి ఇండియా వరకు ఇదే పరిస్థితి.కార్పొరేట్ కంపెనీలు అన్ని వసతులు చూసుకున్న తర్వాతే కార్యకలాపాలు మొదలు పెడతాయి. రోడ్లు, విద్యుత్తు, నీటి సరఫరా, మౌలిక వసతులు చూసుకున్న తర్వాతే ఉత్పత్తి ప్రారంభిస్తాయి. ఇందులో ఏది తేడా ఉన్నా సరే కంపెనీలు వెళ్ళిపోతుంటాయి. ఒక కంపెనీ ఒక ప్రాంతం నుంచి వెళ్ళిపోయింది అంటే అక్కడ అనేక రకాల సమస్యలు ఉన్నట్టు లెక్క. ఉదాహరణకు పాకిస్థాన్ నుంచి మైక్రోసాఫ్ట్ వెళ్లిపోయింది అంటే.. అక్కడ రాజకీయ పరిస్థితులు ప్రధాన కారణం. ఒక కంపెనీ వెళ్లిపోతే ఆ ప్రాంతం మీద తీవ్రస్థాయిలో ప్రభావం పడుతుంది. ఆర్థికపరంగా, సామాజికపరంగా ఇబ్బంది ఎదురవుతుంది.కర్ణాటక రాష్ట్రంలో ప్రస్తుతం బ్లాక్ బక్ అనే కంపెనీ వెళ్ళిపోతోంది. కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు నగరంలో రోడ్లు గుంతలు గుంతలుగా ఉండడంతో తట్టుకోలేక తాము ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆ కంపెనీ ప్రకటించినట్టు వార్తలు వస్తున్నాయి.. కేవలం ఈ కంపెనీ మాత్రమే కాదు.. చాలా కంపెనీలు బెంగళూరు నగరంలో ని రోడ్లు అద్వానంగా ఉండడంతో ఇదే బాటలో ఉన్నట్టు తెలుస్తోంది. అరగంట ప్రయాణానికి రెండు గంటల వరకు సమయం పడుతూ ఉండడంతో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. రోడ్ల గుంతల వల్ల అక్షరాల ప్రతి ఏడాదికి 20వేల కోట్ల నష్టం వాటిల్లుతోందని తెలుస్తోంది. ఇక వర్షం కురిస్తే రోడ్డుమీద వెళ్లడం కంటే లైఫ్ బోట్లలో ప్రయాణించడం ఉత్తమం అని అక్కడి ఉద్యోగులు భావిస్తున్నారట. పరిస్థితి ఇంత అద్వానంగా ఉన్నప్పటికీ బెంగళూరు డెవలప్మెంట్ అథారిటీ నిశ్శబ్దంగా ఉంటున్నదట.. దీంతో అన్ని కంపెనీలు బాబోయ్ మాకొద్దీ ఇండియన్ సిలికాన్ వ్యాలీ అనుకుంటూ వెళ్లిపోతున్నారట. ఇదే క్రమంలో ఆ కంపెనీలను మిగతా ప్రభుత్వాలు ఆహ్వానిస్తున్నాయట. ఎర్ర తివాచీ పరిచి స్వాగతం పలుకుతున్నాయట.తెలంగాణ రాష్ట్రంలో మెట్రో కార్యకలాపాల నుంచి తప్పుకోవాలని ఇప్పటికే ఎల్ అండ్ టి భావించింది. దీనికి సంబంధించి ప్రభుత్వానికి ఒక వర్తమానం కూడా పంపిందని వార్తలు వస్తున్నాయి. ఎల్ అండ్ టి కంపెనీని వసూళ్ల కోసం వేధించడం వల్లే ఇలాంటి పరిస్థితి వచ్చిందని ఇప్పటికే గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. దీనికి తగ్గట్టుగానే మెట్రో రెండవ దశలో ఎల్ అండ్ టీ ని ప్రభుత్వం పక్కన పెట్టింది. పైకి ఆస్తులు నిర్వహణ.. ఇతర విషయాలలో ఎల్ అండ్ టీ వ్యవహార శైలి బాగోలేదని ప్రభుత్వం ఆరోపిస్తోంది. కానీ తెరపైకి మాత్రం వసూళ్ల వ్యవహారమే కారణమని తెలుస్తోంది. ఇది ఏమైనప్పటికీ దక్షిణాది రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక, తెలంగాణలో రెండు కార్పొరేట్ కంపెనీలు బయటికి వెళ్లిపోవడం నిజంగానే ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. దేశవ్యాప్తంగా ఓటు చోరీ అంటూ.. ప్రభుత్వ మారాలంటూ ఆందోళన చేస్తున్న రాహుల్ గాంధీకి ఈ పరిణామాలు ఒకరకంగా గుదిబండలే.

## ఐఫోన్ 17 కోసం బారులు

బెంగళూరు, సెప్టెంబర్ 20, (న్యూస్ పల్స్) ఆపిల్ ఐఫోన్ 17 సిరీస్ ఇండియాలో అధికారికంగా అందుబాటులోకి వచ్చింది. సెప్టెంబర్ 19, 2025న ముంబై బంద్రా?కుర్లా కాంప్లెక్స్ యాపిల్ స్టోర్ వద్ద అందుబాటులోకి వచ్చింది. అయితే ఫోన్ కోసం రాత్రి నుంచి లైన్లు పడుకున్న ఫ్యాన్స్ మధ్య ఉత్తేజం ఆకస్మిక కొట్టుకోవడాలుగా మారింది. సెక్యూరిటీ సిబ్బంది జోక్యం చేసుకోవలసి వచ్చింది. ఈ షాకింగ్ ఘటనలు సోషల్ మీడియాలో వీడియోల రూపంలో వైరల్ అవుతున్నాయి. ఇండియన్ ఐఫోన్ మార్కెట్ ప్రీమియం డిమాండ్‌ను మరింత హైలైట్ చేస్తున్నాయి.ఆపిల్ సెప్టెంబర్ 9న ప్రకటించిన ఐఫోన్ 17 సిరీస్‌లో ఐఫోన్ 17,ఐఫోన్17 ప్రో, ఐఫోన్ 17 ప్రో ఓజీలీ, కొత్త ఐఫోన్ ంతితీ మోడల్స్ ఉన్నాయి. ఇండియాలో ధరలు రూ.82,900 నుంచి రూ.2,29,900 వరకు ఉన్నాయి, ఇది మునుపటి మోడల్స్‌తో సమానంగా ఉంది. కీ ఫీచర్లలో అధునాతన ఏఐ ఇంటిగ్రేషన్, మెరుగైన కెమెరాలు, లాంగ్?లాస్టింగ్ బ్యాటరీలు, కాస్మిక్ ఆరెంజ్ వంటి కొత్త కలర్ ఆప్షన్లు ఉన్నాయి. ఇండియాలో ప్రీ?ఆర్డర్లు రికార్డ్ స్థాయిలో జరిగాయి, ముఖ్యంగా ప్రోట మోడల్స్ కొత్త కలర్‌లు త్వరగా స్టాక్ అవుట్ అయ్యాయి. ఈ లాంచ్ ఇండియాలో ఆపిల్‌కు మరో మైలురాయి. ఢిల్లీ సాకెట్, ముంబై బీకేసీ, బెంగళూరు స్టోర్ల వద్ద రాత్రి 3 గంటల నుంచి క్యూలు పడ్డాయి. ముంబై బీకేసీ స్టోర్ వద్ద రాత్రి నుంచి లైన్లు ఏర్పడటం, అహ్మదాబాద్, మధ్యప్రదేశ్ నుంచి వచ్చిన కస్టమర్లు క్యాంప్ చేయడం ఆపిల్ ఫోన్లపై భారతీయుల పిచ్చికి అద్దం పడుతున్నాయి.ఉదయం 5 గంటలకు ముంబై బీకేసీ జియో వరల్డ్ డ్రైవ్ స్టోర్ వద్ద వందలాది మంది క్యూలో నిలిచారు. స్టోర్ తెరవగానే ఉత్సాహం ఎక్కువ కావడంతో కొంతమంది మధ్య గొడవ మొదలై అది క్రమంగా కొట్టుకునే వరకు వెళ్లింది. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. సెక్యూరిటీ సిబ్బంది వెంటనే జోక్యం చేసుకుని, లైన్లను కట్టుబడి నిర్వహించారు. ఢిల్లీ సాకెట్ స్టోర్ వద్ద కూడా భారీగా ఐఫోన్ లవర్స్ బారులు తీరారు. కానీ ముంబైలోని ఘటన ఎక్కువ ఆకర్షణ పొందింది. కస్టమర్లు 'కాస్మిక్ ఆరెంజ్ ఖతీనీ ఓజీలీ కోసం రాత్రి 8 గంటల నుంచి వెయిట్ చేస్తున్నారని, కెమెరా, డిజైన్ మార్పులు ఆకర్షించాయని చెప్పుకున్నారు.ఇండియాలో ఐఫోన్ డిమాండ్ ఎందుకు ఇంత ఎక్కువ? ముందుగా, ప్రీమియం స్మార్ట్‌ఫోన్ మార్కెట్ గత ఐదేళ్లలో 25% వృద్ధి చెందింది. ఆపిల్ దీనిలో 60% షేర్ పొందింది. యువతలో స్టేటస్ సింబల్‌గా మారిన ఐఫోన్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ల మార్కెటింగ్ వల్ల ఎక్కువ ఆకర్షణ పొందుతోంది. ఇండియాలో ఆపిల్ స్టోర్లు (2023లో ఓపెన్ అయినవి) ప్రీమియం ఎక్స్‌పీరియన్స్ అందిస్తున్నాయి, ఇది లాంచ్ డేను ఈవెంట్‌గా మార్చింది. ఆర్థికంగా, మధ్యతరగతి ఆదాయం పెరగడం, ఈఎంఐ ఆప్షన్లు, ట్రేడ్?ఇన్ స్కీమ్‌లు ఖరీదైన డివైస్‌లను సులభం చేస్తున్నాయి. అయితే, ఈ క్రేజ్ విమర్శలు కూడా ఉన్నాయి ? హై ప్రైస్ డెస్పైట్ లోకల్ మాన్యుఫాక్చరింగ్, 'ఆక్సిజన్ వేర్' అనే ట్రోల్స్. ముంబై ఘటన ఈ క్రేజ్‌ను 'షాకింగ్'గా చూపిస్తూ, భవిష్యత్ లాంచ్‌లలో మరిన్ని మేనేజ్‌మెంట్ చర్యలు అవసరమని సూచిస్తోంది.

ఐఫోన్ 17 కోసం క్యూ లైన్లో బార్లు తీరిన ఐఫోన్ లవర్స్ఇండియాలో ఐఫోన్ 17 సిరీస్ 4 అధికారిక స్టోరుల్లో అందుబాటులోకి వచ్చాయి

## హెచ్1బీ వీసాలకు లక్ష డాలర్లా

హైదరాబాద్, సెప్టెంబర్ 20, అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబ్ పేల్చారు.. ఊ1ః వీసా ఫీజు ఏకంగా లక్ష డాలర్లకు పెంచేశారు. ఔను.. లక్ష డాలర్లు.. మన కరెన్సీలో దాదాపు 90 లక్షల రూపాయలు కడితేనే ఊ1ః ఇస్తారట..! అలాగే.. ఊ1ఃపై వచ్చేవారికి ఏటా కనీసం లక్ష డాలర్ల జీతం ఉండాలనే నిబంధన పెట్టారు. టెక్ కంపెనీలకు ఇది పిడుగు లాంటి వార్తే..! ఇంకా క్లారిటీగా చెప్పాలంటే మన భారత్‌కు అమెరికా డోర్స్ క్లోజ్ చేసే ప్రయత్నం చేశారు ట్రంప్.. ఓ పక్క ట్రేడ్ డీల్ రచ్చ కొనసాగుతుండగానే ఊ1ఃపై నిర్ణయం తీసుకోవడం పెను సంచలనంగా మారింది.హైలీ స్కిల్డ్ అయితేనే అమెరికాలో చోటు అన్నట్టుగా పాలసీ మార్చి ఇప్పుడు మన టెక్కీలపై దెబ్బకొట్టారు ట్రంప్. భారత్‌తోపాటు చైనాపై ఇప్పుడు ఈ వీసాల ప్రభావం దారుణంగా ఉండబోతోంది. అమెరికన్లను నియమించుకోండి.. అమెరికా ఫస్ట్ అంటూ ఒకటికి పదిసార్లు చెప్పున్న ట్రంప్.. ఊ1ః ఫీజు లక్ష డాలర్లకు పెంచడం ద్వారా తన ఉద్దేశం ఏంటో క్లియర్‌గానే బయటపెట్టేశారు. తాజాగా హెచ్?1బీ వీసాలకు ఏటా లక్ష డాలర్ల (సుమారు 84 లక్షల రూపాయలు) అదనపు ఫీజు చెల్లించాలన్న ఉత్తర్వులపై సంతకం చేశారు. ఇప్పుడు ఈ మార్పు ద్వారా కంపెనీలు ప్రతి వీసాకు భారీ ఆర్థిక భారాన్ని భరించాల్సి వస్తుంది. ఈ వీసా కూడా మూడు నుంచి ఆరు సంవత్సరాల వరకు మాత్రమే చెల్లుబాటవుతాయి. ఈ చర్య ద్వారా, ట్రంప్ ప్రభుత్వం విదేశీయుల రాకకు చెక్ పెట్టాలని చూస్తోంది. వాణిజ్య మంత్రి హ్వావర్డ్ లట్నిక్ మాట్లాడుతూ, 'ఇది అమెరికన్ యువతకు శిక్షణ అవకాశాలను పెంచుతుంది, విదేశీయులను తక్కువ జీతాలకు బదలాయించకుండా చూస్తుంది' అని చెప్పారు.కొత్త హెచ్?1బీ వీసా నిబంధన భారత ఐటీ నిపుణులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. గతేడాది (2024) హెచ్?1బీ వీసాలలో 71% భారతీయులకే లభించాయి. చైనా 11.7%తో రెండో స్థానంలో ఉండగా, ఈ వీసాలు ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ డెవలపర్లు, ఇంజనీర్లు, హెల్త్‌కేర్ నిపుణులకు ఉపయోగపడతాయి. భారతీయ ఐటీ దిగ్గజాలు ఇన్ఫోసిస్, విప్రో, కాగ్నిజెంట్ వంటి సంస్థలు ఈ వీసాలపై ఎక్కువగా ఆధారపడతాయి. ఈ ఫీజు పెరుగుదల వల్ల వాటి షేర్లు 2 నుంచి 5% వరకు పడిపోయాయి. 2025 మొదటి అర్ధవార్షికంలోనే అమెజాన్ 12 వేలకుపైగా, మైక్రోసాఫ్ట్, మెటా ప్రతి ఒక్కటి 5 వేలకుపైగా వీసాలు పొందాయి. కానీ ఇకపై ఈ సంఖ్య గణనీయంగా తగ్గుతుంది. భారతీయ విద్యార్థులు, యూఎస్ విశ్వవిద్యాలయాల నుంచి గ్రాడ్యుయేట్లు కూడా ఈ వీసాల ద్వారా ఉద్యోగాలు పొందుతారు, కానీ ఈ ఫీజు వల్ల వారి అవకాశాలు పరిమితమవుతాయి. ఇది భారతీయ ఐటీ ఎగుమతులు, రెమిటెన్స్‌లపై కూడా ప్రతికూల ప్రభావం చూపవచ్చు.ట్రంప్ ప్రభుత్వం ఈ చర్యను 'అమెరికా ఫస్ట్' విధానంలో భాగంగా చూస్తోంది. వారి వాదన ప్రకారం, హెచ్?1బీ కార్యక్రమం విదేశీయులను తక్కువ జీతాలకు (సుమారు 60,000 డాలర్లు) నియమించడం ద్వారా అమెరికన్ కార్మికులను(లక్ష డాలర్లు పైగా) దెబ్బతీస్తోంది. లేబర్ డిపార్ట్‌మెంట్‌కు ప్రవర్తనా నియమాలను సవరించమని ఆదేశించడం ద్వారా, వీసా కార్మికుల జీతాలను పెంచి, స్థానికులకు పోటీని తగ్గించాలని లక్ష్యం. ఇది 65,000 మాములు + 20,000 అధునాతన డిగ్రీలు వీసాల సంఖ్యను మరింత తగ్గించవచ్చు. ఎందుకంటే లాటరీ విధానం ఇప్పటికే 20% మాత్రమే ఆమోదాన్ని ఇస్తోంది. ట్రంప్ మాట్లాడుతూ, 'మనకు అత్యుత్తమ ప్రతిభలు కావాలి, కానీ అమెరికన్ యువతను మొదట ప్రోత్సహించాలి' అని స్పష్టం చేశారు. ఇది టెక్ రంగంలో ఉద్యోగాలను స్థానికులకు మళ్లించేందుకు ఉద్దేశించబడింది.ఈ విధానానికి టెక్ దిగ్గజాలు, ఎలాన్ మస్క్ వంటి నిపుణులు వ్యతిరేకిస్తున్నారు, ఎందుకంటే ఇది అమెరికా పోటీతత్వాన్ని దెబ్బతీస్తుందని వాదిస్తున్నారు. ఇమిగ్రేషన్ కౌన్సిల్ పాలసీ డైరెక్టర్ ఆరన్ రైఖ్లిన్?మెల్నిక్, 'కాంగ్రెస్ అనుమతి లేకుండా ఇటువంటి ఫీజులు చట్టవిరుద్ధం' అని హెచ్చరించారు. ఇప్పటికే 'గోల్డ్ కార్డ్' ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టారు, ఇది 10 లక్షల డాలర్లు చెల్లించగల విదేశీయులకు వేగవంతమైన వీసాలు ఇస్తుంది, కానీ ఇది సామాన్య ఐటీ నిపునులకు కష్టమైంది ఈ మార్పు ఐటీ రంగంలో ఉద్యోగాలు 20?30% తగ్గించవచ్చు. భారతీయులు కెనడా, యూరప్ వంటి దేశాల వైపు మళ్లవచ్చు. మొత్తంగా, ఇది ట్రంప్ ఇమిగ్రేషన్ క్రాక్‌డౌన్‌లో మరో మైలురాయి. కానీ దీర్ఘకాలికంగా అమెరికా ఆర్థిక వృద్ధికి అడ్డంకిగా మారవచ్చు.

### నీటిలో ఇరుక్కున్న ట్రావెల్స్ బస్సు ,ప్రయాణికులు సురక్షితం

కడప శనివారం ఉదయం సుమారు 05:00 గంటల సమయంలో హైదరాబాద్ నుంచి జమ్మలమడుగు కు వెళ్తున్న పిఆర్ఎల్ అనే ప్రైవేటు ట్రావెల్స్ గోవిందపల్లె చెరువు దగ్గర రోడ్డుమీద నీళ్ళ ప్రవాహం ఎక్కువై బస్సు మధ్యలో రోడ్డు మీద ఆగిపోయింది. ఘటన సమయంలో బస్సులో 35 మంది ప్రయాణికులు ఉన్నారు . ఉయ్యాలవాడ పోలీసులు సమాచారం అందుకున్న వెంటనే అక్కడికి వెళ్లి అందరినీ జేసీబీ సహాయంతో సురక్షితంగా బయటకు చేర్చారు.

# మావోయిస్టుల్లో మార్పు సాధ్యమేనా

ఆపరేషన్ కగార్.. మావోయిస్టులను కంగారెత్తిస్తున్నాయి. అందుకే కాల్పుల విరమణ పాటిద్దాం.. చర్చలకు సిద్ధం అని చెప్పడం సంచలనంగా మారింది.ఇకపై ప్రజాపోరాటాల్లో పాల్గొంటామన్న మావోలు. మావోయిస్టు పార్టీ తీసుకున్న సంచలన నిర్ణయం చుట్టూ పెద్ద కథే నడుస్తోంది. ఆయుధాలను వదిలి సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ పాటించాలని నిర్ణయించినట్లు ప్రకటించింది. మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో లేటెస్ట్ గా ఒక ప్రకటన రిలీజ్ అయింది. అభయ్ పేరుతో చలామణి అవుతున్న కిషన్ సోదరుడు మల్లోజుల వేణుగోపాల్ ఫోటోను తాజా స్టేట్ మెంట్లో ప్రింట్ చేశారు. అంతే కాదు ప్రజాభిప్రాయాలు పంచుకునేందుకు ఫేస్ బుక్, ఈ మెయిల్ ఐడీలను జత చేశారు. నిజానికి మావోయిస్టులు గతంలో ఎన్నడూ ఇలా చేసిన దాఖలాల్లేవు. కానీ ఇది నిజమే అంటున్నారు. నెల రోజుల తర్వాత బయటికొచ్చిన స్టేట్మెంట్. ఆగస్టు 15వ తేదీతో ఉన్న ఈ స్టేట్ మెంట్ నెల రోజుల తర్వాత అంటే సెప్టెంబర్ 16న రాత్రి వెలుగులోకి వచ్చింది. శాంతి చర్చకు సిద్ధమే అన్న సంకేతాలు పంపారు. ఈఏడాది మార్చి నుంచి మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వంతో శాంతిచర్చలకు నిజాయతీగా ప్రయత్నిస్తోందని, మే 10న పార్టీ ప్రధాన కార్యదర్శి స్వయంగా పార్టీ కేంద్ర కమిటీ ప్రతినిధి అభయ్ పేరుతో ప్రకటన విడుదల చేశారు. పార్టీ ఆయుధాలను వదులుకుంటున్నట్లు ప్రస్తావించారు. ప్రభుత్వానికి కాల్పుల విరమణ ప్రతిపాదించారు. అయితే కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా రియాక్ట్ కాలేదు. ఒకవైపు తుపాకులు చేతబట్టి ఇంకోవైపు చర్చలు అంటే ఎలా అని క్వశ్చన్ కూడా చేశారు. వీటికి తోడు 2024 జనవరి నుంచి బలగాలతో కూంబింగ్ ముమ్మరం చేయించి దొరికితే ఎన్ కౌంటర్ అన్నట్లుగా వ్యవహారం నడిపిస్తోంది. చాలా మంది ఎన్ కౌంటర్లలో హతమయ్యారు. ఇందులో పార్టీ అగ్రనేతల నుంచి కామన్ మావోయిస్టుల దాకా ఉన్నారు. మే 21న గుండెకోట్ సమీపంలో జరిగిన భీకర దాడిలో పార్టీ ప్రధానకార్యదర్శి బస్వరాజ్‌తో పాటు 28 మంది చనిపోయారు. ఆపరేషన్ కగార్‌ను స్పీడప్ చేసిన కేంద్రం. పైగా కేంద్రం ఆపరేషన్ కగార్ ను స్పీడప్ చేసింది. 2026 మార్చి నాటికి మావోయిస్టుల అంతమే పంతంగా ముందుకెళ్తోంది. మొన్నటికి మొన్న కర్రెగుట్టల్ని జల్లెడ పట్టి కథ ముగించారు. ఇంకా కూంబింగ్స్ పెద్ద ఎత్తున సాగుతున్నాయి. గ్రౌండ్ నుంచి హెలికాప్టర్లు ఇలా అన్ని చోట్లా గాలింపు పెరగడంతో మావోయిస్టులకు షెల్టర్ కరువైంది. దీంతో బస్వరాజ్ ఆలోచనలకు తగ్గట్లుగా శాంతిచర్చలను ముందుకు తీసుకెళ్లాలని తాము నిర్ణయించుకున్నామంటోంది మావోయిస్టు పార్టీ. ఆయుధాలు విదలి జనజీవన స్రవంతిలో కలవాలన్న ప్రధాని సూచనతో తాము వెపన్స్ వదిలేయాలని డిసైడ్ చేసుకున్నామంటున్నారు. హోంమంత్రి లేదంటే ఆయన ప్రతినిధి ఎవర్ని నియమించినా చర్చలకు సిద్ధమంటున్నారు. అయితే తమ అభిప్రాయం చెప్పడానికి తమ ఇతర సహచరులు, అలాగే జైళ్లలో ఉన్న మావోయిస్టు నేతలను సంప్రదించి నిర్ణయం ప్రకటిస్తామని, ఇందుకోసం నెల రోజుల టైం ఇవ్వాలన్నారు. ఆ లోపు కూంబింగ్ వద్దు.. బలగాల కాల్పులు వద్దు అని కోరుకుంటున్నారు. చర్చల విషయంలో ప్రభుత్వంతో వీడియోకాల్ ద్వారానైనా తమ అభిప్రాయాలను పంచుకోవడానికి రెడీ అంటున్నారు. సో ఇప్పుడు అసలు గేమ్ షురూ కాబోతోంది. 2026 మార్చి నాటికి మావోయిస్టుల్ని నామరూపాల్లేకుండా చేయాలని, పూర్తిగా రెడ్ కారిడార్ అన్నదే లేకుండా చేయాలన్న లక్ష్యంతో కేంద్రం ఉంది. అయితే మావోయిస్టులను లొంగిపోయేలా చేయడం, లేదంటే ఎన్ కౌంటర్లలో హతమార్చడం ఈ రెండే టార్గెట్. మధ్యలో చర్చలకు తావు లేదని కేంద్రం అంటోంది. మరి రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందన్నది కీలకంగా మారింది. మావోయిస్టుల్లో ఇప్పుడు అగ్రనేతలంతా చాలా వరకు ఎన్ కౌంటర్ అయ్యారు. కొందరే మిగిలారు. అందులో చాలా మంది లొంగిపోవడానికి రెడీగా లేరు. చావో రేవో అంటున్నారు. అటు మరికొందరు కగార్ తో ఏ ఒక్కరు కూడా బతికే పరిస్థితి లేదంటున్నారు. అందుకే ఆయుధాలు వదిలి చర్చలకు ప్రయత్నిద్దామని చెప్పి ఇలా లేఖ రిలీజ్ చేశారా? అసలు ఈ లేఖ నిజమా కాదా అన్నది కూడా మరో డౌట్ గా మారింది. మరిప్పుడు గేమ్ ఎలా మారబోతోంది? జనంలోనే ఉండి పోరాటాలు చేస్తారా? కేంద్ర ప్రభుత్వం అస్సలు ఛాన్స్ ఇవ్వట్లేదు. ఈ మొత్తం ఎపిసోడ్ లో సామాన్యులకు ఇబ్బందులు వస్తున్నాయని, కోవర్టులని, మరొకటని సమస్యలు పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదు. దీంతో ఏ ప్రజల కోసమైతే అడవుల బాట పట్టారో ఇప్పుడు జనంలోనే ఉండి ప్రజాపోరాటాలు చేయాలన్న నిర్ణయానికి మావోలు వచ్చారా అన్న చర్చ జరుగుతోంది. ఒకవేళ మావోయిస్టులు నిజంగానే తుపాకులు వదిలి జనజీవన స్రవంతిలోకి వస్తే వెనుకబడిన ప్రాంతాల్లో శాంతి, అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందంటున్నారు. నిజానికి కేంద్రం ప్రభుత్వం మావోయిస్టులతో అసలు చర్చలే లేవంటోంది. అయితే లొంగిపోవడం, లేదంటే ఎన్ కౌంటర్ అవడం రెండే ఆప్షన్లు ఇచ్చింది. సో నెల రోజులు కాల్పుల విరమణ కొనసాగుతుందా లేదా అన్నది కూడా పెద్ద డౌటే. తెలంగాణ, ఏపీ, జార్ఖండ్, ఒడిశా, మహారాష్ట్ర ఇలా రెడ్ కారిడార్ ఏరియాల్లో అగ్రనేతలంతా ఒక్కొక్కరుగా వచ్చి డీజీపీలు, ఐజీలు ఇలా పోలీస్ ఆఫీసర్ల ముందు లొంగిపోతున్నారు. ఇటీవలే తెలంగాణలో డీజీపీ ముందు సుజాతక్క సరెండర్ అయ్యారు. మావోలకు బలగాలపై తిరగబడే పరిస్థితి ఉందా? సో కేంద్ర ప్రభుత్వం సిగ్నల్స్ ప్రకారం చూస్తే మావోయిస్టులు సాయుధ పోరాటాన్ని వదులుకోవడమే మార్గంగా కనిపిస్తోంది. బలగాలపై తిరగబడే పరిస్థితి అసలే లేదు. సామాజిక సమస్యలపై దృష్టి పెట్టి ప్రజా పోరాటాలే చేయడం మార్గం ఉంది. సో ఫైనల్ గా మావోయిస్టు ఉద్యమంలో బిగ్ ట్విస్ట్ వచ్చినట్లైంది. ఆపరేషన్ కగార్ ఎఫెక్ట్ తో కథ మారిపోతోంది. పెద్ద ఎత్తున సరెండర్లు జరుగుతున్నాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు 600 మంది వరకు మావోయిస్టులు అరెస్ట్ అవడం లేదంటే లొంగిపోవడం జరిగాయి. గత 16 నెలల్లో 1600 మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిశారు. సిపిఐ మావోయిస్ట్ పార్టీ సెంట్రల్ కమిటీ పూర్తి సరెండర్‌కు రెడీ అని ప్రకటించడం వెనుక పెద్ద కారణాలే ఉన్నాయి. ఈ ఏడాది 192 మంది ఎన్ కౌంటర్ అయ్యారు. గత 9 నెలల్లో 210 మంది, గత 15 నెలల్లో 400 మంది హతమయ్యారు. 2024 జనవరిలో ఆపరేషన్ కగార్ ప్రారంభమైన తర్వాత మావోయిస్టులు తీవ్ర ఒత్తిడిలో ఉన్నారు. ఎందుకంటే సైనిక బలగాలు డ్రోన్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, లక్ష మంది పారా-మిలిటరీ బలగాలతో హైటెక్ ఆపరేషన్లు చేస్తున్నాయి. దీంతో మావోయిస్టులు ఎక్కడా తలదాచుకోలేపోతున్నారు. వారి జాడను ఈజీగా పసిగట్టేస్తున్నాయి. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్‌లో 31 మంది హతం. 2025 మేలో ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్‌లో 31 మంది మావోయిస్టులు హతమయ్యారు. సో ఇప్పుడు కాల్పుల విరమణ, అలాగే చర్చలు అంటూ మావోలు ప్రతిపాదన పెట్టడం వెనుక భారీ వ్యూహమే ఉందంటున్నారు. ఒక నెల రోజులు ఆపరేషన్ కగార్ ఆగితే.. రీ గ్రూప్ అవ్వొచ్చని, బలపడేలా రిక్రూట్ చేసుకోవడం, అడవుల్లో కాకుండా జనంలో కలిసి తిరగడం ఇలాంటి నయా స్ట్రాటజీల కోసం వ్యవహారం నడుపుతున్నారా అన్నది కూడా డౌట్ ఫుల్ గా మారుతోంది. ప్రస్తుతం మావోయిస్టుల ప్రభావం 40 వేల చదరపు కిలోమీటర్ల నుంచి 18 జిల్లాలకు తగ్గింది. అగ్రనాయకత్వం ఎన్ కౌంటర్ అయింది. ఉమ్మడి ఏపీ ఉన్నప్పుడు మావోలతో చర్చలు జరిగాయి. అయితే అవి విఫలమయ్యాయి. ఆ టైంలో మావోయిస్టులు అఫీషియల్ గా రీగ్రూప్ అయ్యారు. దీంతో కేంద్రం చర్చలకు నో అన్న పాలసీతో ఉంది. సో రెడ్ కారిడార్ అంటే ఛత్తీస్‌గడ్, జార్ఖండ్, ఒడిశా, మహారాష్ట్రలోని అడవి ప్రాంతాల్లో ఇక వైట్ ఫ్లాగ్ ఎగరేయడం ఖాయంగానే కనిపిస్తోంది.

## 22 రోజుల్లో 260 కోట్లు.

హైదరాబాద్, సెప్టెంబర్ 20, ఈ ఏడాది బాక్స్ ఆఫీస్ వద్ద సర్ప్రైజ్ హిట్స్ గా నిల్చినవి చాలానే ఉన్నాయి. కచ్చితంగా సూపర్ హిట్ అవుతుంది అనుకున్న సినిమాలు అట్టర్ ఫ్లాప్ అవ్వగా, అసలు ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన సినిమాలు మాత్రం ఆడియన్స్ మైండ్ బ్లాక్ అయ్యేలా చేశాయి. అలాంటి చిత్రాల్లో ఒకటి 'లోక'. మలయాళం స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నిర్మాతగా వ్యవహరించిన ఈ చిత్రం లో కళ్యాణి ప్రియదర్శన్ ప్రధాన పాత్ర పోషించింది. మలయాళం లో మోహన్ లాల్ సినిమాల రికార్డ్స్ ని కూడా బద్దలు కొట్టిన ఈ చిత్రం 22 రోజులు పూర్తి చేసుకోగా బాక్స్ ఆఫీస్ వద్ద 262 కోట్ల రూపాయిల గ్రాస్ వసూళ్లను రాబట్టినట్టు చెప్తున్నారు ట్రేడ్ విశ్లేషకులు. ఇంత వసూళ్లను రాబట్టిన ఈ సినిమా ఎందుకో తెలుగు వెర్షన్ లో ఇంకా ఎక్కువ వసూళ్లను రాబట్టి ఉంటే బాగుండేది అనిపించింది.ప్రముఖ నిర్మాత నాగవంశీ ఈ చిత్రం తెలుగు వెర్షన్ రైట్స్ ని కొనుగోలు చేశాడు. కేవలం మూడు కోట్ల రూపాయిల పెట్టుబడి తో ఆయన దాదాపుగా నాలుగు కోట్ల 30 లక్షల రూపాయలకు పైగా లాభాలను సొంతం చేసుకున్నాడు. ట్రేడ్ పండితుల అంచనా ప్రకారం ఈ సినిమాకు 15 కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ వసూళ్లు రాగా, 7 కోట్ల 80 లక్షల రూపాయిల షేర్ వసూళ్లు వచ్చాయి. ఇంకా ఎక్కువ వసూళ్లు రావొచ్చు, కానీ ఎందుకో అనుకున్న టార్గెట్ ని చేరుకోలేదు అనిపించింది. తెలుగు లో బిజినెస్ ప్రకారం చూస్తే డబుల్ బ్లాక్ బస్టర్ కానీ, కనీసం 30 కోట్ల షేర్ వచ్చి ఉండుంటే బాగుండేది అని విశ్లేషకుల అభిప్రాయం. ఇక మిగిలిన భాషల్లో వచ్చిన వసూళ్లను ఒకసారి పరిశీలిస్తే కేరళ నుండి 96 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టిన ఈ సినిమా, తమిళ నాడు నుండి 18 కోట్ల

13?, కర్ణాటక నుండి 13 కోట్లు,రెస్ట్ ఆఫ్ ఇండియా నుండి 7 కోట్ల 30 లక్షలు, ఓవర్సీస్ నుండి 112 కోట్ల రూపాయిల గ్రాస్ వసూళ్లు వచ్చాయి. ఓవరాల్ గా ప్రపంచవ్యాప్తంగా 262 కోట్ల రూపాయిల గ్రాస్ వసూళ్లు, 115 కోట్ల రూపాయిల షేర్ వసూళ్లు వచ్చాయి.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు కష్టాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 20, తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలకు సుప్రీం కోర్టు విధించిన గడువు సమీపిస్తోంది. దీంతో స్పీకర్ గడ్డం పసాద్‌కుమార్ వేగంగా ప్రక్రియ చేపడుతున్నారు. తాజా చర్యలు అనూహ్యమైన మలుపును తీసుకొచ్చాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మారిన ఎమ్మెల్యేలపై డిఫెక్షన్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది.

ఈ నేపథ్యంలో స్పీకర్ జారీ చేసిన అదనపు నోటీసులు విచారణ ప్రక్రియను వేగవంతం చేయడం రాజకీయ వర్గాల్లో చర్చలకు దారితీశాయి.2024లో బీఆర్ఎస్‌లోని పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరడంతో ఫిరాయింపు వివాదం మొదలైంది. ఎమ్మెల్యేలు ? పోచారం శ్రీనివాస్ రెడ్డి (బంస్వాడ), కల్యా యాదయ్య (చేవెల్ల), ఎం. సంజయ్ కుమార్ (జగిత్యాల), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల), గుడెం మహిపాల్ రెడ్డి (పటాన్‌చెరు), టి. ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్), అరికేపుడి గాంధీ (సేరిలింగంపల్లి), దానం నాగేందర్ (ఖైరతాబాద్), కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్), తెల్లం వెంకట రావు (భద్రాచలం) ? బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచినా పార్టీ మారారు. బీఆర్ఎస్ నేతలు ఈ మార్పును ఫిరాయింపుగా భావించి చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. స్పీకర్ ఎటూ తేల్చకపోవడంతో గులాబీ నేతలు హైకోర్టు తర్వాత సుప్రీం కోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు జూలై 31, 2025 నాటి తీర్పులో స్పీకర్‌కు మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించడంతో ప్రక్రియ వేగపడింది. ఫిబ్రవరి 2025లో మొదటి నోటీసులు జారీ అయినప్పటికీ, ఎమ్మెల్యేలు తమకు బీఆర్ఎస్‌లోనే ఉన్నామని, పార్టీ మారలేదని సమాధానాలు ఇచ్చారు. ఈ సమాధానాలు బీఆర్ఎస్ నేతలకు పంపబడిన తర్వాత, ఆ పార్టీ తరఫున జగదీశ్ రెడ్డి, కేపీ వివేకానంద, చింతా ప్రభాకర్ వంటి నేతలు రీజాయిండర్లు సమర్పించారు.ఆగస్టు 2025 చివరిలో స్పీకర్ అదనపు నోటీసులు జారీ చేసి, మరిన్ని ఆధారాలు సమర్పించమని ఆరుగురు ఎమ్మెల్యేలు ? సంజయ్, పోచారం, కలె యాదయ్య, తెల్లం వెంకట రావు, కృష్ణమోహన్ రెడ్డి, మహిపాల్ రెడ్డిని ఆదేశించారు. ఈ నోటీసులు డిఫెక్షన్ చట్టం (10వ షెడ్యూల్) ప్రకారం విచారణను లోతుగా చేయడానికి ఉద్దేశించబడ్డాయి. స్పీకర్ అడ్వకేట్ జనరల్, సీనియర్ న్యాయవేత్తల సలహాలతో ఈ చర్య తీసుకున్నారు, ఎందుకంటే మొదటి సమాధానాలు బీఆర్ఎస్ ఫిర్యాదులకు సంతృప్తి చెయ్యలేదు. ఈ అనూహ్య చర్య రెండు కారణాల వల్ల ఆసక్తికరంగా మారింది. ఒకటి, ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న ఫొటోలు, విజ్ఞప్తులు వంటి ఆధారాలు. ఇవి బీఆర్ఎస్‌లోనే ఉన్నాము అనే వాదనను బలహీనపరుస్తున్నాయి.

రెండు, స్పీకర్ ఈ విషయాన్ని సీల్డ్ కవర్‌లో పంపడం వల్ల విచారణ గోప్యతను కాపాడుతూ, రాజకీయ ఒత్తిడిని తగ్గిస్తోంది. బీఆర్ఎస్ నేతలు ఈ ఎమ్మెల్యేలను 'ప్రజల మండేట్‌ను ద్రోహం చేసినవారు'గా విమర్శిస్తున్నారు. ఉప ఎన్నికలకు డిమాండ్ చేస్తున్నారు.మొత్తంగా ఈ పరిణామం కాంగ్రెస్‌కు సవాలుగా మారింది, ఎందుకంటే పది సీట్లు కోల్పోతే అసెంబ్లీ మెజారిటీకి ప్రభావితమవుతుంది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిని 'సాధారణ ప్రక్రియ'గా వర్ణించినప్పటికీ, ఎమ్మెల్యేలు న్యాయ సలహాలతో సమాధానాలు ఇవ్వాలని చెప్పారు. బీఆర్ఎస్ వర్గాలు ఇది 'అనైతిక రాజకీయాలకు' బహిరంగత్వం అని వాదిస్తూ, ఈ కేసు తమ పార్టీకి మార్గదర్శకంగా మారుతుందని ఆశిస్తున్నాయి.

## సర్పంచ్ ఎన్నికలకు బ్రేక్

హైదరాబాద్, సెప్టెంబర్ 20, సర్పంచ్ ఎన్నికల నిర్వహణపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. ఈ నెల 30 లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేమని చెప్పారు. హైకోర్టు ఇచ్చిన తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చించి ఎన్నికల నిర్వహణకు మరింత గడువు కోరుతామన్నారు.సర్పంచ్ ఎన్నికల నిర్వహణపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. ఈ నెల 30 లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేమని చెప్పారు. ఢిల్లీలో మీడియాతో చిట్ చాట్ చేసిన సీఎం.. హైకోర్టు ఇచ్చిన తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చించి ఎన్నికల నిర్వహణకు మరింత గడువు కోరుతామన్నారు. కోర్టు తీర్పు ప్రకారం ముందుకు వెళ్తామన్నారు సీఎం రేవంత్, కాగా సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. అయితే సీఎం తాజా కామెంట్స్ తో ఇప్పట్లో సర్పంచ్ ఎన్నికలు లేవని తెలుస్తోంది. ఎమ్మెల్యేల పార్టీ మార్పుపై సీఎం రేవంత్ రెడ్డి కీలక కామెంట్స్ చేశారు. కండువా కప్పినంత మాత్రాన పార్టీ మారినట్టు కాదు కదా అని సీఎం అన్నారు. ఇవాళ కూడా తాను చాలామందికి కండువాలు కప్పానని, కప్పిన కండువాలో ఏముందో వారికే తెలియదన్నారు. ఎవరింటికైనా వెళ్తే ఏ భోజనం పెడతారో ఎలా తెలుస్తుందని సీఎం ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల వేతనాల నుంచి రూ.5 వేలు ఇప్పటికే బీఆర్ఎస్ కు అన్నారు సీఎం రేవంత్. ఇవన్నీ టెక్నికల్ గా చూసుకుంటే వాళ్ళు ఏ పార్టీలో ఉన్నారో వారికే తెలియాలని సీఎం తెలిపారు. బీఆర్ఎస్ కు 37 మంది ఎమ్మెల్యేల బలం ఉందని అసెంబ్లీ వేదికగా హరీష్ రావు చెప్పారని రేవంత్ అన్నారు.

## కాంగ్రెస్ కు వరుస కష్టాలు
## గులాబీ సమస్యలే శ్రీరామరక్ష

హైదరాబాద్, సెప్టెంబర్ 20, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యల్లో ఉంది. ప్రజా సమస్యలను పరిష్కరిచడంలో అనేక సమస్యలు ఎదుర్కొంటోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్, గ్రూప్-1 రిక్రూట్‌మెంట్, యూరియా కొరత, బీసీ రిజర్వేషన్, పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల ఇష్యూ వంటి సమస్యలు ప్రభుత్వాన్ని వెంటాడుతున్నాయి. ఈ సమస్యలు విద్యార్థులు, ఉద్యోగార్థులు, రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అయితే వారి కోసం పోరాడి వారి మద్దతు పొందాల్సిన ప్రతిపక్షం బీఆర్ఎస్ మాత్రం సైలెంట్ గా ఉంటోంది. రాజకీయ అంశాలపై మాత్రమే ప్రకటనలు చేస్తోంది. ప్రజా సమస్యలపై స్పందించడం మానేసింది. తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ విద్యార్థులకు అందించే రీయింబర్స్‌మెంట్ ఆఫ్ ట్యూషన్ ఫీ పథకానికి సుమారు రూ.8,000 నుండి 10,000 కోట్ల డ్యూస్ చెల్లించలేదు. దీంతో ప్రైవేట్ డిగ్రీ, ఖఊ, ఇంజనీరింగ్ కాలేజీల అసోసియేషన్లు కాలేజీలు మూసివేస్తామని హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. మరో వైపు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పరీక్షల్లో ప్రొసీజరల్ ఇర్రెగ్యులారిటీలు , వాల్యుయేషన్ ఎర్రర్స్ కారణంగా తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 9, 2025న మెయిన్స్ రిజల్ట్స్ , జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను క్యాన్సిల్ చేసింది. 2024 ఫిబ్రవరి నోటిఫికేషన్‌లో 563 పోస్టులకు ప్రిలిమ్స్ పూర్తి చేసిన అభ్యర్థుల మెయిన్స్ ఆన్సర్ షీట్లను మాన్యువల్‌గా రీ-ఎవాల్యుయేట్ చేయాలని ఆదేశించింది.దీనిపై నిరుద్యోగుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. 2025 ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణలో యూరియా కొరత తీవ్ర సమస్యగా మారింది.ఎక్కడ చూసినా రైతుల క్యూలు కనిపిస్తున్నాయి. రైతులకు సరైన సమాచారం ఇవ్వడంలోనూ ప్రభుత్వం విఫలమయింది. తెలంగాణలో బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కోసం 42% రిజర్వేషన్ కూడా సమస్యగా మారింది. కామారెడ్డి డిక్లరేషన్ లో రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చారు.కానీ ఇప్పుడు ఆ హామీని నెరవేర్చలేకపోతున్నారు. ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వచ్చిన అంశంలోనూ ప్రభుత్వం ఇక్కట్లు పడుతోంది. స్పీకర్ అక్టోబర్ 31లోపు నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మేము బీఆర్ ఎస్ లోనే ఉన్నాం, కాంగ్రెస్‌లో జాయిన్ కాలేదు అని ఎమ్మెల్యేలంటున్నారు. అయితే ప్రజల్ని ఎలా మోసం చేస్తారని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోంది. సహజంగా కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత పెరిగితే ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్, కేసీఆర్‌కు అనుకూలతగా మారాలి. కానీ ప్రస్తుతం బీఆరెస్ పార్టీ పై కానీ, కేసీఆర్ పై కానీ అంతగా సానుకూలత రావడం లేదన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది. దీనికి కారణం ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం చేయకపోవడమే. ఇటీవల జగదీష్ రెడ్డి కూడా ఇదే చెప్పారు. తాము ఇంకా ప్రతిపక్ష పాత్ర పోషించడం లేదన్నారు. కాంగ్రెస్ కు ఉన్న ఇలాంటి పరిస్థితిని బీఆర్ఎస్ ఇంకా పూర్తి స్థాయిలో పొలిటికల్ గా బలపడేందుకు ఉపయోగించుకోలేకపోతున్నారు. దానికి కారణం పార్టీ అధ్యక్షుడు ఇంకా బయటకు రాకపోవడం అనుకోవచ్చు. భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాటు తిరుగులేని అధికారం అనుభవించిది. తమ చేతి నుంచి జారిపోదనుకున్న అధికారం జారిపోవడంతో నిరాశ నిస్ప్రహలకు గురైంది. ఇప్పటికీ తేరుకుంటున్న సూచనలు కనిపించడం లేదు. కుటుంబంలో ఎర్పడిన కలహాలు.. కేసీఆర్ ఇంకా బయటకు రాకపోవడం వంటి కారణాలతో బీఆర్ఎస్ నేరుగా ప్రజాభిమానాన్ని పొందలేకపోతోంది. ఇప్పుడు బీఆర్ఎస్ ను కేటీఆర్ నడుపుతున్నారు. అందుకే బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్ర కొత్తగా పోషిస్తోంది. కొత్త మార్గంలో వెళ్తోంది. ఎక్కువగా సోషల్ మీడియాపై దృష్టి కేంద్రీకరిస్తోంది.ఫలితంగా అనుకున్నంత ఎఫెక్ట్ రావడం లేదు.

## సురేఖ,వివేక్ ల పంచాయితీ

అదిలాబాద్, సెప్టెంబర్ 20,తెలంగాణలో ఇద్దరు మంత్రుల మధ్య కోల్డ్ వార్ నడుస్తోంది. తనకు సంబంధం లేని అటవీశాఖ అధికారులతో ఓ మంత్రి సమీక్ష నిర్వహించడం వివాదానికి దారితీసింది. తనకు తెలియకుండా తన శాఖ అధికారులతో మరో మంత్రి సమీక్ష జరపడం ఏమిటని అటవీశాఖ మంత్రి కొండా సురేఖ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు తనకు చెప్పకుండా అటవీ శాఖ అధికారులతో వివేక్ సమీక్ష చేయడంపై ఆమె సీఎంఓకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఉత్తర తెలంగాణకు చెందిన మంత్రి వివేక్ తన నియోజవర్గంలోని అటవీ భూముల మీదుగా వెళుతున్న రహదారులకు అటవీ క్లియరెన్స్, పోడు భూముల సమస్యలపై అటవీశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉపాధి, గనుల శాఖ మంత్రికి అటవీ శాఖతో సంబంధమేంటని కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై అటవీ శాఖ అధికారులపై మంత్రి మండిపడినట్లు తెలిసింది.చెన్నూరు నియోజకవర్గంలోని పోడు భూములకు సంబంధించి కొన్నిరోజుల క్రితం సచివాలయంలో వివేక్ సమీక్ష నిర్వహించినట్లు తెలిసింది. పీసీసీఎఫ్ సువర్ణ, ఆ సమీక్ష నిర్వహించిన మంత్రికి చెందిన జిల్లా కలెక్టర్, అటవీ శాఖ అధికారులు ఆ సమావేశంలో పాల్గొన్నట్లు తెలిసింది. ఈ విషయం మంత్రి కొండా సురేఖకు తెలియడంతో ఆమె అసహనానికి గురయ్యారు. -- మంత్రి కొండా సురేఖకు చెప్పకుండా సమీక్ష చేయడంతో వివాదం నెలకొంది. అటవీ శాఖ హెచ్ఓడీగా ఉన్న పీసీసీఎఫ్‌ను నేరుగా పిలవడమంటే మొత్తం శాఖకు సంబంధించిన ఉన్నతాధికారినే పిలిచినట్టు అవుతుందని కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. జిల్లా, నియోజకవర్గానికి సంబంధించిన అంశాలైతే అక్కడి అధికారులను మాత్రమే సమావేశానికి పిలవాల్సిందని కొండా పేర్కొన్నట్టు సమాచారం. దీనిపై ఆమె సీఎం కార్యాలయానికి ఫిర్యాదు చేయడంతో వివాదం మరింత ముదిరింది. మరోవైపు సదరు మంత్రి మాత్రం తన నియోజకవర్గానికి సంబంధించిన అటవీ అంశాలు కావడం మూలంగానే ఆ అధికారులతో మాట్లాడానని వివేకా అన్నట్లు సమాచారం. మరోవైపు మంత్రి కొండా సురేఖ కాలుష్య నియంత్రణ బోర్డు అధికారుల తీరునూ తప్పుబట్టారు. కాలుష్య నియంత్రణ బోర్డుకు సంబంధించిన సమీక్షకు హాజరైన అధికారులు, సరిగా వివరాలు ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు అటవీ శాఖ ఉన్నతాధికారుల తీరుపైనా కొండా సురేఖ మండిపడటం చర్చనీయాంశంగా మారింది. కాగా -- సీఎం రేవంత్ దగ్గర పంచాయతీకి ఫుల్‌స్టాప్ పడే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది

## అల్పపీడనం ముప్పు.. అతిభారీ వర్షాలకు అవకాశం

తెలుగు రాష్ట్రాలకు అల్పపీడనం ముప్పు పొంచి ఉందని వాతావరణ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అది తుఫానుగా మారే అవకాశమూ ఉందని అంచనా వేశారు. సెప్టెంబర్ 25 నుంచి 28 వరకు ఉత్తరాంధ్రతో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. రెండు రోజుల్లో ఈ అల్పపీడనంపై పూర్తి అవగాహన వస్తుందని చెప్పారు.

# వై ఎస్ భారతి పై నిరాధార ఆరోపణలు తగవు : ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి.



**హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):** కూటమి ప్రభుత్వం, ఆ ప్రభుత్వానికి సహకరిస్తూ కొన్ని మీడియా సంస్థ లు వై ఎస్ భారతి పై నిరాధార ఆరోపణలు చెయ్యడం తగదని వై ఎస్ ఆర్ సి పి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి అన్నారు.సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ


ఎపి ప్రజలు కష్టాల్లో ఉన్నారని,కూటమి ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు.పేదవిద్యార్థి వైద్య విద్య ను అందించేందుకు వైసీపీ ప్రభుత్వం మెడికల్ కాలేజీలు తెచ్చిందని,అలాంటిది మెడికల్ కాలేజీలను అంగట్లో పెట్టి అమ్ముతున్నారన్నారు.రైతులకు 25 వేల ఆర్థిక సహాయం అన్నారు.కనీసం ఇలాంటి ఒక హామీ ఇచ్చమన్న విషయం కూడా కూటమికి గుర్తు లేదన్నారు.ఫీజు రీఎంబర్స్ మెంట్ నిధులు విడుదల చేయకపోవడం తో విద్యాసంస్థలు నడపలేని పరిస్థితి ఉందన్నారు.ఎపి లో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు.జగన్మోహన్ రెడ్డి పై విష ప్రచారం చేయడమే కూటమి ఏజెండాగా పెట్టుకున్నారని తెలిపారు.జగన్మోహన్ రెడ్డి బంధువు అనిల్ రెడ్డి లిక్కర్ స్కాం లో ఉన్నాడండూ కూటమి ప్రభుత్వం లీకులు ఇస్తుందని,ఒక వ్యక్తి దగ్గర నుంచి తీసుకున్న నోట్ల పై పెద్ద డ్రామా చేసారని,కోర్ట్ ఆ డబ్బులు పక్కన పెట్టి ఆధారాలు సేకరించాలంటే ఎందుకు బయపడ్డారని తెలిపారు.ఎపీ లో యూరియా కొరత తీవ్ర స్థాయిలో ఉందని,కూటమి ప్రభుత్వం పలుకుబడి అంతా వైసీపీ నేతల పై కక్ష్య సాధింపు చర్యల కోసం వాడుతున్నారు.వైఎస్ భారతి కి రెండు కంపెనీ లలో వాటాలున్నాయని ఒక పత్రిక (ప్రజాపాలన కాదు) లో రాసారని,దీన్ని ఆ పత్రిక యాజమాన్యం నిరూపిస్తారా అని ప్రశ్నించారు. నిరూపించకపోతే పరువునష్టం దావా వేస్తామని తెలిపారు.వైఎస్ భారతి నిరాడంబరంగా జీవిస్తుందని, స్వచ్ఛంద సంస్థ లకు ఎంతో సహాయం చేస్తుందని తెలిపారు.

# న్యాయవాది పేరుతో మోసం చేశాడు ఆదుకోండి : ప్రభుత్వానికి బాధితుల విజ్ఞప్తి.



**హైదరాబాద్ (ప్రజాబలం ప్రతినిధి):** తమ వద్ద నుండి డబ్బులు తీసుకొని కేసు వెయ్యకుండా ఇబ్బందులు పెట్టడమే కాకుండా ప్రశ్నించినందుకు తమపైనే దూషణలకు దిగుతూ బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఒక న్యాయవాదిపై బాధితులు రత్న కుమారి, కొమ్మనాపల్లి గణపతి రావులు ఆరోపించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రత్న కుమారి,గణపతి రావు లు మాట్లాడుతూ తమకు సంబందించిన కేసుల విషయంలో తాను న్యాయస్థానంలో కేసును వాదిస్తానంటూ డబ్బులు తీసుకొని నమ్మబలికాడని,తీరా కేసు వేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, ఆయనపై ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ లో ఫిర్యాదు చేస్తే అతని మెంబర్ షిప్ తొలగించారని, ప్రస్తుతం అతను ఎవరికి కనిపించకుండా తిరుగుతున్నాడని, తాము నలుగురం ఇరవై లక్షలు నష్టపోగా, మొత్తం ఆయన బాధితులందరు దాదాపు పది కోట్ల వరకు నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రమణి,శేషు తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి ఏరియాను సందర్శించిన డి.వి సుబ్రహ్మణ్యం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 20** సింగరేణి కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్, జనరల్ మేనేజర్ (కొత్తగూడెం) డి.వి సుబ్రమణ్యం శనివారం మందమర్రి ఏరియాలో పర్యటించారు. ఈ సందర్భంగా మందమర్రి ఏరియా జి.ఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జి.ఎం ఎన్. రాధాకృష్ణ ఏర్పాటు చేసిన సమావేశంలో డి.వి సుబ్రహ్మణ్యం. జనరల్ మేనేజర్, కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్, కొత్తగూడెం ఈనెల 30 వ తేదీన పదవి విరమణ పొందబోతున్న సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ జి.ఎం ఆఫీస్ హెచ్.ఓ. డీ లు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారికి పదవి విరమణ అనివార్యం అని అన్నారు, పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సంతోషంగా వారి జీవనం జరగాలని వారు అన్నారు, సింగరేణిలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డీజీఎం (ఈ అండ్ ఎం) బాలాజీ భగవతి జ, కేకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూశంకరయ్య, డి.జి. ఎం వర్క్ షాప్ దూప్ సింగ్, ఎస్.ఇ ఐ.ఇ.డి కె.కిరణ్ కుమార్, డీ.జీ.ఎం ఎఫ్ అండ్ ఎ ఆర్.వి.ఎస్.ఆర్.కె ప్రసాద్, పర్చేస్ అధికారి బాబు, క్వాలిటీ అధికారి ప్రదీప్, ఐ.టి డివై మేనేజర్ రవి, ఏరియా సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్లు పెంచాలని కమిషనర్ కు వినతి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 20**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ తుంగపిండి రాజలింగు ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం పెన్షన్ల పెంపుదలలో విఫలమైందన్నారు. వికలాంగులకు 4 వేల నుండి 6 వేలకు పెన్షన్ పెంచుతానని, మరియు వృద్ధులకు, వితంతువులు, నేత, చేనేత కార్మికులకు 2 వేల నుండి 4 వేల రూపాయల నగదును పెన్షన్ పెంచుతానని మాట ఇచ్చిన రేవంత్ సర్కార్ మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేసారు. అనంతరం కి మెమరండం అందించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి పట్టణ అధ్యక్షులు రామ్ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి జీడి సారంగం మాదిగ, పట్టణ అధ్యక్షులు చిలుముల రాజు మాదిగ, సిరికొండ రవి మాదిగ, కాంపెల్లి కుమార్ మాదిగ, రవి మాదిగ వృద్ధులు పెన్షన్ దారులు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవుడు మాజీ గ్రంథాలయ చైర్మన్ ఎస్ కొండల్ రెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 20 ( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా :** మర్పల్లి / పిలిస్తే చాలు నేనున్నానంటూ ముందుకు వచ్చి సహాయం చేసే గొప్ప గుణం ఉన్న వ్యక్తి వికారాబాద్,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సనగారి కొండల్ రెడ్డి ఎందరో విద్యార్థులకు కోచింగ్ సెంటర్స్ పెట్టి విద్యాభ్యాసం కొనసాగించి పై చదువులకు ప్రిపేర్ చేయించినటువంటి గొప్ప వ్యక్తి విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసే వ్యక్తి మండల స్థాయి వరకే కాకుండా జిల్లా స్థాయి వరకు కూడా విద్యార్థుల చదువు విషయంలో మంచి తర్ఫీదు పొందినటువంటి వారిచేత నాణ్యమైన విద్యను అందించిన గొప్ప మనసున్న వ్యక్తి ఈనాడు అనేకమంది విద్యార్థులు పై చదువులకు వెళ్లి మంచి ఉద్యోగాల్లో రాణిస్తున్నారు గ్రామాలలో శుభకార్యాలు కానీయండి అశుభ్ర కార్యాలు కానీయండి ప్రతి విషయంలో వారు ఆర్థిక సహాయం చేసే వ్యక్తిగా వారు ప్రజల ఆశీస్సులు దేవుని ప్రేమను బట్టి వారు అంచులంచెలుగా ఎదుగుతూ ఉన్నారని చెప్పుకోవచ్చు కొందరు పై స్థాయికి వెళ్లిన తర్వాత దిగువ ఉన్న వారిని మర్చిపోతారు కానీ చిన్ననాటి స్నేహితులతో కానీ పెద్దలతో గాని యువకులతో గాని ఎంతో ప్రేమ గా ఆప్యాయంగా ఉంటారు వారు ఒకే మాట అంటుంటారు అప్పుడప్పుడు కష్టాల్లో ఉన్నటువంటి వారికి మనం సహాయం చేస్తే మనకు దేవుడు మంచి ఆశీర్వాదకరంగా నిలబెడతాడని అంటూ ఉంటాడు ఆయన నిత్యజీవితంలో ఎవరి నుండి ఏమి ఆశించినటువంటి గొప్ప వ్యక్తి వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల్ పంచలింగాల్ గ్రామంలోవారు జన్మించడం అదృష్టంగా భావిస్తున్నామని సంతోషం వ్యక్తపరుస్తున్నా ప్రజలు ఎస్ కే ఆర్ ట్రస్ట్ ద్వారా నోట్ బుక్స్ పెన్నులు కంపాస్ బాక్సులు ఇలా అనేక విధాలుగా వారు సహాయం చేస్తూ ఉంటారు ఎంతోమందికి వారు కంపెనీలో జాబ్స్ ఇచ్చి వారి కుటుంబాల్లో చిరునవ్వు చూస్తున్న గొప్ప వ్యక్తి మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సన్నగారి కొండల్ రెడ్డి అని చెప్పవచ్చు అని ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తున్నారు

# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు




**రాజన్న సిరిసిల్ల జిల్లా ,సెప్టెంబర్ 20 (ప్రజాబలం ప్రతినిధి)**మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నెహ్రూనగర్,సిరిసిల్లలో ఈరోజు ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బతుకమ్మ విశిష్టతని, ప్రాధాన్యతను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. గణేష్ వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు , ఉపాధ్యాయినీలు బతుకమ్మలను పేర్చి ఉత్సాహంగా పాడి,ఆడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వాసాల హరిప్రసాద్,నందిని, లావణ్య, రజని, ప్రవళిక,చందన,కరుణ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గొర్రె కాపర్ల సమస్యలపై మంత్రిని కలిసిన గుంట శ్రీశైలం



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 20:తెలంగాణ రాష్ట్ర గనులు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని మంచిర్యాల జిల్లా కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం హైదరాబాద్ లో తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా గొర్రె కాపర్ల సమస్యలపై మరియు అటవీ అధికారులు అడివిలోకి గొర్రెల ప్రవేశానికి నిరాకరించడంతో గొర్రెకాపర్లు పడుతున్న ఇబ్బందులను మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్ళినట్లు ఆయన తెలిపారు. ఈవిషయమై మంత్రి స్పందించి వెంటనే మంచిర్యాల డి.ఎఫ్.ఓ కి కాల్ చేసి గొర్రె కాపర్ల విషయంలో ఫారెస్ట్ అధికారులు సానుకూలంగా ఉండాలని ఆదేశించారు. మంచిర్యాల జిల్లాలో కురుమ సంఘము భవనానికీ స్థలం కావాలని కోరగా సానుకూలంగా స్పందించి కలెక్టర్ తో మాట్లాడి స్థలం ఇవ్వడానికి కృషి చేస్తానని తెలిపారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి వివేక్ వెంకటస్వామికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట మందమర్రి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంద తిరుమల రెడ్డి, యువ నాయకులు వెల్ది సాయికృష్ణలు ఉన్నారు.

# పూలనే పూజించే పండుగకు వేళాయె నేటి నుంచి బతుకమ్మ వేడుకలు ప్రారంభం

## సంప్రదాయ బతుకమ్మ ఉత్సవాలకు గ్రామాలు.. పట్టణాలు సిద్ధం
## గౌరమ్మను కొలువనున్న ఆడపడుచులు
## ప్రపంచ దేశాలలో ఎక్కడా లేని ప్రత్యేక పండుగ
## అధికారయంత్రాంగం ఆద్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు

**రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ – 20 (ప్రజాబలం ప్రతినిధి)**పపంచ దేశాలలో ఎక్కడా లేని విదంగా కేవలం తెలంగాణ రాష్ట్రం లో మాత్రమే జరుపుకునే ప్రత్యేక పండుగ బతుకమ్మ పండుగ పూలనే పూజించే పండుగకు రాజన్న సిరిసిల్ల జిల్లా లో సర్వం సిద్ధమవుతోంది ఊరూరా పట్టణాల్లో బతుకమ్మ వేడుకలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. సాంప్రదాయ వేడుకలకు అధికార యంత్రాంగం ఆద్వర్యంలో ఏర్పాటులు జరుగుతున్నాయి. గౌరమ్మను కొలవనున్న ఆడపడుచులు.తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ పండుగకు వేళ అయింది. ఈ నెల 21 వ తేదీన భాద్రపద మాసం అమావాస్య నుంచి దుర్గాష్టమి వరకు బతుకమ్మ సంబురాలు నిర్వహించనున్నారు. ఈసారి ఉత్సవాలను ఘనంగా చేపట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ బతుకమ్మనే తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసింది. తెలంగాణ ప్రజలకు ఆరాధ్య దైవంగా కలకాలం నిలిచిపోయింది. ప్రతి గ్రామం, ప్రతి పట్టణంలోని వాడవాడనా బతుకమ్మ పాటలతో హోరెత్తనున్నాయి. చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలంతా ఆడి పాడి గౌరమ్మను పూజించనున్నారు.

నేటి నుంచి దసరా వరకు వేడుకలకు వేదిక కానున్నాయి.

బతుకమ్మ పండుగకు ప్రభుత్వం ఘనంగా ఏర్పాట్లు

బతుకమ్మ పండుగ కోసం ప్రభుత్వ అధికార యంత్రం ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణాలతో పాటు ఆయా గ్రామాల్లో అధికారులు సిబ్బంది బతుకమ్మ ఘాట్ల వద్ద సౌకర్యాలు కల్పిస్తున్నారు. సిరిసిల్ల మానేరు తీరంలోని బతుకమ్మ ఘాటు వద్ద ఉన్న నీటిని నింపుతున్నారు. అలాగే మొరం పోయించి చదును చేయించే ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. వేములవాడ పట్టణంలోని మూలవాగు వద్ద అలాగే ఇతర చోట్ల ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఆయా గ్రామాల్లో అధికారుల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ముగిసిన సిట్ సోదాలు

అమరావతి ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ అధికారులు సోదాలు ముమ్మరం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హైదరాబాద్, చెన్నైలో చేపట్టిన సోదాలు ముగిసినట్లు అధికారులు ప్రకటించారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పెద్దనాన్న కుమారుడు వైఎస్ అనిల్ రెడ్డి కార్యాలయాల్లో సమారు 7 గంటల పాటు సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. హైదరాబాద్, కొండాపూర్లోని వైఎస్ అనిల్ రెడ్డి కంపెనీలో సోదాలు చేసి.. హార్డ్ డిస్కు, కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే.. అనిల్ రెడ్డికి సంబంధించి చెన్నైలో 9 ప్రాంతాల్లో నిర్వహించిన సోదాలు కూడా ముగిసినట్లు అధికారులు వివరించారు.

## ఈనెల 22న దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కాలేజీలో ఫ్రెషర్స్ డే






**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 20 (ప్రజాబల** దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో 22వ తేదీన జరగనున్న ఫ్రెషర్స్ పార్టీకి శుభారంభం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు నూతన విద్యార్థులకు అద్భుతమైన స్వాగత వేదికను సిద్ధం చేసి స్నేహపూర్వక వాతావరణంలో ఫ్రెషర్స్ పార్టీ జరపబోతున్నట్లు తెలియజేశారు కార్యక్రమంలో భాగంగా ఫ్రెషర్స్ పార్టీకి సంబంధించిన ప్రత్యేక ఫ్లెక్స్‌ను ఆవిష్కరించడం విశేషం ఈ వేడుకలో కళాశాల అధిపతి మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ డి. కిరణ్ పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తమని కళాశాల విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాలలోనూ ముందంజలో ఉండాలని సూచించారు అలాగే ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చైతన్య విభాగాధిపతులు ఏవో చిరంజీవి, ప్రియాంక మానస రాజ్ సోమశేఖర్ నవీన్, వెంకటరావు శ్రావణి రేహమతి సాదిక్ పుల్లయతో పాటు ఇతర అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఫ్రెషర్స్ మరియు సీనియర్స్ కలిసి ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వేడుకగా ఆర్జేసి ఫ్రెషర్స్ డే
## ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 20 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేట్ పరిధిలో గల స్థానిక ట్రంక్ రోడ్ ప్రాంతంలో గల ఆర్జేసి డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుక విద్యార్థుల కేరింతల మధ్య స్థానిక ఎం.బి. గార్డెన్స్ లో శనివారం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్నిప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాని సాధన కోసం ప్రణాళిక ప్రకారం ముందుకు సాగితే దేనినైనా సాధించ వచ్చన్నారు.ఖమ్మం నగరం





లో గత 26 సంవత్సరాల క్రితం ప్రారంభించిన తమ కళాశాల అనేక విజయాలు సాధించిందన్నారు ఈ ప్రస్థానంలో బీకాం లో యూనివర్శిటీ గోల్డ్ మెడల్ సాధించిన ఘనత తమకే దక్కుతుం దన్నారు.అదేవిధంగా గత సంవత్సరం కూడా తమ కళాశాల రెండు గోల్డ్ మెడల్స్ ను సాధించినట్లు తెలిపారు ఇది తమకు ఎంతో గర్వ కారణం అన్నారు తమ కళాశాల ప్రారంభించిన నాటి నుండి 25వేల మంది విద్యార్థులు ఉత్తీర్ణులై య్యారని,వారంతా వివిధ రంగాలలో స్థిర పడినట్లు తెలిపారు.కళాశాలలో విద్యను అభ్యసించి సైంటిస్టులు గా, బ్యాంకర్లు గా ప్రభుత్వ ఉద్యోగులు గా, క్రీడాకారులుగా, కళాకారులుగా దేశ, విదేశాల్లో స్థిర పడిన వారు ఎంతో మంది ఉన్నారని తెలిపారు. ఇది తమకు గర్వకారణం అని పేర్కొన్నారు.అదేవిదంగా వరుసగా రెండు సంవత్సరాల పాటు యూనివర్శిటీ గోల్డ్ మెడల్స్  సాధించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. అంతే కాకుండా తమ కళాశాలలు సామాజిక కార్య క్రమాలలో కూడా అగ్రభాగాన ఉంటాయన్నారు. ఈ అంశాలకు అంకిత భావం, అనుభవం ఉన్న తమ అధ్యాపకులే కారణమన్నారు విద్యార్థులు చదువును ఇష్టపడి చదివితే దేనినైనా సాధించ వచ్చు అని అన్నారు పేదరికం తెలివి చదువుకి అడ్డు కానే కాదు అన్నారు. నిరుపేద కుటుంబాలవారు ఎంతోమంది విద్యార్థులు ఐఎఎస్ లుగా,ఇతర ఉన్నత అధికారులు గా స్థిర పడ్డారని తెలిపారు.దీనికి పట్టుదల తో కూడిన కృషే కారణమని తెలిపారు ప్రస్తుత సంవత్సర%శీ% విద్యా ర్థులు కూడా ఆ ఒరవడి ని కొనసాగించి జీవితంలో స్థిర పడి తల్లిదండ్రుల కలలు నెరవేర్చే వారీగా తయారు కావాలని సూచించారు. విద్యార్థులు చదువుకునేందుకు తన సహాయ సహకారాలు ఎల్ల వేళలా ఉంటాయని స్పష్టం చేశారు.చివరగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన క్లాసికల్ వెస్టన్ బ్రేక్ గ్రూప్  సోలో తదితర డ్యాన్సులు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో ఆర్జేసి డిగ్రీ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఏ.లింగయ్య ఎస్. లక్ష్మీపతి డిగ్రీ ఇంచార్జీ ఆంజనేయులు లతో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు

## శ్రీనగర్ స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు









**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 20 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్లోగల స్థానిక శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో పూల పండుగ అయిన బతుకమ్మ వేడుకలను తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ఆడపిల్లలు బతుకమ్మ ఆటపాటలతో సాంస్కృతిక కళలతో మహంకాళి అమ్మవారి వేషాధారణలతో కనులవిందుగా ప్రకృతి పరవసించేలా సంబరాలు అంబరాన్నంటేలా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికే ప్రత్యేకమైన ఈ పండుగను ప్రాచీన కాలం నుండి సాంప్రదాయకంగాజరుపుకుంటున్నామని, తెలంగాణలో అన్ని కుటుంబాలలోని ఆడపడుచులు వారి అన్నదమ్ములు కలకాలం ఆనందంగా జీవించాలని కోరుతూ తంగేడూ, బంతి, చేమంతి ఇంకా వివిధ రకాల పూలను బతుకమ్మగా పేర్చి గౌరమ్మను ప్రతిష్టించి 9 రోజుల పాటు జరుపుకునే పండుగ అని తెలియజేస్తూ కామ క్రోద లోభ మధ మోహ అహంకారం మాత్సర్య అసూయ చిత్తం మానస్ వంటి చెడు లక్షణాలు ప్రతి మనిషి దూరం చేసుకొని మంచివైపు నడవాలంటూ చెడుపై మంచి సాధించిన విజయానికి సూచికగా విజయదశమిని జరుపు కుంటున్నామంటూ స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్ మన సంస్కృతి సంప్రదాయాలు పాటిస్తూనే నూతన ఆవిష్కరణలకు విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించుటకు చక్కటి ప్రణాళికలను సిద్దంచేసి ఆచరిస్తుందంటూ బతుకమ్మలతో వచ్చి అలరించినవిద్యార్థినులను ఉపాధ్యాయినిలను మరియు తల్లిదండ్రులను అభినందిస్తూ అందరికి బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో స్కూల్ డైరక్టర్ కొండా కృష్ణవేణి పాల్గొని మాట్లాడుతూ ఆడపిల్లలందరూ ప్రకృతిలోని తీరొక్కపూలను తెచ్చి మహాలయ అమావాస్య మొదలుకొని 9 రోజులు సద్దుల బతుకమ్మతో తెలంగాణ పూల పండుగ జరుపుకుంటూ రకరకాల పిండి వంటలను ప్రసాదాలుగా చేస్తూ తెలంగాణ సంస్కృతిని, గొప్పతనాన్ని తెలియజేస్తూ కుటుంబమంతా కలకాలం సుఖసంతోషాలతో ఉండాలని గౌరమ్మను పూజిస్తూ జరుపుకునే పూలపండుగ, ప్రకృతిపండుగ ఆడపడుచుల కేరింతల పండుగ బతుకమ్మ పండుగని తెలియజేస్తూ అందరికి బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.వి.ఆర్.మురళీమోహన్ ఉపాధ్యాయులుమరియుఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## రక్తదానం చేయండి ప్రాణదాతలు అవ్వండి
## లక్షెట్టిపేట మరియు దండేపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20** : రేపు మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు జన్మదిన సందర్భంగా మంచిర్యాల నియోజకవర్గంలక్షెట్టిపేటలోని ఎస్ పి ఆర్ గార్డెన్ లోలక్షెట్టిపేట,దండేపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని ప్రశంసా పత్రాలను అందజేసిన మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు సురేఖమ్మ మాట్లాడుతూ...రేపు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట మున్సిపల్, లక్షెట్టిపేట,దండేపల్లి తాజా మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు,మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సెప్టెంబర్ 23 లోపు ఎస్.ఐ.ఆర్ సన్నదత పనులు పకడ్బందీగా పూర్తి చేయాలి – జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
## స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్  పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్





**రాజన్న సిరిసిల్ల జిల్లా సెప్టెంబర్-20:(ప్రజాబలం ప్రతినిధి)**సెప్టెంబర్ 23 లోపు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్ ) సన్నద్దత పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్  పై  శనివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్  డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రోఫార్మా ప్రకారం ఎస్.ఐ.ఆర్ సన్నద్దత  రిపోర్టు తయారు చేయాలని, ఎస్.ఐ.ఆర్ సంబంధించి డెస్క్ వరకు సెప్టెంబర్ 23 నాటికి పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా ప్రస్తుత ఓటర్ జాబితా, 2002 ఎస్.ఐ.ఆర్ లో ఉన్న ఓటర్ల కామన్  డెటాతో కెటగిరి ఏ,  2002 ఎస్.ఐ.ఆర్ లో నమోదు కాకుండా 1987 కంటే ముందు జన్మించిన ఓటర్లతో కేటగిరి బి,  పుట్టిన సంవత్సరం 1987 నుంచి 2004 మధ్యలో ఉంటే కేటగిరి సి,2004 తర్వాత ఉంటే కేటగిరి డీ కింద పరిగణించి బూత్ స్థాయి అధికారులు రిపోర్టును సెప్టెంబర్ 23 లోపు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు .ఈ సమావేశంలో సిరిసిల్ల వేములవాడ రెవిన్యూ డివిజనల్ అధికారులు వెంకటేశ్వర్లు రాధాబాయి అన్ని మండలాల తాసిల్దారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జి.ఎం రాధాకృష్ణను కలిసిన మున్సిపల్ కమీషనర్ రాజలింగు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 20:**మందమర్రి ఏరియా నూతన జనరల్ మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన ఎన్. రాధాకృష్ణని శనివారం మందమర్రి మున్సిపల్ కమీషనర్ తుంగపిండి రాజలింగు జి.ఎం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసారు. స్థానిక సమస్యలపై ఇరువురు చర్చించుకున్నారు.

## ప్రభుత్వ నిషేదిత ఎండు గంజాయి,ఆల్ప్రాజోలం కాల్చివేత

## సంగారెడ్డి జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్సినిరేషన్.

**583-కిలోల ఎండు గంజాయి, 1.777 కిలోల ఆల్ప్రాజోలం, 980 గ్రాముల యం.డి.యం.ఎ ను ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా దహనం**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లలో యన్.డి.పి.యస్. చట్ట ప్రకారం నమోదైన 20 కేసులలో సీజ్ చేయబడిన ప్రభుత్వ నిషేధిత 583-కిలోల ఎండు గంజాయి, 1.777 కిలోల ఆల్ప్రాజోలం, 980 గ్రాముల యం.డి.యం.ఎ ను చట్ట ప్రకారం కోర్టు అనుమతి తీసుకుని, జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నాడు సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారం పారిశ్రామిక వాడలలోని మెడికేర్ పరిశ్రమలో ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ దహనం చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ తెలియజేశారు,ఈ సందర్భంగా ఎస్పీ



మాట్లాడుతూ యన్.డి.పి.యస్. యాక్ట్ లోని నియమనిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న ప్రభుత్వ నిషేదిత ఎండు గంజాయి,ఆల్ప్రాజోలం, యం.డి.యం.ఎ ను దహనం చేయడం జరిగిందని అన్నారు,కొందరు అక్రమార్జనలో భాగంగా అక్రమ ఆల్ప్రాజోలం తయారీ,గంజాయి సాగు,విక్రయిస్తూ పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి లాగుతున్నారని అన్నారు,జిల్లాలో అసాంఘీక, చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలను అరికట్టడానికి జిల్లాలో స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ టిమ్స్ జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ దాడులు చేపట్టడం జరిగిందని అన్నారు,జిల్లాలో ఎవరైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలను విక్రయించి, సరఫరా చేసినా, లేదా సాగు చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు,ఈ డ్రగ్ డిస్పోజల్ కార్యక్రమంలో ఎస్పీ వెంబడి సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్యగౌడ్,పటాన్ చెర్వు డిఎస్పీ ప్రభాకర్, వర్టికల్ డిఎస్పీ సురేందర్ రెడ్డి, మెడికేర్ ఎన్విరాన్‌మెంటల్ పరిశ్రమ మేనేజర్ శివారెడ్డి, డీసిఆర్బీ ఇన్స్పెక్టర్ బి.రమేష్, ఎస్-న్యాబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్,పటాన్ చెర్వు ఇన్స్పెక్టర్ వినాయక్ రెడ్డి, భానూర్ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, సంబంధిత ఎస్.హెచ్.ఓ. లు ఉన్నారు.

## నన్హీపరీ లిటిల్ మిస్ ఇండియా 2025 తెలంగాణ ఆడిషన్స్ విజయవంతం




కళింగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (కిట్) ఫౌండర్, కిట్ డీమ్డ్ యూనివర్సిటీ వ్యవస్థాపకుడు, ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ స్థాపకుడు, విద్యావేత్త, సామాజికవేత్త, మాజీ ఎంపీ ప్రొఫెసర్ అచ్యుత సామంత ఆధ్వర్యంలో బాలికల సాధికారత, విద్య, ప్రతిభావికాసం కోసం 25 ఏళ్లుగా నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మక వేదిక 'నన్హీ పరీ లిటిల్ మిస్ ఇండియా' ఈ ఏడాది దేశంలోని అన్ని రాష్ట్రాల్లో జరుగుతున్నాయి.

'నన్హీ పరీ' పోటీ ప్రధాన ఉద్దేశ్యం, 13%-%15 ఏళ్ల బాలికల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం మాత్రమే కాదుబీ వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, స్వీయ విశ్వాసం, ప్రతిభను ప్రేరేపించడం, భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో ధైర్యంగా ఎదుర్కోవడంలో నైపుణ్యం కల్పించడం. ప్రతిష్ఠాత్మక ఫినాలే ప్రతి సంవత్సరం డిసెంబర్‌లో భువనేశ్వర్‌లో కిట్‌లో నిర్వహించబడుతుంది, దానికి ముందుగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఆడిషన్స్ నిర్వహిస్తారు. ఈ ఏడాది ఈ పోటీ 25వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది.

తెలంగాణ ఆడిషన్స్

డిసెంబర్‌లో జరగబోయే ఫైనల్స్ కోసం తెలంగాణ రాష్ట్ర ఆడిషన్స్ సెప్టెంబర్ 20న హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయంలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఆంధ్ర తెలంగాణ రాష్ట్రంలోని పలు పాఠశాలల నుండి విద్యార్థినులు రిజిస్టర్ అయ్యారు. ఆడిషన్స్ మూడు రౌండ్లుగా సాగింది: ఇంట్రడక్షన్, టాలెంట్ ప్రదర్శన, జడ్జీస్ రౌండ్. కచ్చితమైన అంచనాలతో, 36 మంది అభ్యర్థులు ఆడిషన్స్‌లో పాల్గొన్నారు. అందులోనుంచి ఇద్దరు ప్రతిభావంతులైన యువతులు ఫైనల్స్‌కు ఎంపిక చేయబడతారు.. వీరు డిసెంబర్‌లో భువనేశ్వర్‌లో జరిగే గ్రాండ్ ఫినాలేలో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రాతినిధ్యం వహిస్తారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని కళా, సాంస్కృతిక, మీడియా రంగాలకు చెందిన ప్రముఖులు జడ్జీలుగా వ్యవహరించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ డా. గుమ్మడి వి. వెన్నెల ప్రత్యేక అతిథిగా పాల్గొని, పోటీలో పాల్గొన్న బాలికలను అభినందిస్తూ, వారి ప్రతిభను మరింత మెరుగుపరచాలని ప్రోత్సహించారు.

"కిట్ నన్హీ పరీ" వేదిక, యువతీ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే కాక, వారి ఆత్మవిశ్వాసం, స్వీయ విశ్వాసాన్ని పెంపొందించడానికి ప్రత్యేక అవకాశాన్ని ఇస్తుంది. వివిధ సంస్కృతులు, ప్రతిభలు, వ్యక్తులతో పరిచయం కల్పిస్తూ, ప్రపంచస్థాయి వేదికలపై తమ ప్రతిభను ప్రదర్శించడానికి అవకాశం ఇవ్వడం ఈ పోటీ ముఖ్య లక్ష్యం. అలాగే, ఇది ఇతర టీనేజర్లకు స్ఫూర్తినిస్తూ, భవిష్యత్తులో ప్రపంచాన్ని ధైర్యంగా ఎదుర్కోవడానికి ప్రేరణనిస్తుంది. అంతేకాక, మన సాంస్కృతిక మూలాలను మరువకుండా, మన సాంప్రదాయాలను సమ్మేళనంలో ముందుకు తీసుకువెళ్ళడానికి ఈ వేదిక ముఖ్యమైన అవకాశాన్ని అందిస్తోంది.

## వేములవాడలో స్థిరాస్తి వ్యాపారి గొంతు కోసి దారుణ హత్య.

## అనుమానితులపై కేసు నమోదు, దర్యాప్తు ప్రారంభం, అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** శనివారం రోజున సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన సిరిగిరి అనిలా అను ఆమె వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు ఇవ్వడం జరిగింది. తన భర్త అయిన సిరిగిరి రమేష్ వృత్తి స్థిరాస్తి వ్యాపారం అను అతడిని శుక్రవారం రోజున అనగా తేదీ:19-09-2025 రోజున ఉదయం సుమారు 10 గంటల ప్రాంతంలో ఫ్లాట్ విషయం గురించి మాట్లాడుకునేది ఉంది అని వేములవాడ పట్టణానికి చెందిన ఎద్దండి వెంకటేష్, అను అతడు తమ ఇంటి నుండి తీసుకొని వెళ్ళినాడు. శుక్రవారం రాత్రి కూడా తన భర్త ఇంటికి రాలేదు. ఈరోజు అనగా శనివారం ఉదయం 9 గంటల ప్రాంతంలో తనకు వరుసకు తమ్ముడు అయినా బత్తుల కృష్ణ అను అతడు ఫోన్ చేసి నా భర్తను నంది కమాన్ దగ్గరలోని నందీశ్వర వెంచర్ లో ఎవరో హత్య చేసినారు అని తెలుపగా తాను వచ్చి చూసేసరికి తన భర్త చనిపోయి ఉన్నాడు. తన భర్త మరణం విషయంలో నాకు ఎద్దండి వెంకటేష్, సిరిగిరి మురళి, రాధాకృష్ణ, శేషగిరిరావు, రాము, పాస్టర్ వేణు, కుంటయ్య, గంగయ్య మరి కొంతమందిపై అనుమానం కలదు అని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వేములవాడ అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి తెలిపారు.

## అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలు ఇబ్బందులకు గురికావాలా ?





**సనత్ నగర్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్) సెప్టెంబర్ 20** అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలు ఇబ్బందులకు గురికావాలా ? అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ముంపునకు గురైన అమీర్ పేట డివిజన్ లోని గాయత్రీ నగర్ లో శనివారం వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. కాలనీలో ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం చేపట్టిన నాలా మోడలింగ్ పనుల వివరాలను అధికారులను అడిగి



తెలుసుకున్నారు. నాలాపై ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఆక్రమణలను అడ్డుకోకుంటే భవిష్యత్ లో అనేక సమస్యలు ఎదురవుతాయని అధికారులకు స్పష్టం చేశారు. నాలా పై ఆక్రమణలను తొలగించాలని గతంలోనే చెప్పినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల ఒకింత అసహనం వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన వర్షం వలన గాయత్రీ నగర్ పెద్ద మొత్తంలో ముంపుకు గురైందని, ఆర్థికంగా చాలా నష్టపోయినట్లు స్థానికులు ఎమ్మెల్యే కు వివరించారు. సంవత్సరాలు గడుస్తున్నా అధికారుల నిర్లక్ష్యం కారణంగానే నాలా పనులు పూర్తి చేయడంలో జాప్యం జరుగుతుందని, వర్షాలు కురిస్తే తమకు ఇబ్బందులు తప్పడం లేదని ఎమ్మెల్యే కు స్థానికులు విన్నవించారు. ఇక్కడ నాలా పనులు అసంపూర్తిగా ఉన్నా.. ఎగువన ఉన్న నాలాల నుండి క్రిందకు నీటిని విడుదల చేసిన కారణంగా కాలనీ మొత్తం మునిగి తీరని నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేపట్టకపోవడం వల్లనే పనులలో జాప్యం జరుగుతుందని చెప్పారు. స్థానికంగా ఉన్న నాలాలో పూర్తిస్థాయిలో పూడిక తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి వచ్చి పర్యటించి వెళ్లినా ఈ ప్రాంత ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని విమర్శించారు. GHMC, హైడ్రా అధికారులు వచ్చిన హడావుడి తప్ప చేసిందేమీ లేదన్నారు. నగరంలోని నాలాల్లో పూడిక తొలగిస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నప్పటికీ నాలాల్లో మాత్రం పూడిక తొలగించిన ఆనవాళ్ళు కనిపిస్తలేవని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంలో ప్రత్యేక సమీక్ష జరపాలని, అవసరమైతే నాలాలను క్షేత్రస్థాయిలో పర్యటించాలని డిమాండ్ చేశారు. నాలా పనులను త్వరితగతిన పూర్తి చేస్తేనే భవిష్యత్ లో ముంపు సమస్య తలెత్తదని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, DC జయంత్, టౌన్ ప్లానింగ్ ACP మన్సూర్, హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి, వాటర్ వర్క్స్ DGM శ్రీనివాసులు, స్ట్రీట్ లైట్ DE దీప్తి, డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, నామన సంతోష్ కుమార్, ప్రవీణ్ రెడ్డి, పీయూష్ గుప్త, వనం శ్రీనివాస్, కట్టా బలరాం, సత్యనారాయణ, బాసా లక్ష్మి, రాజేశ్వరి, లక్ష్మి, కాలనీ వాసులు రాజు, నర్సింహ, వినోద్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణకు భూసేకరణ వేగవంతం చేయాలి...

## జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి.






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనుల కోసం అవసరమైన భూసేకరణ ను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లను ఆదేశించారు. శనివారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో భూసేకరణ అంశంపై వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష నిర్వహించారు,సంగారెడ్డి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, అదనపు కలెక్టర్ , మాధురి లతో కలిసి పాల్గొన్నారు,జాతీయ రహదారి పనులకు అవసరమైన భూసేకరణకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అంశాలను ఆయా జిల్లాల వారీగా చర్చించారు. భూములు కోల్పోయిన వారికి అందించాల్సిన పరిహారం, ఇప్పటికే పూర్తయిన పరిహారం చెల్లింపులు, మార్కెట్ రేటు, భూమి అప్పగించడంలో జాప్యం జరుగుతున్న చోట అందుకు గల కారణాల గురించి సీ.ఎస్ కలెక్టర్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారుల నిర్మాణాలు, విస్తరణ పనులపై రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో, భూసేకరణ అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సీ.ఎస్ సూచించారు. ఇప్పటికే పరిహారం చెల్లింపు పూర్తయిన భూమిని స్వాధీనం చేసుకోవాలని, అభ్యంతరాలు ఉన్న వారితో మాట్లాడి భూసేకరణకు సహకరించేలా చూడాలని అన్నారు. భూసేకరణ విషయంలో నెలకొని ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, జాతీయ రహదారి సంస్థకు భూములు స్వాధీనం చేయాలని ఆదేశించారు. భూసేకరణ కోసం అవసరమైన నిధులు సిద్ధంగా ఉన్నాయని, పనులు చేపట్టేందుకు కాంట్రాక్ట్ ఏజెన్సీలు కూడా సమాయత్తం అయి ఉన్నందున భూసేకరణను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేలా చొరవ చూపాలని సూచించారు. ఆయా సెక్షన్ల పరిధిలో ఎంత పని పూర్తయ్యింది, ఇంకా ఎంత మిగిలి ఉంది, ఎక్కడ పెండింగ్ ఉంది అన్నది పరిశీలన జరుపుతూ, నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేందుకు వీలుగా అవసరమైన భూమిని సేకరించి నేషనల్ హైవే అథారిటీకి అప్పగించాలని అన్నారు. అటవీ భూముల సేకరణకు సత్వర అనుమతుల విషయంలో ప్రత్యేక చొరవ కనబర్చాలని సూచించారు. భూ సేకరణ ఇబ్బందులను అధిగమించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని హితవు పలికారు.

## కళ్యాణ్ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 20 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 19వ డివిజన్ లో కళ్యాణ లక్ష్మి సంబంధించి నాలుగు చెక్కులు రావటం జరిగింది లబ్ధిదారులకు సాయంత్రం ఎమ్మార్వో ఆఫీస్ నుంచి వచ్చిన అధికారులతో 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి చెక్కులు అందజేయడం జరిగినది ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వం పెళ్లయిన కొత్త జంటకు కళ్యాణ లక్ష్మి రూపంలో ప్రోత్సాహకం అందిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో పాషా నర్సిరెడ్డి భాస్కర్ బాల శివరాం శ్యామల రాజు వరికోటి భాస్కర్ విజయలక్ష్మి కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు

# బాధ్యతాయుతంగా పనిచేస్తూ మంచి ఫలితాలను సాధించేందుకు ఆచరణాత్మక ప్రణాళిక బద్ధంగా విద్యా బోధన పై దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**అదిలాబాద్ జిల్లా శనివారం

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, సాంఘిక సంక్షేమ, గురుకుల, మోడల్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లతో శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమావేశం నిర్వహించి మొదటి సంవత్సరం అడ్మిషన్లు, యుడైస్, ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం, గత సంవత్సరం ఫలితాల పై సమీక్ష నిర్వహించారు.

ఈ సమావేశం లో dieo గణేష్, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ మంచి ఫలితాలను సాధించేందుకు ఆచరణాత్మక ప్రణాళిక బద్ధంగా ,విద్యా బోధన పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.

మొదటి సంవత్సరం అడ్మిషన్లు, యుడైస్, ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం, గత సంవత్సరం ఫలితాల పై సమీక్ష ,అలాగే 2025-26 విద్యా సంవత్సరం కు గాను మంచి ఫలితాలు సాధించడానికి ప్రణాళిక బద్దంగా పనిచేయడానికి కార్యోన్ముఖులు కావాలని అన్నారు. సమాజంలోని పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ విద్యా వ్యవస్థను నమ్మి ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించారని, వారి ఆశలను వమ్ము చేయకుండా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు విద్యాబోధన జరగాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

ప్రతి కళాశాలలో వారం వారం స్లిప్ టెస్ట్ లు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను గుర్తించి అందుకు అనుగుణంగా విద్య బోధన జరగాలని అన్నారు.

ఆ తర్వాత నెలవారి పరీక్షలు, త్రైమాసిక పరీక్షలు, అర్థ వార్షిక పరీక్షలు, ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల యొక్క ప్రతిభ ను వెలికి తీయాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు

విద్యార్థుల ఫేసియల్ రికగ్నిషన్ సిస్టం పూర్తికాని కళాశాలలో ప్రతి ప్రిన్సిపల్ ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని అన్నారు అలాగే విద్యార్థుల యుడైస్, అపార్, పెన్ నంబర్లను పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఏవేని సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే జిల్లా ఇంటర్ విద్యా అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని ఆన్నారు.


ఈ సందర్భంగా ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి సిద్ధంగా ఉంటామని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జాదవ్ గణేష్ కుమార్ తేలిపారు.

ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలలకు సంబందించిన ప్రిన్సిపల్స్ వారి వారి కాలేజి లో విద్యార్థుల సంఖ్య, గైర్హాజర్, ఎంతమంది అడ్మిషన్ తీసుకున్న వివరాలను అడిగి తెలుసుకొని, విద్యార్థులు కళాశాలలకు రాకపోతే హోమ్ విసిట్ చేయాలనీ, ప్రతీ రోజూ స్టడీ అవర్స్ ABCD గ్రూపు లుగా ఏర్పాటు చేసి

ప్రతిభావంతులు గా తీర్చిదిద్దాలని ఆన్నారు.

# జాతీయ రహదారుల నిర్మాణాలు రాష్ట్ర అభివృద్ధికి అత్యంత కీలకం

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు



**సెప్టెంబర్ 20, 2025 -నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** జాతీయ రహదారుల నిర్మాణాలు రాష్ట్ర అభివృద్ధికి అత్యంత కీలకమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు.

శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో జాతీయ రహదారుల నిర్మాణ పనులు, భూసేకరణ సమస్యలు, పెండింగ్ మ్యుటేషన్, ఫారెస్ట్ క్లియరెన్స్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, నేషనల్ హైవేస్, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్మాణాలతో రవాణా సౌకర్యాల అభివృద్ధితో పాటు వాణిజ్య, పారిశ్రామిక రంగాలు పురోగమిస్తాయని తెలిపారు. రహదారుల నిర్మాణాలు జరుగుతున్నా జిల్లాల్లో భూసేకరణ, మ్యుటేషన్, అటవీ అనుమతుల ప్రక్రియలను వెంటనే పూర్తి చేసి, నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



ఇప్పటికే పూర్తయిన రహదారులతో పాటు, పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పరిహారం చెల్లింపులు, మ్యుటేషన్ తదితర అంశాలను వేగవంతం చేయాలన్నారు. ఎటువంటి కారణాలతోనూ రోడ్ల నిర్మాణంలో ఆటంకాలు తలెత్తకూడదని అధికారులను ఆదేశించారు.

అనంతరం జిల్లాల వారీగా భూసేకరణ స్థితిగతులను ప్రధాన కార్యదర్శి చర్చించారు. భూసేకరణ సమస్యలు, న్యాయపరమైన ఇబ్బందులు, పరిహారం చెల్లింపులు, రికార్డుల అప్‌డేషన్ వంటి అంశాలపై కలెక్టర్లు వివరాలు సమర్పించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, డి ఎఫ్ ఓ నాగిని భాను, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారులు, NHAI ప్రాజెక్టులపై వీడియో కాన్ఫరెన్స్



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు జాతీయ రహదారులు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (NHAI) ప్రాజెక్టుల పై సంబంధిత జిల్లాల కలెక్టర్లు , అటవీ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి , ట్రైనీ కలెక్టర్ సలోని, ఆర్డిఓ స్రవంతి నేషనల్ హైవే అధికారి సుభాష్ కలెక్టరేట్ లోని వీడియో సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లాలోని భోరజ్ జంక్షన్ వద్ద వెహికల్ అండర్ పాస్ నిర్మాణానికి సంబంధించి సన్నాహక సమావేశం లో

అదిలాబాద్ బేల జాతీయ రహదారి (NH 353B) లో భాగంగా భోరజ్ జంక్షన్ వద్ద నిర్మించనున్న వెహికల్ అండర్ పాస్ (Vehicle Underpass) అభివృద్ధి పై శనివారం చీఫ్ సెక్రటరి నిర్వహించిన vc లో అండర్ పాస్ నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ, కావలసిన అనుమతుల పై సవివరంగా చర్చించారు. ఈ విషయం పై సోమవారం ముఖ్యమంత్రి NH అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. NHAI ప్రాజెక్టుల అభివృద్ధి, ఇతర అనుబంధ అంశాలపై సమగ్ర చర్చ నిర్వహించి ముఖ్యంగా, ప్రాజెక్టుల వేగవంతమైన అమలుకు అవసరమైన చర్యలపై అధికారులకు ముఖ్య కార్యదర్శి సూచనలు జారీ చేశారు.

# మడతపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పోషణ మాసం కార్యక్రమం



రేగొండ మండలంలోని మడతపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం రోజున పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీమతి సుజాత ఆధ్వర్యంలో నిర్వహించగా, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి జి. మల్లేశ్వరి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.

కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ "పోషకాహార లోపం సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారకూడదన్నారు. ప్రతి అంగన్వాడీ టీచర్ తన పరిధిలో ఉన్న బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారం ప్రాముఖ్యతను తెలియజేయాలని తెలిపారు. ఆకుకూరలు, పప్పులు, గుడ్లు, పాలు వంటివి తీసుకోవడం ద్వారా లభించే ప్రోటీన్స్, విటమిన్స్, మినరల్స్ మన శరీర రక్షణకు ముఖ్యమైనవని అన్నారు. వీటి గురించి సమాజంలో అవగాహన పెంచి, 'పోషణలోపం లేని సమాజం' నిర్మించడానికి అందరం కృషి చేయాలని తెలియచేశారు.

అలాగే కోడవటంచ సెక్టార్ ఆధ్వర్యంలో సమగ్రంగా కృషి చేస్తున్న అంగన్వాడీ టీచర్లందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్ లక్ష్మి, ఎంపీపీఎస్ హెడ్మాస్టర్ భద్రయ్య, ఉపాధ్యాయులు, చైల్డ్ కోఆర్డినేటర్ జి. తిరుపతి, డిసిపియు నుండి సోషల్ కుమార్, ఆశా వర్కర్ శ్రీలత, పెద్ద సంఖ్యలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిషోర బాలికలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందస్తు బతుకమ్మ వేడుకలు







**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 20** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ బి. రమేష్ అధ్యక్షతన ఎన్ ఎస్ ఎస్ (జాతీయ సేవా ఫథకం) ఉమెన్ ఎంపవర్మెంట్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించడం జరిగింది. కళాశాల విద్యార్థినీలు, అధ్యాపకురాలులు రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. ఆట, పాటలతో బతకమ్మ ఆడారు. సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగని,తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు, జీవన విధానానికి ప్రతీక బతుకమ్మ పండుగని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడ బతకమ్మ పాత్ర చాల కీలకమని, ప్రజలను చైతన్య పరిచిందన్నారు. తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో గొప్పగా జరుపుకుంటాం అని అన్నారు.జమ్మికుంట ప్రజలకు,విద్యార్థులకు బతకమ్మ పండుగ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ - ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఓదెలు కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎంబాడి రవి, లోఖండే రవిందర్,ఉమన్ ఎంపర్మేంట్ కన్వీనర్ డా. శ్యామల,అకాడమిక్ కో-ఆర్డినేటర్ డా.రాజేంద్రం,స్టాప్ సెక్రెటరీ డాక్టర్ గణేష్,డాక్టర్ మాధవి,ఉమా కిరణ్,రాజ్ కుమార్,కిరణ్ కుమార్,శ్రీనివాస్ రెడ్డి,మమత,డాక్టర్ సుష్మ, డాక్టర్ రవి ప్రకాష్, డాక్టర్ శ్రీనివాస్,సీనియర్ అసిస్టెంట్ డీ తిరుపతి,శివకృష్ణ,రవీందర్, స్వప్న,ప్రశాంత్,అరుణ్ కుమార్, రమేష్,సాయి,అనూష,శ్రీకాంత్, విద్యార్థినీ,విద్యార్థులు,వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్ రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్



**జయశంకర భూపాలపల్లి ప్రజాబలం ప్రతినిధి:**నాగపూర్ నుండి విజయవాడ వరకు నిర్మించనున్న కారిడార్ నిర్మాణంలో పెండింగ్‌లో ఉన్న 12 హెక్టార్ల భూ సేకరణ ప్రక్రియను సత్వరమే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

శనివారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి భూ సేకరణ

ప్రక్రియపై సీఎస్ రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణా రావు నాగపూర్ విజయవాడ కారిడార్, మహాదేవపూర్%-%కాళేశ్వరం జాతీయ రహదారి వెడల్పుకు అటవీశాఖ భూ కేటాయింపు పురోగతిని సమీక్షించారు.

రహదారుల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలను వేగంగా పరిష్కరించి ప్రాజెక్టులు సత్వరం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ సూచించారు. జాతీయ రహదారులు ప్రజల రవాణా, ఆర్థికాభివృద్ధికి కీలకమని గుర్తు చేస్తూ, అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డిఅదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్ అండ్ బి డిఈ కిరణ్ కుమార్, కలెక్టరేట్ ఏఓ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రాండ్ గణేశ అవార్డ్స్ 2025 సాధించిన బెగోనియా హోమ్స్












**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 20 సెప్టెంబర్ 2025**తెలంగాణ ప్రభుత్వ భాషా, సాంస్కృతిక శాఖ మరియు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారి జంట సమన్వయంతో ఏర్పాటు చేసిన కల్చరల్ హార్మనీ కేటగిరీ గ్రాండ్ గణేశ అవార్డ్స్ 2025 %-% సీజన్ 6 లో భాగంగా ప్రతిష్టాత్మక సొసైటీ ఎక్సలెన్స్ అవార్డును మరియు కాస్మో హెల్త్ ఛాంపియన్స్ సొసైటీ అవార్డులకు సంబంధించిన రెండు పథకాలను మణికొండ మునిసిపల్ పరిధిలోని బెగోనియా హోమ్స్ కమ్యూనిటీ అసోసియేషన్ కైవసం చేసుకోవడం జరిగినది. ఇట్టి ప్రతిష్టాత్మక అవార్డులను మాధాపూర్ లోని టి-హబ్ పిన్నాకిల్ ఆడిటోరియంలో సెప్టెంబర్ 19 శుక్రవారం రోజున రాత్రి జరిగిన వేడుకలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్, అవార్డ్స్ కన్వీనర్ డాక్టర్ సౌరభ్ సురేఖ హస్తాల మీదుగా బెగోనియా హోమ్స్ సొసైటీ కల్చరల్ కమిటీ సభ్యులు జ్ఞానేశ్వర్ మైసరి, అరుణ్ కుమార్ రామచంద్రవరపు, లక్ష్మీ నారాయణ, నాగ హరీష్, కాంత్ కుమార్ తది తరులు అందుకోవడం చాలా ఆనంద భరితంగా ఉన్నదని బెగోనియా హోమ్స్ నివాసితులు తెలియ జేసినారు.

## ప్రభుత్వ భూమిని కాపాడండి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోండి : కలెక్టర్ మను చౌదరి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్20:**కుత్బుల్లాపూర్ మండలంలోని గాజులరామారం గ్రామంలోని 307 సర్వే నంబరులో గల ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాలను తొలగించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆర్డిఓ, తహాసీల్దార్లను ఆదేశించారు.

శనివారం కుత్బుల్లాపూర్ మండలంలోని గాజులరామారం లో ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురవుతున్నందున జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ సిబ్బంది పైన ఉన్నదని అన్నారు. ఎంత ప్రభుత్వ భూమి ఉన్నది అందులో ఎన్ని అక్రమ నిర్మాణాలు జరిగాయని మల్కాజిగిరి ఆర్డిఓ శ్యాంప్రకాష్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆర్డిఓ మ్యాప్ ద్వారా ప్రభుత్వ భూమి, ఆక్రమణకు గురైన స్థలాల వివరాలను కలెక్టరుకు వివరంగా తెలియజేసారు. ప్రభుత్వ భూమిలోని అక్రమ నిర్మాణాలను తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ప్రభుత్వ భూమిని కాపాడేందుకు ప్రహారీని నిర్మించాలని అందుకు గాను పూర్తి వివరాలను తనకు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో కుత్బుల్లాపూర్ ఎంఆర్ఓ సుజాత, డిప్యూటి ఎంఆర్ఓ మల్లికార్జున్, డిప్యూటి ఐఓఎస్ శ్రీనివాసచారి, ఆర్ ఐ కలీం, తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యధోరణితో మునిసిపల్ అధికారులు











**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 20 సెప్టెంబర్ 2025** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రజా ప్రయోగానికి నిధులు వెచ్చించడానికి బదులు ప్రజాధన దుర్వినియోగానికి అధికారులు ప్రోత్సహిస్తున్నారని తేట తెల్లమవుతున్నదని భారత రాష్ట్ర సమితి మణికొండ స్థానిక నాయకులు అభియోగ పరుస్తూ, అందుకు గాను సంబంధిత వివరాలలో భాగంగా మణికొండలో ప్రజా పరిపాలన సమయం ముగిసి ప్రత్యేక అధికారి పాలన కొనసాగుతున్న తరుణంలో సెప్టెంబర్ 19 శుక్రవారం రోజున సాధారణ నిధులు 6 కోట్ల 48 లక్షలతో చేపట్టిన పది అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధి రాజేంద్రనగర్ శాసన సభ్యుడు ప్రకాశ్ గౌడ్ రావడం జరిగినది. ఇట్టి పది అభివృద్ధి పనులు అన్నియు ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో, స్థానిక మున్సిపల్ కమిషనర్ ఆద్వర్యంలో ముందుకు సాగగా, అందులో భాగంగా చిత్రపురి కాలనీ పార్కు ప్రజలకు ఉపయోగకరంగా చెట్లు మొక్కలు కాకుండా, పిల్లలు ఆటలు ఆడుకోవడానికి ఆట పరికరాలు లేకుండా, వయోజనులు నడవడానికి వాకింగ్ ట్రాక్ అటువంటి సదుపాయాలు కల్పించకుండా కేవలం కంకర వేసి, దానిపై ప్రజాధనం ఖర్చు పెట్టీ మరీ టెంట్ హౌజ్ కార్పెట్ పరచి ముస్తాబు చేయడం మినహా మరేమీ చేయ లేదని, ఇట్టి కార్యక్రమానికి స్థానిక శాశన సభ్యుడు విచ్చేస్తున్న తరుణంలో ఈ విషయమై పత్రికా మిత్రులు ప్రత్యేక అధికారి వద్ద వివరణ సేకరించగా బాధ్యత గల అధికారియై ఉండి కూడా అతని పర్యవేక్షణలో జరుగుతున్న పార్కులో ఇంకా పనులు కాలేని విషయం తనకు తెలియదని, పరిశీలించి పనులు తొందరగా జరిగేటట్లు చర్యలు చేపట్టుతానని నమ్మబలికుతూ చెప్పడంలో విధి నిర్వహణలో అతనికి ఉన్న కార్యాచరణ శ్రద్ధ తేట తెల్లమవుతున్నదని అందుకు సంబంధించి స్థానిక మున్సిపల్ కమిషనర్ నిమ్మకు నీరెత్తినట్లు గమ్మున ఉండడం విచిత్రం కాగా అట్టి నిర్లక్ష ధోరణికి అలవాటు పడ్డ అధికారులపై చట్టపర చర్యలు పై అధికారులు ఎందుకు గైకొనడం లేదో ? ఆ పెరుమాళ్ళకే తెలుసనే విషయంగా స్థానిక ప్రజలు వాపోతున్నారు. తదుపరి మణికొండ లోని ప్రతి రహదారి గుంతల మయంగా మారడం చర్చనీయాంశం కాగా ప్రజాసౌకార్యార్థం అట్టి రహదారుల మరమ్మత్తులు చేయకుండా గమ్మున ఉండడం మునిసిపల్ అధికారులకు సర్వసాధారణ విషయమని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు భట్టి విక్రమార్క వారు తెలిపిన ఫుల్ ట్యాంక్ లెవల్ చిత్ర పటంలో పేర్కొన్న అలకాపురి రోడ్డు నంబర్ 30 లో ఎవరి ప్రమేయంతో ఎవరి ప్రయోజనార్థం బందోబస్తు సిమెంట్ కాంక్రీట్ దారి వేయడం వల్ల ప్రజాధనం నిరుపయోగ పరుస్తూ ఎంతవరకు సమంజసం అని స్థానిక ప్రజలు విస్తు పోతున్నారు. అదేమాదిరి 1 కోటి 40 లక్షలు వెచ్చించి చిత్రపురి ఎల్.ఐ.జి నివాస ప్రజల అవసరార్థం వారికి అనుకూలముగా కట్టిన కమ్యూనిటీ హాలు ఫౌండేషన్ బేస్మెంట్ మరియు ప్లాస్టరింగ్ లు చూడ చక్కని నిర్మాణానికి పరాకాష్టగా ప్రసిద్ధి చెందడానికి ఆస్కారముగా ఉంటుందని ప్రజలు చమత్కరించు కుంటున్నారు. ఇట్టి చర్యలు చేపట్టడంలో మునిసిపల్ అధికారులు ప్రత్యేకముగా తర్ఫీదు పొంది ఆరి తేరి ఉన్నారని స్థానికులు ఎద్దేవ చేస్తున్నారు. ఇట్టి ప్రజలకు మేలుకాని పనులు కొనసాగిస్తూ అభివృద్ధి పరుస్తున్నామని ప్రగల్భాలు పలకడం ఎంతవరకు సబబో సంబంధిత నాయకులు సమాధానం ఇవ్వాలని అదేమాదిరి మణికొండ మునిసిపల్ పరిధిలో అభివృద్ధి పనుల విషయంలో ఏడ్చినట్లు నేచేస్తా తూడ్చినట్లు నువ్ సాగు అన్న చందాన అభివృద్ధి కార్యక్రమాలు సాగ తీస్తున్నారని అభియోగం మోపుతున్నను, జరిగిన విషయాలు, జరుగుతున్న విషయ వివరాల సేకరణలో భాగంగా భారతదేశ పౌర హక్కుల ప్రకారం, చట్ట పరిధిలో ఆర్.టి.ఐ ద్వారా అడిగిన విషయంలు త్రోసి రాజని తెలియ పరచకుండా నిమ్మకు నీరెత్తిన్నట్టు సమయాన్ని వృధా పరుస్తు కొంత మందికి కొమ్ము కాస్తున్న అధికారులారా తస్మాత్ జాగ్రత్త ! ప్రజా సంక్షేమ పనులు కొనసాగిస్తూ, వారికి మౌలిక వసతులు కల్పిస్తూ సంక్షేమ పథకాలను అమలు పరచాలని బి.ఆర్ ఎస్ పార్టీ నాయకు లందరు ముక్త కంఠంతో డిమాండ్ చేస్తూ లేని పక్షంలో ప్రజల ద్వారా ఇందుకు ఇబ్బడి ముబ్బడిగా వ్యక్తిగతంగా పరిహారము చెల్లించ వలసిన సమయం ఆసన్నమైనదని తెలియ పరుస్తున్నాము.

# వారం రోజులుగా పత్త లేని పుల్కల్ పశువైద్య శాల సిబ్బంది వైద్యం అందక మూగజీవాలు విలవిల





**ఆందోల్ నియోజకవర్గ%శీ% ప్రతినిధి సెప్టెంబర్ 20 ( ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా :** మండల కేంద్రమైన పుల్కల్ పశు వైద్యశాలకు గత వారం రోజులుగా తాళం వేసి ఉంటుంది, మూగజీవాలకు వచ్చే వ్యాధులతో, పశువులే కాదు వాటి యజమానులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, వారం రోజులుగా పాశు వైద్యశాలకు తాళం వేసి ఉండడంతో, అక్కడికి వచ్చిన రైతులు చేసేది లేక చూసి వెళ్ళిపోతున్నారు, పశువుల ఆసుపత్రికి తాళం వేసి ఉండడంతో, దీంతో పశువులు రోగాలతో విలువలాడుతున్నాయి, పశువుల కాపరులు ఆసుపత్రికి వస్తున్న, అక్కడ తాళం వేసి ఉండడంతో, ఎవరికి చెప్పుకోవాలో తెలియక రైతులు ఇబ్బందులు పడుతున్నారు, కొందరు రైతులు సంబంధిత అధికారులకు ఫోన్ చేస్తే, రేపు మాపు అంటూ కాలం వెలదీస్తున్నారు, తప్ప పశువుల ఆసుపత్రి తెరిచి పశువులకు చికిత్స చేసిన పాపాన పోలేదు, ఇంత నిర్లక్ష్యంతో వ్యవహరించడం వల్ల,గోర్లు,ఎడ్లు,గేదెలు, రోగాల బారిన పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి, పశువుల ఆసుపత్రికి తాళం వేసి ఉండడం పట్ల, ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, మండల కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాలైన, మిన్పూర్, బస్వాపూర్, ముదిమాణిక్యం, ముద్దాయి పేట, పోచారం,సింగూరు, పెద్దరెడ్డిపేట, మిన్పూర్ తాండ, ముదిమాణిక్యం తండా, తదితర గ్రామాల రైతులు, వైద్యం కోసం, ప్రతిరోజు మండల కేంద్రానికి, పశువులను తీసుకొని రావడం, పశు వైద్యాధికారులు అక్కడ లేకపోవడం, ఇలా రోజువారీగా జరుగుతూనే ఉంది, పశు వైద్యాధికారులు ఆసుపత్రికి రాకపోవడంతో, పశు వైద్యశాల, పాడుబడ్డ ఆసుపత్రి వలే మారిపోయిందని, రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, మండల పరిధిలో వేల సంఖ్యలో గొర్రెలు, వందల సంఖ్యలో ఎడ్లు, వేల సంఖ్యలో గేదెలు ఉన్నాయి, ప్రస్తుతం 60, శాతం పశువులు రోగాలతోనే విలవిలలాడుతున్నాయి, ఇంత జరిగినప్పటికీ మండల అధికారులు కానీ, సంబంధిత పై స్థాయి అధికారులు గానీ, మండల కేంద్రంలోని పశువైద్యశాలకు వచ్చి పరిశీలించిన రోజులు ఎన్నడూ లేవు, ఇది ఇలాగే కొనసాగితే, పశుకాపరులకు శోకమే మిగిల్చినట్లు అవుతుంది, ప్రస్తుతం మండల కేంద్రానికి సంబంధించిన, పశువైద్యశాల అధికారి ఎవరో కూడా తెలియకుండా పోయిందని, పలువురు పశువుల కాపరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా దీనికి సంబంధిత అధికారులు వచ్చి, పశువులకు వైద్యం అందించి, తమ పశు వులను కాపాడాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు...

# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 20 ( ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా :** ఆందోల్ తహసిల్దార్ కార్యాలయంలో, శుక్రవారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కుల పంపిణీ, ఆందోల్ –జోగిపేట, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి, అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను, సద్వినియోగం చేసుకొని ప్రజలలు లబ్ధి పొందాలని, అలాగే ప్రభుత్వం ఎన్నో పథకాలు అందిస్తుందని, అందులో ముఖ్యంగా నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశామని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలోని 1121, రేషన్ కార్డులను, నూతనంగా మంజూరైన లబ్ధిదారులకు, పంపిణీ చేశామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆందోల్ ఆర్డిఓ పాండు, మార్క్ ఫైడ్ డైరెక్టర్, ఎస్, జగన్మోహన్ రెడ్డి, తహసిల్దార్ మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివరాజ్, మాజీ సర్పంచ్ ఉప్పారం రాములు, విజయ్ మాణిక్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు....

# మృతురాలు కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 20 ( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి /మండల పరిధిలోని పట్లూర్ గ్రామానికి చెందిన ఒగ్గు శివమ్మ ఆకస్మికంగా మరణించడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు అంత్యక్రియల కొరకు 5000/– రూపాయలు ఆర్థిక సహాయం పంపడం తో పట్లూర్ మాజీ సర్పంచ్ ఇందిర అశోక్ మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు పాల్గొన్న వారు పార్టీ అధ్యక్షులు గొల్లముసలి అశోక్, ఒగ్గు గోపాల్, ఒగ్గు అంజయ్య, పి ఎ సి ఎస్ డైరెక్టర్ తుమ్మల సంగయ్య, మాజి గ్రామ పంచాయతీ మెంబెర్స్ ఒగ్గు నర్సిములు, ఒగ్గు శ్రీశైలం, జోగిని గోపాల్, జోగిని రాచయ్య, తుమ్మల నాగేష్, తుమ్మల నర్సిములు, కిష్టయ్య, ఒగ్గు వెంకట్, బంటు అంతయ్య, బంటు బాలప్ప, ఒగ్గు రాములు, తదితరులు పాల్గొన్నారు.

# మంజీరా బ్యారేజ్ ను పర్యాటక కేంద్రంగా మారుస్తాం... జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న మంజీరా బ్యారేజ్ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా పర్యావరణ పరిరక్షణ విద్య కేంద్రంగా తీర్చిదిద్దడానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు, శనివారం సంగారెడ్డి కులబ్ గూర్ సమీపంలో ఉన్న మంజీరా బ్యారేజ్ ను, మంజీరా డ్యాం వైల్డ్ లైఫ్ శాంక్షన్వరి ని జిల్లా కలెక్టర్ సదర్శించారు. ఈ వైల్డ్ లైఫ్ శాంక్చురీ ని హెచ్ఎం డబ్ల్యూ ఎస్ %ఽ% ఎస్ ఎస్ బి నియంత్రణలో ఉన్నట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా వైల్డ్ లైఫ్ శాంక్వరి ప్రాంతాన్ని కలెక్టర్ పూర్తిగా తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి సి . శ్రీధర్ రావు, నీటిపారుదల శాఖ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జై భీమ్, హెచ్ఎం డబ్ల్యూఎస్ %ఽ% ఎస్ బి డిప్యూటీ జనరల్ మేనేజర్ అజిజుద్దీన్, ఫారెస్ట్ రేంజ్ అధికారి దేవుళ్ళ సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,ఈ సందర్భంగా కలెక్టర్ మంజీరా బ్యారేజ్ నీటిమట్టం పూర్తి స్థాయికి చేరుకున్నదని నాలుగు క్రస్టు గేట్ల ద్వారా నీటిని కిందెల కిందికి విడుదలవుతున్న విషయాన్ని కలెక్టర్ గమనించారు అనంతరం కలెక్టర్ హెచ్ ఎం డబ్ల్యు ఎస్ %ఽ% ఎస్ బి పరిధి లోని ప్రాంతాలను పరిశీలించి వ్యర్థం జలాలను నిలువచేసి శుద్ధి చేయడానికి ఏర్పాటు చేసిన చిన్న చెరువును పరిశీలించారు. మంజీరా బ్యారేజ్ ప్రాంతాన్ని భవిష్యత్తులో పర్యాటక పర్యావరణ విద్యార్థులు సంబంధ విషయ కార్యక్రమాలు నిర్వహించడానికి అనువుగా మార్చేందుకు అవసరమైన ప్రతిపానుల సిద్ధం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# ఒకవైపు విధులునిర్వహిస్తూనే మరోవైపు సామాజిక కార్యక్రమాలు... పుట్టినరోజును పురస్కరించుకొని అనాథ పిల్లలకు, భోజనం బట్టల పంపిణీ. వికారాబాద్ జిల్లా సర్వేర్ల సంఘం మాజీ అధ్యక్షులు అరిగే సుధాకర్.



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20(ప్రజాబలం)వికారాబాద్ జిల్లా:**మోమినిపేట మండల కేంద్రానికి చెందిన అరిగే సుధాకర్ వృత్తిరీత్యా విధులు నిర్వహిస్తూనే ,మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారు,అందులో భాగంగానే నేడు తన పుట్టిన రోజున పురస్కరించుకొని అనాథ పిల్లలకు భోజనము మరియు బట్టల పంపిణీ కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు,సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి సమాజంలోని వృద్ధులకు, మహిళలకు దుప్పట్ల పంపిణీ, అలాగే రక్త దాన శిబిరాలు, మెడికల్ క్యాంపులు,నిరుపేద విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం బట్టల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు,తను చేస్తున్న సేవా కార్యక్రమాలకు స్పందించి ఆస్ట్రేలియా యూనివర్సిటీ, డాక్టరేట్ అవార్డు, అంబేద్కర్ సేవా పురస్కారం, ఉత్తమ సర్వేయర్ అవార్డు తీసుకోవడం, జరిగిందన్నారు. వృత్తిరీత్యా విధులు నిర్వహి స్తుతనకు సమయం దొరికినప్పుడల్లా ప్రజలకు సేవ చేస్తూ,అవార్డులు వచ్చినప్పుడు పొంగిపోకుండా,రాబోవు తరం వారికి సమాజ సేవలో ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని దృఢ సంకల్పంతో ముందుకు సాగి ఆదర్శంగా ఉండాలన్నారు. పుట్టినరోజు కొంతమందికైనా సహాయం చేయాలని సంకల్పంతో హైదరాబాద్ లో ప్రముఖ బెతే నీ సొసైటీ గల అనాథ పిల్లలకు బట్టల పంపిణీ భోజన%శీ% ఏర్పాటు చేశామన్నారు. సమాజ సేవలో పాల్గొంటున్న తనకు సహకరిస్తున్న, కుటుంబ సభ్యులకు శ్రేయోభిలాషులకు అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బిఆర్ఎస్ ను ప్రజలు నమ్మరు, చరిత్ర కాలగర్భంలో కలిసిపోతున్న పార్టీ బీఆర్ఎస్.. సత్యం శ్రీరంగం

## కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే నైతిక హక్కు కేటీఆర్ కు లేదు పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ 39 మంది ఎమ్మెల్యేలను చేర్చుకుంది..




**కూకట్పల్లి (ప్రజాబలం) సెప్టెంబర్ 20:**గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన పత్రికా మావేశంలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మాట్లాడిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ప్రజలెవరూ నమ్మే పరిస్థితిలో లేరని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. రాజీనామాలు చేయమని చెబుతున్నారని, మీ హయాంలో నీతులు ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. ప్రజలను రెచ్చగొట్టడమే కేటీఆర్ పనిగా పెట్టుకున్నారని, ఉద్యమం పేరుతో రెచ్చగొట్టి పబ్బం గడుపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే నైతిక హక్కు కేటిఆర్ కు ఉందా ప్రజాస్వామ్యం ఖుని చేసి భ్రష్టు పట్టించిన దుర్మార్గులు మీరు కేటీఆర్ అని అన్నారు. రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలను చోరీ చేశారని కేటిఆర్ అంటుండు మేము కాంగ్రెస్ పార్టీలో చేరలేదు, బి ఆర్ ఎస్ లో ఉన్నామని ఎమ్మెల్యేలే చెప్తున్నారు, అలా అనడానికి కేటిఆర్ కు సిగ్గు ఉండాలి. కేటీఆర్ మీ హయాంలో కోట్ల రూపాయలతో సంతలో పశువులగా 36మందిని మీరే కొన్నారు. అందుకే ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించలేదా పార్టీ ఫిరాయింపులపైన ఆయన ఆమరణ నిరాహార దీక్ష చేసినా జనం కన్నెత్తి కూడా చూడరు అన్నారు. కేటీఆర్ ఆ రోజు మీరెందుకు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించలేదు ముగ్గురు ఎంపీలు, 16 మంది ఎమ్మెల్సీలను మీ పార్టీలో చేర్చుకున్నప్పుడు నీకు ఈ సంగతులు తెలియవా పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ 39 మంది ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ లో చేర్చుకుంది. ప్రజాస్వామ్యం ఖుని చేసి భ్రష్టు పట్టించిన దుర్మార్గులు మీరు కేటిఆర్ మరీ కేసీఆర్ కొడుకు కూతురు ని డిబార్ చేసారని ప్రజలు అనుకుంటున్నారు. రాష్ట్ర పరువు తీసింది నీ చెల్లె, నీ చెల్లెని డిబార్ ఎందుకు చేసావో ప్రజలకు చెప్పు కేటిఆర్. గ్రూప్1 పోస్ట్ కు 3కోట్లు తీసుకున్నారని వాళ్ళ తల్లిదండ్రుల ఉసురు పోసుకుండు కేటిఆర్. యూరియా కొరత దేశ వ్యాప్తంగా ఉన్నదని తెలిసి కూడా బీజేపీ, బిఆర్ఎస్ ప్రభుత్వం పై అబద్ధ ప్రచారం చేస్తున్నారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీ తో గెలుస్తుంది కేటిఆర్ గుర్తు పెట్టుకోవాలి. మొదటి ఐదు సంవత్సరాలు మీ హయాంలో మంత్రి వర్గంలో మహిళా మంత్రి లేదు అని, మీరు ఒక్క సంవత్సరంలోనే బాండ్ల రూపంలో 500 కోట్లు దోచుకున్నారు కేటిఆర్! తల, తోక లేకుండా కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం అని, ప్రాజెక్టు కమిషన్ల కోసమే కట్టారు. హరీష్ రావు కాళేశ్వరం పై విచారణ అపమని పిరికొడి లాగా కోర్టు చుట్టూ తిరుగుతుండు. బావ బామ్మర్ది హరీష్ రావు,కేటిఆర్ ల చిన్న మెదడు చితికిందని, తుమ్మిడీ హట్టి ప్రణాళిక మొదలవలేదు హరీష్ రావు అప్పుడే దోపిడీ అంటున్నారు. నీకు, నీ పార్టీకి ఇక బతుకు లేదు భవిష్యత్తు లేదు..మీ నాయ్న నువ్వు ఫెయిల్యూర్ మీ చెల్లె మాటలకు జవాబ్ చెప్పు. ఆడ పిల్ల మీద దాడి చేయకుండా ముందు మీ కుటుంబ పంచాయితీ ని పరిష్కరించుకో కేటిఆర్. అవినీతి చేసిన మిమ్ముల్ని ఫామ్ హౌస్ లో దాక్కున్నా,ఎలుక బొక్కలో దాక్కున్నా గుంజుకొచ్చి బొక్కల వేస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు అన్నారు. కేటీఆర్ ఇంకా పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మేమే గెలుస్తాము అని, ఓట్ల చోరీ కన్నా ఎమ్మెల్యే చోరీ చాలా దుర్మార్గం చాలా దారుణం అని అంటున్నారు. బీజేపీ ఎన్నికల సంఘం చేపడుతున్న ఓట్ చోరీ పై ఓటర్ అధికార్ యాత్ర తో క్షేత్రస్థాయి పోరాటానికి దిగారు. ఓట్ చోరీ జరిగిందని రాహుల్ గాంధీ యువతను మేల్కొలుపుతున్నాడు, ప్రజల్లో చైతన్యం తీసుకువస్తుందని, ఇటు ఎన్నికల కమిషన్, అటు బిజెపి చేస్తున్న మోసాలకు అడ్డుకట్ట పడేవరకు ఉద్యమం ఆగదు అని అన్నారు. మీరు రాష్ట్రాన్ని దోచుకుని, భ్రష్టు పట్టించినా సీఎం రేవంత్ రెడ్డి పాలనను గాడిలో నడిపిస్తుండు అని, 2047 వరకు తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తుండు అన్నారు.

# రాజన్న ఆలయానికి శృంగేరి జగద్గురువులను ఆహ్వానించిన ప్రభుత్వ విప్.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి రావలసిందిగా శృంగేరి జగద్గురు శ్రీ శ్రీ శ్రీ భారతి తీర్థ మహాస్వామి, పిఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధిశేఖర భారతి స్వామి వారిని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేకంగా ఆహ్వానించారు. వేములవాడ రాజన్న ఆలయ కార్య నిర్వహణ అధికారి రమాదేవి, ఆలయ బృందం శనివారం శృంగేరి జగద్గురు శ్రీశ్రీశ్రీ భారతి తీర్థ మహాస్వామి, పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధిశేఖర భారతి స్వామివారాలను కలిశారు.

దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్ర విస్తరణ అభివృద్ధిలో భాగంగా స్వామి వారి విజయ యాత్రను పునస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర పర్యటన ఉన్నందున స్వామివారాలను వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రికను అందజేశారు. ఇట్టి ఆహ్వానాన్ని మన్నించి వారి ఆశీస్సులను అందజేసి రాజన్న క్షేత్రానికి వచ్చే మాసంలో స్వామి వారాలు తప్పకుండా వస్తానని, వారి ఆశీస్సులను అందజేశారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ పై పలుమార్లు శృంగేరి పీఠాధిపతి శ్రీ శ్రీ విధిశేఖర భారతి స్వామి నీ కలిసి ఆయన సూచనలు, సలహాల మేరకు ఇప్పటికే పనులు ప్రారంభించడం జరిగింది. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి విస్తరణ పనుల పురోగతిపై స్వామివారికి వివరించడం జరిగింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాజన్న ఆలయ బృందం శృంగేరి లోని శ్రీ శారద అమ్మవారిని దర్శించుకుని, తుంగభద్ర నదిలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాజన్న ఆలయ ఈవో ఎల్. రమాదేవి, ఆలయ ఇన్చార్జి స్థానాచారి నమలిగొండ ఉమేష్ శర్మ, చంద్రగిరి శరత్, శృంగేరి తెలంగాణ రాష్ట్ర బాధ్యులు రాధాకృష్ణశర్మ పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో ప్రజల వద్దకే పాలన
## ఆచరణ అమోఘం ప్రజా సంక్షేమంలో నూతన అధ్యాయం




**కూకట్పల్లి (ప్రజాబలం) సెప్టెంబర్ 20:**రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేస్తున్నది ప్రజా ప్రభుత్వమని నిరంతరం ప్రజలకు అందుబాటులో అండగా ఉంటుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్లో సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా మంజూరైన చెక్కులను ఇద్దరు లబ్ధిదారులకు రమేష్ స్వయంగా వారి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని ప్రభుత్వ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు .సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఇవ్వడం ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త సాంప్రదాయానికి నాంది పలికింది అన్నారు. మూతపడిన ఐడియల్ కంపెనీ ఎన్నో ఏళ్లుగా వాటర్ వర్క్స్ కు సుమారు రూ.40 కోట్లు బాకీ పడింది .ఈ కారణంతో కంపెనీలో పనిచేసి రిటైర్ అయిన 170 కుటుంబాలకు వాటర్ వర్క్స్ సంస్థ నీటి సరఫరాను నిలిపివేసింది. సదరు బాధితులు రమేష్ కి సమస్యను విన్నవించడంతో ఆయన వాటర్ వర్క్స్ యాజమాన్యంతో మాట్లాడి వెంటనే నేటి సరఫరాను పునరుద్ధరించేలా చర్యలు తీసుకున్నారు.దీంతో వారు రమేష్ కి వాటర్ వర్క్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, కుక్కల రమేష్ ,అరుణ్, మధు, నర్సింగరావు, శివా చౌదరి రాజేందర్, జ్యోతి ,రజిని, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో సంచలనం రేకెత్తించిన రియాల్టర్ హత్య.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శనివారం రోజున వేములవాడ అర్బన్ మండలం నంది కమాన్ సమీపంలో నందీశ్వర వెంచర్ లో జరిగిన రియల్టర్ హత్య వేములవాడలో సంచలనం రేకెత్తించింది. గుర్తు తెలియని వ్యక్తులు తెల్ల రంగు కారులో ( టీఎస్ 23 1633) ముందు సీట్లో ఒక వ్యక్తిని గొంతు కోసి అత్యంత దారుణంగా హత్య చేశారు.

ప్రాథమిక సమాచారం ప్రకారం మృతుడు సిరిసిల్ల పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్, మరియు స్థిరాస్తి వ్యాపారి సిరిగిరి రమేష్(48) గా గుర్తించారు. సంఘటన స్థలానికి వేములవాడ పోలీసులు చేరుకొని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

వేములవాడ అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి సంఘటనా స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి సంఘటనపై దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ మృతుడు సిరిసిల్ల పట్టణానికి చెందిన సిరిగిరి రమేష్ గా గుర్తించినట్లు, ఇతను స్థిరాస్తి వ్యాపారం నిర్వహిస్తాడని, గతంలో ఇతనిపై పలు చీటింగ్ కేసులు ఉన్నట్లు, అట్టి కేసులలో జైలుకు వెళ్లినట్లు ఆమె వెల్లడించారు. మృతదేహాన్ని పంచనామ నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రియాల్టర్ దారుణ హత్య వేములవాడ పట్టణంతోపాటు, సిరిసిల్ల పట్టణంలో కూడా సంచలనంగా మారింది. స్థిరాస్తి వ్యాపారంలో మృతునికి కొంతమందితో అర్థిక లావాదేవీలలో పలు సమస్యలు ఉన్నట్లు తెలియ వచ్చింది.

## రాజన్నను దర్శించుకున్న రాష్ట్ర జైళ్ల శాఖ డిజిపి డాక్టర్ సౌమ్య మిశ్రా.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శనివారం రోజున దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని తెలంగాణ జైళ్ల శాఖ డిజిపి డాక్టర్ సౌమ్య మిశ్రా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.

ముందస్తుగా డాక్టర్ సౌమ్య మిశ్రా ఆలయానికి రాగానే అర్చకులు, వేద పండితులు స్వస్తితో స్వాగతం పలికారు. అనంతరం కళ్యాణమండపంలో వేద పండితులు, అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ అర్చకులు స్వామి వారి శేష వస్త్రం, అమ్మవారి వస్త్రం, లడ్డు ప్రసాదాన్ని డాక్టర్ సౌమ్య మిశ్రా కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జైళ్ళ శాఖ డిఐజి సంపత్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే, వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, ఎస్సై ఎల్లా గౌడ్, ఆర్ఎస్ఐ రాజు, ఆలయ పర్యవేక్షకులు నూగురి నరేందర్, సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్, జూనియర్ అసిస్టెంట్ సింహాచారి, ఆలయ సిబ్బంది, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న బతుకమ్మ సంబరాలు




**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 20 (ప్రజాబలం) ఖమ్మం జిల్లా** ముదిగొండ మండలం మాదాపురం ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి ఈ కార్యక్రమంలో ఏ ఏ పీ సి చైర్మన్ డి. అనూష పాఠశాల హెచ్ఎం ఎం.వి పద్మ స్టాఫ్ ఏ.నిర్మల కుమారి ఆర్.సామేలు డి. శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు ఎండిఎం సిబ్బంది పాల్గొన్నారు అనంతరం పక్కనే ఉన్న చిన్న కాలువలో బతుకమ్మల్ని నిమజ్జనం చేశారు. అనంతరం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు తెలియజేశారు. విద్యార్థులలో ఉన్న లోటు పాట్లు సరిదిద్దుకోవటానికి ఈపీటీఎంలు సహాయపడతాయని టీచర్స్ కి తల్లిదండ్రులకి మంచి సత్సంబంధాలు ఏర్పడతాయని ప్రధానోపాధ్యాయురాలు పద్మ తెలియజేశారు

## బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు: టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారు తెలంగాణ ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మహిళల ఆరాధన పండుగగా, తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ ప్రత్యేకతను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు.తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడబిడ్డలంతా ఒకచోట చేరి ఆటపాటలతో ఆనందంగా జరుపుకొనే ఈ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. బతుకమ్మ పండుగ మన తెలంగాణ ఆచార...వ్యవహారాలకు ప్రతిబింబమని, తెలంగాణ మహిళల ఆరాధన, ఆనందానికి ఇది ఒక చిహ్నమని ఆయన పేర్కొన్నారు.

ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగిసే ఈ పండుగను గ్రామీణ...పట్టణ భేదం లేకుండా అన్ని చోట్లా ఘనంగా జరుపుకోవడం మన సాంప్రదాయం బలాన్ని చాటుతోందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బతుకమ్మ పండుగ ద్వారా తెలంగాణ సాంప్రదాయం, సాంస్కృతిక వారసత్వాన్ని తరతరాలకు అందిస్తున్నామని, ఈ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ఒక బ్రాండ్‌గా నిలిచిందని తెలిపారు.ఈ బతుకమ్మ పండుగ ప్రతి ఇంట సంతోషం, ఐక్యత, ఆనందం నింపాలని... కొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.








Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com